


నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 339 • పేజీలు : 12 • శనివారం 31 ఆగస్టు 2024 • వెల : రూ. 5.00
Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati

- చెట్లను పెంచడం బాధ్యతగా తీసుకుందాం..
- రాష్ట్రంలో మియావకి విధానంలో వనాల అభివృద్ధి
- తక్కువ విస్తీర్ణంలో తక్కువ ఖర్చుతో పచ్చదనం పెంపు
- మొక్కలను పెంచడం, సంరక్షించడం అలవాటుగా తీసుకోవాలి
- రాష్ట్రాన్ని 50 శాతం పచ్చదనంతో నింపే బాధ్యతను తీసుకుందాం
- గత ప్రభుత్వ హయాంలో రూ.19 వేల కోట్ల ఎర్రచందనం, సహజ వనరులు దోపిడీ
- మేం పచ్చదనం పెంపునకు ప్రాధాన్యం ఇస్తాం
- కూటమి ప్రభుత్వంలో మొక్కల పెంపకం మీద ఎక్కువగా దృష్టి పెడతాం





## భావితరాల కోసం మొక్కలు నాటాలి..

వనమహోత్సవంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**మంగళగిరి,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** 'అరణ్య కాండమ్ చదివితే మొక్కలు, చెట్ల విశిష్టత తెలుస్తుంది. చెట్లు నుంచి మనం ప్రతి రోజూ ఎంత ప్రయోజనం పొందుతున్నామో అర్థం అవుతుంది. వృక్షాలకు మనం ఎంత రుణపడ్డామో తెలుస్తుంది. చెట్టును పదిమంది సంతానంతో సమానంగా చూస్తారు. కోనసీమ ప్రాంతంలో కొబ్బరి చెట్టును ఇంటి పెద్ద కొడుకుగా భావిస్తారు. ఓ చెట్టు చేసే మేలు అంతాఇంతా కాదు. పచ్చదనంతో రాష్ట్రం సుందరంగా, శుభకరంగా ఉంటే అది ప్రజలందరికీ మంచిద'ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , అటవీ, పర్యావరణ, శాస్త్ర

మిగతా 7లో

## నాలుగోసారి విజయం మాదే..!

- 2029 ఎన్నికల్లోనూ మరోసారి గెలిచి చూపిస్తాం..
- గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో మోదీ సంచలన వ్యాఖ్య
- విపక్షాలపైనా విరుచుకుపడ్డ ప్రధాని నరేంద్ర మోదీ
- 2024లో మాత్రం మెజార్టీ మార్కును సాధించలేక పోయాం
- గ్రామాల్లో ఇంటర్నెట్, విద్యుత్ కనెక్షన్లు లేవు అని ప్రచారం
- దశాబ్ది కాలంలో భారత్ గణనీయ పురోగతి సాధించింది..

**ముంబయి, ఆగస్టు 30 :** 2029 లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా నాలుగోసారి విజయం సాధించి రికార్డు సృష్టిస్తామని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో భాజపా పూర్తి మోజార్టీ సాధించలేదని, దాంతో తాను ప్రజాదరణ కోల్పోయానని కొందరు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారని అన్నారు. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో పాల్గొన్న మోదీ.. 2029 ఎన్నికల్లో మళ్లీ విజయం సాధిస్తామని పేర్కొన్నారు. 'ఇది ఐదో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్. 2029లో జరిగే సమావేశాలకూ వస్తాను. గతంలో భారత్‌కు వచ్చే విదేశీ అతిథులు ఇక్కడి సంస్కృతిక

మిగతా 7లో



## మరింత కఠినంగా చట్టాలు

- కోల్‌కతా ఘటన నేపథ్యంలో రాజ్‌నాథ్‌సింగ్ వ్యాఖ్య

**న్యూఢిల్లీ,ఆగస్టు 30 :** పశ్చిమ బెంగాల్ హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈనేపథ్యంలో దేశంలో మహిళల భద్రత కోసం ఇంకా ఎంతో చేయాల్సి ఉందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం తీవ్ర

మిగతా 7లో




## ఆందోళన కలిగిస్తున్న ఎంపాక్స్

- పాశ్చాత్య దేశాల్లో పెరుగుతున్న కేసులు
- అప్రమత్తం అయిన భారత ప్రభుత్వం

**న్యూఢిల్లీ,ఆగస్టు 30 :** కరోనా పీడ వదిలిందనుకుంటే ఏదో ఒక మాయదారి రోగం దాపురిస్తోంది. తాజాగా ఇప్పుడు

మిగతా 7లో



## గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గేనా

**న్యూఢిల్లీ,ఆగస్టు 30 :** వచ్చే నెల 1న ప్రభుత్వం సామాన్యులకు శుభవార్త చెప్పబోతోంది. గ్యాస్ సిలిండర్ ధరలతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జాతీయ మీడియాలో వార్తలు వసు_న్నాయి. సెప్టెంబర్ 1 నుంచి ఇంటి అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధర రూ. 50.. వాణిజ్య సిలిండర్ల

మిగతా 7లో



## పట్టా భూముల నుండి ఇసుక సేకరణకు త్వరలో జిఓ..



- ఉచిత ఇసుక అమలులో జిల్లా కలెక్టర్లు రోజువారీ సమీక్షించండి
- గనులు,అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా

**అమరావతి,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** ప్రభుత్వ ప్రాధాన్యతలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు ఉచిత ఇసుక పంపిణీ విషయంలో రోజువారీ సమీక్షలతో ప్రత్యేక కార్యాచరణ రూపొందిం చుకోవాలని గనులు, అబ్కారీ శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా

మిగతా 7లో



## బంగాళాఖాతంలో అల్పపీడనం

- తెలుగు రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు
- శనివారానికి వాయుగుండంగా మారే అవకాశం

**విశాఖ,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం ఏర్పడింది. ఇది శనివారానికి

మిగతా 7లో

## విద్యా ప్రమాణాలు మెరుగుపరచండి

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టండి - విద్యాశాఖ మంత్రి నారా లోకేష్



**విశాఖపట్నం,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** పాఠశాలల్లో విద్యార్థుల బోధన విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయులను ఆదేశించారు. మధురవాడ చంద్రంపాలెం జెడ్.పీ. హైస్కూల్ ను సందర్శించిన రాష్ట్ర విద్యా ,ఐటి

మిగతా 7లో

## నేడు పులివెందులకు జగన్



- నేటి నుంచి మూడురోజుల పాటు పులివెందులో జగన్ పర్యటన

**అమరావతి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పులివెందుల పర్యటన

మిగతా 7లో

## ఆడపిల్లలకు భద్రత ఏదీ..?



- గుడ్లవల్లేరు ఘటన కలచి వేసింది..
- ఆడపిల్ల తల్లిగా తనకూ భయమేసింది..
- ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ అమానవీయ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని

మిగతా 7లో

## అమ్మాయిల వాష్‌రూమ్‌లో రహస్య కెమెరాలు



- ఆందోళనకు దిగిన హాస్టల్ విద్యార్థినులు.. - సీనియర్ విద్యార్థిపై దాడి..పోలీసులు తనిఖీలు - గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీలో కలకలం - విచారణకు ఆదేశించిన మంత్రి లోకేశ్

**విజయవాడ,ఆగస్ట్ 30 (ఆంధ్రపత్రిక):** తెలుగు రాష్ట్రాలను కుదిపేసే ఘోరం కృష్ణాజిల్లాలో వెలుగులోకి వచ్చింది. అమ్మాయిల హాస్టల్ బాత్రూమ్‌లో కెమెరాలు పెట్టి ఆ వీడియోలను కావాల్సిన వాళ్లకు షేర్ చేస్తున్న దుర్ఘటన ఇప్పుడు సంచలనంగా మారుతోంది. దీన్నో

మిగతా 7లో

## వైసిపికి వరుస షాక్‌లు

- కర్రి పద్మశ్రీ,బల్లి కల్యాణ్ చక్రవర్తి పార్టీకి గుడ్‌బై
- పార్టీకి,ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా?
- ఏ పార్టీలో చేరుతారో అన్నదానిపై ఉత్కంఠ..




**అమరావతి,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** ఏపీ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైన వైసీపీకి ఆ పార్టీ నేతలు వరుసగా గుడ్ బై

మిగతా 7లో

## విచారణ కమిషన్ ముందు నటి జత్వానీ

- జరిగిన అన్యాయంపై పూర్తి వివరాలు అందజేత
- గెస్ట్‌హౌస్‌లో బంధించి..వేధించిన పోలీసులపై ఫిర్యాదు
- ఆరోపణలు నమోదు చేసుకున్న ఏపి పోలీసులు...



**విజయవాడ,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** ముంబయి నటి కాదంబరి జెత్వానీ కేసు విషయంలో ప్రభుత్వం ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదేశించిన క్రమంలో నటి జెత్వానీ శుక్రవారం విజయవాడకు వచ్చారు. మధ్యాహ్నం ఆమె పోలీస్ కమిషనర్‌ను కలిశారు. ఏసీపీ

మిగతా 7లో

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

# విపత్తుల వేళ

ప్రకృతి వైపరీత్యాలు ఈ సృష్టి ప్రారంభం నుంచి ఉన్నాయి. ఈ వైపరీత్యాలకు ఎంతో జీవరాశి మనుగడ కోల్పోయింది. లక్షల సంవత్సరాల ఈ పరిణామంలో భౌగోళి క స్వరూపాలు కూడా ఎన్నోసార్లు మార్పులకు గురయ్యాయి.మానవాళి మనుగడ ప్రారంభమైన నాటినుంచి, బతుకుపయనంలో భాగంగా వలసలు జరుగుతూనే ఉన్నా యి. పల్లెలు,పట్టణాలు,నగరాలు అలా ఏర్పడినవే.మనిషికి – నీటికి ఉన్న సంబంధం విడదీయలేనిది. ఆధునికనాగరికత,సంస్కృతి వేళ్లూనుకుంది నదీ పరీవాహక ప్రాంతాల లోనే. వాగులు,వంకలు,కాలువలు, చెరువులు,బావులు,తోటలు, అడవులు, నదులు, సముద్రాలు, కొండలు,కోనలు,గుట్టల దగ్గర జనావాసాలు ఏర్పడ్డాయి. నాగరికత అభివృద్ధి చెందే కొద్దీ పట్టణ,నగర నిర్మాణాలు ఊపందుకున్నాయి.చదువు, ఉద్యోగం, ఉపాధి కోసం పల్లెసీమల నుంచి పట్నవాసాలు పెరిగాయి. ఈ ప్రగతిలో భాగంగా పల్లెలు పట్టణాలుగా,పట్టణాలు, నగరాలుగా,నగరాలు, మహానగరాలుగా రూపాంతరం చెందాయి.జనాభా,జనసాంద్రత, వాహనాలు,పరిశ్రమలు, వ్యాపారాలు, విందు వినోద కేంద్రాలు,విద్యాలయాలు, కార్యాలయాలు అసంఖ్యాకంగా పెరిగాయి.సాంకేతికత పెరిగింది, అక్షరాస్యత పెరిగింది.మనిషి అవసరాలు పెరిగాయి.అవసరాల నుంచి ఆశ, అత్యాశ,దురాశలు కూడా గణనీయంగా పెరిగాయి. వీటికి తగ్గట్టుగా పట్టణ నిర్మాణ ప్రణాళికలు పెరగలేదు.ఆరోజు సుఖం తప్ప,రేపటి గురించి ఆలోచన లేదు.ఈ కారణాల వల్లనే, ఇలా వర్షాలు,తుపాన్లు,వరదలు వచ్చినప్పుడల్లా పాట్లు పెరుగుతున్నాయి తప్ప, తరగడం లేదు.అది హైదరాబాద్ వంటి మహానగరమైనా ఆంధ్రప్రదేశ్‌లోని ఊర్లయినా తీరు ఒకటే. అవే కడగళ్ళు,అవే కన్నీళ్లు. ముంబయి, చెన్నై,హైదరాబాద్, విజయవాడ అన్ని చోట్ల ఇవే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నీళ్ల ప్రవాహంలో ఇళ్ళు,పొలాలు, పంటలు కొట్టుకుపోతున్నాయి. వాతావరణ శాస్త్రం, సాంకేతిక పరిజ్ఞానం,రవాణా,కమ్యూనికేషన్ పెరిగిన తర్వాత ప్రాణ నష్టం కొంత తగ్గింది కానీ,కష్ట నష్టాలు ఇసుమంత కూడా తగ్గక పోగా, పెరుగుతున్నాయి.దీనికి కారణాలు మానవ తప్పిదాలుగానే భావించాలి.కుంటలు,చెరువులు బావులు, తోటలు, లోతట్టు ప్రాంతాల్లో నిర్మాణాలు చేపట్టడం,ఇబ్బడిముబ్బడిగా ఆవాసాలు పెరగడం వల్ల ఈ కష్టాలు ఎదురవుతున్నాయి.వీటన్నింటినీ ఆక్రమించి,దురాక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారు. 10మంది నివసించాల్సిన చోట 100మంది ఉంటున్నారు. మారుతున్న పట్టణస్వరూపం, పెరుగుతున్న జనాభాకు తగ్గట్టుగా డ్రైనేజి వ్యవస్థను ఏర్పాటుచెయ్యడం లేదు. కొత్తగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లోనూ ఇదే తంతు కొనసాగుతోంది.గృహ అవసరాల పేరుతో,రియల్ ఎస్టేట్ పేరుతో అడ్డగోలుగా అనుమతులు ఇవ్వడం మొదలైన కారణాల వల్ల జలవిలయంలో మనిషి చిక్కుంటు న్నాడు.విద్యుత్ ఘాతాలకు గురవుతున్నాడు. కరెంట్ పోయి కటికి చీకట్లో మగ్గుతు న్నాడు. తప్పెవరిది?వ్యక్తులదీ,వ్యవస్థలదేనని చెప్పాలి. గత టీ ఆర్ ఎస్ పాలనా కాలంలో తెలంగాణలో మిషన్ కాకతీయ అనే వినూత్న పథకానికి శ్రీకారం చుట్టారు.చెరువుల పునరుద్ధరణ ఈ పథకంలోని ముఖ్యఉద్దేశ్యం. కొంతకాలం బాగానే నడిచింది. ఎందుకో!మళ్ళీ ఆగిపోయింది. ఈ పథకం అజరామరంగా సాగితే, ఒకప్ప టి మంచి వాతావరణం మళ్ళీ వస్తుంది.ఆంధ్రప్రదేశ్ లో లోతట్టు ప్రాంతాల్లో నిర్మాణా లు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయి. దాని మూల్యం ఇలా వరదలు వచ్చినప్పుడల్లా అనుభవిస్తున్నారు. ఏ ప్రాంతంలో నిర్మాణాలు ఎలా ఉండాలి అన్న విషయంలో ప్రభుత్వాలకు స్పష్టత పెరగాలి. ఎంత స్థలంలో ఇండిపెండెంట్ ఇళ్ళు ఉండాలి,ఎక్కడ అపార్ట్మెంట్లు నిర్మాణం చేపట్టాలనే అంశాల్లో ప్రామాణికత ఇంకా పాటించాల్సిన అవసరం ఉంది.అడ్డగోలుగా అనుమతులు ఇవ్వకుండా ఆచితూచి వ్యవహరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. ఆదాయం అవసరమే.అదే సమయంలో, భవిష్యత్తు ప్రణాళిక అంతకంటే ముఖ్యం. ప్రణాళికా విధానాల్లో సమూలమైన మార్పులు రావాలి. డ్రైనేజి వ్యవస్థ పెరగాలి.కుంటలు, చెరువులు,బావులు,తోటలు, లోతట్టు ప్రాంతాల్లో నిర్మాణాలకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతులు ఇవ్వకూడదు.రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ అక్రమనిర్మాణాలు చాలా వున్నాయి. వాటిపై దృష్టి సారించి కఠినమైన చర్యలు చేపట్టాలి.అకాల ప్రకృతి వైపరీత్యాలకు భూతాపం పెరుగుతూ ఉండడం ఒక కారణం.పర్యావరణ సమతుల్యతలు పాటిస్తే తప్ప ఈ విపత్తులు తగ్గుముఖం పట్టవు. ప్రపంచంలో భారీ విపత్తులకు గురవుతున్న దేశాలలో చైనా,అమెరికా తర్వాత భారతదేశం మూడవ స్థానంలో ఉందని నివేదికలు చెబుతున్నాయి. ప్రకృతి వైపరీత్యా ల్లో వరదలది 44శాతంగా గణాంకాలు సూచిస్తున్నాయి.భీభత్సమైన వరదల ప్రభావంలో భారతదేశం రెండవ స్థానంలో ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. తుపానుల నుంచి రక్షించే శక్తి మడఅడవులకు ఉంది. అవి అంతరించి పోతున్నాయి. భారతదేశంలో మడఅడవులు విశాఖపట్నం,కాకినాడ ప్రాంతాల్లో ఎక్కువగా ఉండేవి. ఎర్రమట్టి దిబ్బలు కూడా ప్రకృతి వైపరీత్యాలకు రక్షణ కవచాలుగా నిలుస్తాయి.సునామీ వంటి భీభత్సాల నుంచి ముప్పు తగ్గించడంలో మడఅడవుల పాత్ర చాలా విశిష్టమైంది.మానవ వనరులు ఒక్కటే పెరిగితే సరిపోదు.సహజ వనరులు పెరగాలి.ముందుగా వీటిని కాపాడుకోవాలి.ఏ గ్రామం, పట్టణం, నగరం, మహానగరం అభివృద్ధి పరచినా ప్రణాళికా బద్ధంగా సాగాలి.ఎప్పుడో! సింధూ నాగరికత దశలోనే డ్రైనేజీ, నగర నిర్మాణం ఎంతో ప్రణాళికాబద్ధంగా జరిగాయని చరిత్ర పుస్తకాల్లో చదువుతున్నాం. నిన్న మొన్నటి నిజాం కూడా శాస్త్రీయమైన పద్ధతిలోనే నిర్మాణాలు చేపట్టారు.ప్రపంచంలో న్యూయార్క్, వాషింగ్ టన్ గొప్ప ప్రణాళికా నగరాలుగా చెబుతారు.భారతదేశంలో ఈ మధ్యనే ఏర్పడిన చండీగఢ్ కూడా నిర్మాణంలో ప్రామాణికతలు పాటించిన ప్రణాళికా బద్ధమైన నగరంగా అభివర్ణిస్తారు.నేటి అవసరాలు,భవిష్యత్ కష్టాలు బేరీజు వేసుకుంటూ, శాస్త్రీయమార్గంలో జాగ్రత్తలు తీసుకుంటూ, అభివృద్ధి జరిగినప్పుడు, కనీసం భావితరాల వారికైనా ఈ కష్టనష్టాలు రాకుండా ఉంటాయి. ప్రపంచంలో ఉత్తమమైన పథకాలు, పద్ధతులను అనుసరించిన నగరాలు ,రాష్ట్రాలు,దేశాలను సందర్శించి, పరిశీలించి వాటిని ఆదర్శంగా తీసుకొని మన ప్రభుత్వాలు ముందుకు సాగాలి.

# అద్భుత దృశ్య కావ్యాల సృష్టికర్త బాపు





తెలుగు నాట పరిచయం అవసరం లేని పేరు బాపు. తెలుగు వారి సంస్కృతిలో ఓ భాగమైన ఆయన గీత, వ్రాత ఎన్నటికీ తెలుగు వారి గుండెల్లో నిలిచి ఉంటాయి. తెలుగు రాష్ట్రాలలో బహుముఖ ప్రజ్ఞాశాలిగా పేరు పొందిన ఆయన చిత్రాలు ప్రచు రించని తెలుగు పత్రికలు, కానీ, కార్టూన్లు కానీ, పుస్తకాలు కానీ లేవంటే అతి శయోక్తి కానేరదు. బాపు అసలు పేరు సత్తిరాజు వెంకట లక్ష్మీనారాయణ. ఆయన 1933 వ సంవత్సరం డిసెం బరు 15 తేదీన పశ్చిమ గోదావరి జిల్లా, ఇరగవరం మండ లం కంతేరులో వేణు గోపాల రావు, సూర్యకాంతమ్మ దంపతు లకు జన్మించారు. 1955 వ సంవత్సరంలో మద్రాసు విశ్వవి ద్యాలయం నుంచి న్యాయవాద పట్టా పుచ్చుకున్న ఆయన అదే ఏడాది ఆంధ్ర పత్రిక దినపత్రికలో వ్యంగ్య చిత్రకారునిగా చేరారు. చిత్రకారులెవరైనా కుంచెతో బొమ్మలు వేస్తారు. కానీ ఆయన అదే కుంచెతో వెండితెరపై బొమ్మలు గీశారు. ఆ బొమ్మ లన్నీ కదిలి ఒయ్యారాలు పోయి, గిలిగింతలు పెట్టి ప్రేక్షకుల గుండెల్లో అపురూప చిత్రాలుగా రూపుదిద్దుకున్నాయి. అందుకే ఆయన చలన 'చిత్ర'కారుడు. బాపు వేసిన ప్రతి చిత్రం అపురూ పం. అనన్య సామాన్యం. వ్యక్తుల మనస్తత్వాలను ఆయన వేసిన ప్రతి చిత్రం తేటతెల్లం చేస్తుంది. బాపుకు చిత్రలేఖనం అంటే అమితమైన ఇష్టం. 1942లో అప్పటి మద్రాసులోని పీఎస్ హైస్కూల్లో ఐదు, ఆరు తరగతులు కలిసి చదువు కున్నప్పటి నుంచి బాపు, ముళ్ళపూడి వెంకటర మణల మధ్య స్నేహం పరిమళించింది. పాఠశాల రోజుల్లోనే 'బాల' అనే చిన్న పిల్లల పత్రికలకు 'అమ్మమాట వినకపోతే' అనే కథను రమ ణ రాస్తే, దానికి బాపు బొమ్మలు వేశారు. అలా వారి ప్రయాణం మొదలైంది. కాలానుగుణంగా వారి స్నేహ బంధం కూడా బల పడింది. ఆయన అనేక పత్రికల్లో కార్టూనిస్ట్ గా బాపు బొమ్మలు వేశారు. . బాపు బొమ్మ ప్రత్యేకమైనది. ఆయన రాత కూడా అంతే. అలాగే, రమణ రాత, బాపు గీతతో వెలువడ్డ 'కోతికొ మ్మచ్చి' 'బుడు గు'లు తెలుగు సాహితీవనంలో ఎన్నటికీ వాడి పోని అక్షర సుమాలు. బాపు వ్యంగ్య చిత్రాలలోని వంపు సొంపు లను గమ నించిన ప్రముఖ రచయిత ఆరుద్ర బా పుకు ఎప్పుడో పద్యాభిషేకం చేశారు.

**కొంటెబొమ్మల బాపు..కొన్ని తరముల సేపు గుండె ఊయలలూపు..ఓ కూనలమ్మా!**

అంటూ కూనలమ్మ పదం రాసి, ఆరుద్ర బాపుకు పద్యాభిషేకం చేశారు. బాపు బొమ్మలే కాదు, బాపు చేతిలో తెలు గు అక్షరాలు కూడా హొయలు పోయాయి. నేడు ఆయన చేతివ్రాత కూడా బాపు ఫాంటుగా అలరి స్తోంది. అందమయిన చేతిరాతకి మొదటిగా అందరికి గుర్తొచ్చే ఫాంటు బాపు ఫాంటు అంటే అతిశయోక్తి కాదు. బాపు గీసిన బొమ్మని సంతకం లేకపో యినా, తీసిన చిత్రంలో దర్శకుడిగా ఆయన పేరు చూడక పోయినా చప్పున ఎవరయి నా ఇది గీసింది, తీసింది బాపూ అని గుర్తించ గలిగేటంత విలక్షణమయిన శైలి ఆయన సొంతం. బాపు చిత్రకళ ఒక విషయానికి పరిమితం కాలేదు. 1945 నుంచి బాపు చిత్రాలనూ, వ్యంగ్యచిత్రాలనూ, పుస్తకాల ముఖ చిత్రాలనూ, పత్రికల ముఖచిత్రా లనూ, కథలకు బొమ్మలనూ, విషయాను గుణ చిత్రాలనూ పుంఖాను పుంఖాలుగా వేశారు. నవరసాలు, అష్టవిధనాయికలు, జనార్ధనాష్టకం, అన్నమయ్య పాటలు, రామాయణం, భారతీయ నృత్యాలు, తిరుప్పా వై ఇలా ఎన్నో విషయాలపై బాపు ప్రత్యేక చిత్రావళిని అందించారు. పొదుపుగా గీతలు వాడటం, ప్రవహించినట్లుండే ఒరవడి, సందర్భానికి తగిన భావము, తెలుగుదనము బాపు ప్రత్యేకత. ఆయన గీసే అమ్మాయిల బొమ్మలు అందానికి నిర్వచనంగా మారి అందమైన అమ్మాయి అంటే బాపు గీసిన బొమ్మ అనడం ఆనవాయితీగా మారింది. 1974లో ఇంగ్లీషు,ఫ్రెంచి భాషలలో పిల్లల కోసం రామాయ ణాన్ని తనదైన శైలిలో బొమ్మలతో ఆయన చెప్పారు. దీనికి కొనసాగింపుగా మహాభారతం ను, శ్రీకృష్ణలీలలను కూడా ఆయన రూపొందించారు. దర్శకుడిగా బాపు మొదటి చిత్రం సాక్షి. తరువాత ఆయన ఎన్నో వైవిధ్యమైన దృశ్య కావ్యాలను వెండితెరపై సృష్టించారు. అందులో 'ముత్యాల ముగ్గుస చిత్రానికి తెలుగు ప్రేక్షకులు నీరా జనాలర్పిం చారు. 1967లో సాక్షి చిత్ర దర్శకు నిగా సినిమారంగంలోకి అడుగు పెట్టి న బాపు మొదటి చిత్రంతోనే ప్రశం సలు అందుకున్నారు. ఆయన తన కెరీర్లో మొత్తం 41 చిత్రాలకు దర్శక త్వం వహించారు. 1969లో బాపు–రమణలు భారీ తారాగణంతో 'బుద్ధిమంతుడుస చిత్రాన్ని తీశారు. 1952లో వచ్చిన 'ద లిటిల్ వరల్డ్ ఆఫ్ డాన్ కేమిల్లో' అనే ఇటాలియన్ చిత్ర ఆధారంగా రమణ మలిచిన కథ ఈ సిని మాకు ఆధా రం. ఈ చిత్రం తరువాత వరసగా 'బాలరాజు', 'సంపూర్ణ రామాయణం', 'అందాల రాము డు', 'ముత్యాల ముగ్గుస చిత్రాలు తీసి రమణ నిర్మాతగా, బాపు దర్శకునిగా స్థిరపడి పోయారు. 1976లో పింజల సుబ్బారావు బాపుతో తీసిన 'సీతా కల్యాణం' ఓ కళా ఖండం, ఒక గొప్ప సంగీత రూపకం. రవికాంత్ నగాయిచ్ చేత గంగావతరణం చిత్రీకరణ చేసిన విధానం ఆశ్చర్యం.. అద్భు తం. లండన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రం ప్రదర్శనకు నోచు కుంది. 1976లోనే మరొక కళా ఖండం ప్రదర్శనకు నోచు కుంది. అదే సూర్యనారాయణ రాజు నిర్మించిన 'భక్త కన్నప్ప' అలాగే, భారత కథను సోషలైజ్ చేసి జయకృష్ణ నిర్మాతగా బాపు నిర్మించిన 'మనవూరి పాండవులు' మరో కొత్త కోణాన్ని చూపించింది. ఇక 'గోరంత దీపం' విషయానికొస్తే, వాణిశ్రీ మేకప్ లేకుండా నటించటం ఈ చిత్ర విశేషం. రాజమండ్రి పరిసరాల్లోనే తీసిన మరో చిత్రం 'తూ ర్పు వెళ్ళే రైలు'లో బాలు చేత సంగీత దర్శకత్వం నిర్వహిం ప జేసారు. పాటలన్నీ అద్భుతంగా వుంటాయి. మధ్యలో కొన్ని చిత్రాలు వచ్చినప్పటికీ, పెళ్ళి పుస్తకం చిత్రం బాపు దర్శక ప్రతిభకు మరో నిదర్శనంగా నిలిచింది. ఈ చిత్రంలోని ఆరుద్ర రాసిన 'శ్రీరస్తు శుభమస్తు' పాట వినిపించని పెళ్లి పందిరి ఉంటుందంటే సందేహమే. 1991లో బాపు 'మిస్టర్ పెళ్లాం' తీశారు. ఉత్తమ చిత్రంగా నంది బహుమతి వచ్చిం ది. బాపుకు స్వదేశీ, విదేశీ పురస్కారాలు ఎన్నో లభించాయి,ఆయన తీసిన సీతాక ల్యాణం చిత్రం లండన్‌లో జరిగిన ఫిలిం ఫెస్టివల్, షికాగో అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. బాపు దర్శకత్వం వహించిన ముత్యాల ముగ్గు చిత్రానికి ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా (1975 వ సంవత్సరం) భారత ప్రభుత్వ బహుమతితో పాటు సినిమాటోగ్రాఫర్ ఇషాన్ అర్యాకి ఛాయగ్రాహకుడిగా బహుమతి లభించింది. . 1986లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారి ఎ.పి కళా వేదిక ద్వారా రఘుపతి వెంక య్య స్మారక బహుమతి మదర్ థెరిస్సా బహూకరించగా తన స్నేహితుడు ముళ్ళపూడి వెంకట రమణతో కలిసి బాపే స్వీకారించారు. అలాగే, శ్రీ రాజలక్ష్మి ఫౌండేషన్ వారి ప్రతిష్ఠాత్మ కమయిన రాజ్యలక్ష్మి పురస్కారం1982లో ఆయనకు లభించి ంది. వీటితో పాటు 1991లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారి గౌరవ డాక్టరేట్ 1992లో అమెరికా తెలుగు అసోసియేషన్ వారిచే శిరోమణి పురస్కారం, 1993లో మిస్టర్ పెళ్ళాం చిత్రానికి ఉత్తమ ప్రాంతీయ చిత్రంగా భారత ప్రభుత్వ పురస్కా రం, 1995 లో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా వారిచే తెలుగు చిత్ర కళా, సాహిత్య, సాంస్కృతిక, సినిమా రంగాలకు తన ఏభై సంవత్సరాల (గోల్డెన్ జూబ్లీ సెలేబ్రషన్) సేవకు గాను ఘన సన్మానం, బాపు మీద ప్రముఖ తెలుగు సినిమా దర్శకుడు వంశీ తీసిన డాక్యుమెంటరీ చిత్రానికి 1996 లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ నంది పురస్కారం, 2001 లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్టూనిస్ట్స్ వారిచే జీవిత సాఫల్య పురస్కారం, 2002లో తెలుగు విశ్వవిద్యాలయం నుంచి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారం, అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, తిరుపతి వారిచే ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా పురస్కారం, బాలరాజు కథ (1970), అందాల రాముడు (1973), ముత్యా ల ముగ్గు (1975), పెళ్లి పుస్తకం (1991), మిస్టర్ పెళ్ళాం (1993), శ్రీరామరాజ్యం (2011) చిత్రాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి నంది పురస్కారాలు. 2013లో పద్మశ్రీ పురస్కా రం ఆయనకు లభించాయి. కొంతకాలం అనారోగ్యంతో బాధ పడిన బాపు చెన్నైలోని మలార్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ 2014, ఆగష్టు 31న గుండెపోటుతో మరణించారు. చిత్ర ప రిశ్రమ బతికున్నంత కాలం బాపు బతికే ఉంటారు. భారతీయ కళారంగానికి చేసిన ఆయన సేవలు ఎప్పటికీ సజీవంగా నిలిచే ఉంటాయి. అలాంటి ప్రతిభావంతుడైన దర్శక దిగ్గజం తెలుగు వాడు కావడం తెలుగు వారు చేసుకున్న పుణ్య ఫలం.

– దాసరి దుర్గా ప్రసాద్

## నాణెంపై తెలుగు... గాంధీజీ, పటేల్ నోళ్ళు మూయించిన ఆంధ్రాబ్యాంకు ఫేం

# భోగరాజు పట్టాభి సీతారామయ్య






ఒకసారి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో గాంధీజీ, నెహ్రూ, పటేల్, ఆంధ్రాబ్యాంకు వ్యవస్థాపకుడు, తెలుగుతేజం డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా పట్టాభి సీతారామయ్య "ఆంధ్రరాష్ట్ర నిర్మా ణ సమస్య "అంశాన్ని సభ దృష్టికి తీసుకువచ్చారు. పట్టాభీ ! నువ్వు 'ఆంధ్రరాష్ట్రం...ఆంధ్రరాష్ట్రం' అని ఎప్పుడూ అంటూ ఉంటావు, అసలు నీ ఆంధ్రరాష్ట్రం ఎక్కడ ఉందయ్యా? మీరం తా 'మద్రాసీ'లు కదా? అంటూ పటేల్, గాంధీజీ, మరి కొంతమంది తెలుగు భాషేతరులు ఎగతాళిగా మాట్లాడారు. అప్పుడు వెంటనే పట్టాభి సీతారామయ్య తన జేబులో నుంచి అణాకాసును తీసి" సర్దార్ జీ! దీనిపై 'ఒక అణా' అని అధికార భాష అయిన ఆంగ్లంలోను, దేశంలో అత్యధికులు మాట్లాడే హిందీ,బెంగాలీ భాషల్లోనూ ఆ తర్వాత ' ఒక అణా ' అని తెలుగులోనూ రాసి ఉంది. ఇది బ్రిటిష్ వారు తయారుచేసిన అణా నాణెం. మరి ఈ నాణెంమీద మా తెలుగుభాష ఉంది కానీ, మీ గుజరాతీ భాష ఎక్కడా లేదే ? అంటూ చురకవేశారు. పటేల్, గాంధీజి వగైరా నోరెళ్ళబెట్టారు. భారతదేశానికి స్వాతంత్ర్యం రాక ముందే బ్రిటిష్ పాలకులు తెలుగు భాషకున్న ప్రాచీనతను, తెలుగు వ్యవహార్తల సంఖ్యను గుర్తించి, వారు ముద్రించిన నాణెం మీద అధికార భాష ఇంగ్లీషు, పెద్ద సంఖ్యలో వ్యవహర్తలున్న హిందీ, బెంగాలీ భాషలతో పాటు తెలుగుభాషను కూడా నాణెం మీద అలంకరించి గౌరవించారు.

## తెలుగు సాహిత్యంలో

# చెరగని ముద్ర ఆరుద్ర

**- ఆగస్టు 31... ఆరుద్ర జయంతి**



తెలుగు సాహిత్యంలో ఆరుద్రది ప్రత్యేక స్థానం. అపరాధ పరిశోధక నవలల నుంచి సమగ్ర ఆంధ్ర సాహిత్యం సంపుటా ల వరకు ఆరుద్ర స్పృశించని సాహితీ శాఖ లేదంటే అతిశయోక్తి కాదేమో. కవిగా, రచయితగా, కథకునిగా, పరిశోధకునిగా, నాటక కర్తగా, విమర్శకునిగా ఆరుద్ర సాహితీ సేవనం అనితరసాధ్యం. నిరంతరం నవ్యత కోసం పరితపించిన నిత్య శోధనా సక్తులు ఆరుద్ర. శ్రీశ్రీ తర్వాత యువతరంపై ఎక్కువ ముద్ర పడిన కవిగా పేరు పొందిన ఆరుద్ర 'అభ్యుదయ రచయితల సంఘం' వ్యవస్థాపకుల్లో ఒకరు. తెలుగు సినిమా పాటకు ఓ కొత్త ఒరవడి సృష్టించిన ఆరుద్ర సంగీత దర్శకులిచ్చిన బాణీలకు అనుకూలంగా, సునాయాసంగా, సరళంగా పాటలు రాయగలిగారు. ఆరుద్ర అసలు పేరు భాగవతుల సదాశివ శంకర శాస్త్రి. 1925 ఆగస్టు 31న విశాఖ పట్టణంలో ఆరుద్రా నక్షత్రాన జన్మించిన ఆరుద్ర పండిత వంశంలో పుట్టడం భూమికగా బాల్యం నుంచీ సాహిత్యంపై మక్కువ కలిగి, పట్టు చిక్కించు కున్నారు. తెలుగుతో పాటు అనేక భాషల్లోనూ పాండిత్యం సంపాదించారు. విశాఖపట్నం ఎ.వి.యన్. కాలేజీ ఉన్నత పాఠశాలలో, విజయ నగరంలో యం.ఆర్.కళాశాలలో ఆరుద్ర విద్యాభ్యాసం చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో చదువుకు స్వస్తి పలికి 1943–47 మధ్యకాలంలో రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్?లో గుమ్మస్తాగా పని చేశారు. మద్రాస్ కు మకాం మార్చి, ఆనందవాణి అనే పత్రికకు రెండేళ్ళు సంపాదకునిగా పనిచేసారు.1949 లో సినీరంగ ప్రవేశం చేసి, అనేక సినిమాలకు మాటలు, పాటలు వ్రాసారు.1954 లో ప్రఖ్యాత రచయిత్రి అయిన రామలక్ష్మిని వివాహ మాడారు. చిత్తూరు నాగయ్య నటించిన 'బీదలపాట్లు' చిత్రంలో తొలిసారి ఆరుద్రకు సినీ పాటల రచనకు అవకాశం వచ్చింది. అందులో ఆయన రాసిన "ఓ చిలుకరాజా నీ పెళ్ళెపుడ య్యా" పాట అలరిం చింది. ఆరుద్ర గురించి తెలిసిన ప్రఖ్యాత హిందీ నటులు రాజ్ కపూర్ తన 'ఆహ్' చిత్రాన్ని తెలుగులో డబ్బింగ్ చేస్తూ, ఆయననే రచయి తగా ఎంచుకోగా, రాజ్ కపూర్ 'ప్రేమ లేఖలు' తెలుగులోనూ మంచి ఆదరణ పొందింది. అందు లో ఆరుద్ర పలికించిన పాటలన్నీ జనాన్ని మురిపించాయి. "పందిట్లో పెళ్ళవుతున్నాదీ కనువింద వుతున్నాదీ" పాట విశేషాదరణ పొందింది. నాటి రోజుల్లో పెళ్లి పందిళ్ళలో బాజా భజంత్రీల ద్వారా బాగా వినిపించేది. ఆరుద్ర వందలాదిగా గేయాలు, గేయ నాటికలు, కథలు, నవలలు, సాహిత్య పరిశోధక వ్యాసాలు, వ్యంగ వ్యాసా లు, పుస్తకాలకు పీఠికలు, పుస్తకాలపై విమర్శలు... ప్రధానంగా సినీ గీతాలు ఒక్కటే మిటి, సకల సాహితీ ప్రక్రియల్లో వైవిధ్య రచనల్లో సాటిలేని మేటి అనిపించు కున్నారు. త్వమేవాహం, సినీవాలి, కూనలమ్మ పదాలు, ఇంటింటి పద్యాలతో పాటు వెన్నెల–వేసవి, దక్షిణ వేదం, జైలు గీతాలు వంటి అనువాద రచనలు రాదారి బంగళా, శ్రీకృష్ణదేవరాయ, కాటమరాజు కథ వంటి అనేక రూపకాలుతో పాటు కథలనూ, నవలలనూ కూడా రాశారు. మేధస్సునే కాక, ఆరోగ్యాన్ని కూడా ఫణంగా పెట్టి రచించిన సమగ్ర ఆంధ్ర సాహిత్యం (14 సంపు టాలు) ఆరుద్ర పరిశోధనా దృష్టికి పరాకాష్ఠ. వేమన వేదం, మన వేమన, వ్యాస పీఠం, గురజాడ గురుపీఠం, ప్రజాకళలో ప్రగతి వాదులు వంటివి ఆరుద్ర సాహిత్య విమర్శనా గ్రంథాలు. రాముడికి సీత ఏమౌతుంది?, గుడిలో సెక్స్ వంటి రచనలు ఆరుద్ర పరిశీలనా దృష్టికి నిదర్శనాలు. సంగీతం పైనా, నాట్యం, ఇతర కళలపై సాధికా రికంగా రచించిన వ్యాసాలు, చదరంగం అంశాన్ని దశాబ్దాలకు పూర్వమే ఒక గ్రంథస్థం చేయడం ఆరుద్రలోని ప్రత్యేకతకు నిదర్శనం. అంతేకాదు, ఆరుద్ర క్లబ్ పాటలు కూడా విశేష సినీ ప్రేక్షకుల ఆదరణకు పాత్రాలు అయినాయి.మ్ము మ్ము మ్ము ముద్దంటే చేదా ఇపుడా ఉద్దేశం లేదా?, తీస్కో కోకాకోలా ఏస్కో రమ్ము సారాబీ మసక మసక చీకటిలో మల్లెతోట వెనకాలబీ మొదటి పెగ్గులో మజా – వేడి ముద్దులో నిషా లాంటి పాటలెన్నో ఆరుద్రనే రాశారా అన్న అనుమానం కలిగేలా చేశాయి. తెలంగాణ పోరాట ఇతివృత్తం నేపథ్యంలో రాసిన త్వమేవాహం క చదివి ఇక నేను పద్యాలు రాయక పోయినా పరవాలేదు అని మహాకవి శ్రీశ్రీ ప్రశంస పొందిన ఆరుద్ర...ఇతను 'ఆరుద్ర' కాదు, 'ఆరో రుద్రుడు' అని శ్రీశ్రీ చేత శ్లాఘించ బడిన గొప్ప వ్యక్తి ఆయన. తెలుగు సాహితీ పుస్తకంలో చెరగని సంతకం చేసిన ఆరుద్ర... మహాకవి శ్రీశ్రీకి మేనల్లుడు, ప్రఖ్యాత తెలుగు రచయిత్రి కె.రామలక్ష్మికి పతి దేవుడు.1998 జూన్ 4న ఆరుద్ర ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

–రామ కిష్టయ్య సంగన భట్ల

## ప్రతీ ఒక్కరూ తమ తల్లితండ్రుల పేరు మీద

# మొక్కలు నాటాలి







- నాటిన మొక్కలు వృక్షాలు అయ్యేవరకు తల్లితండ్రుల్లా సంరక్షించాలి
- నూజివీడులో మినీ జూ, ఎకో టూరిజం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాం
- రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి

**నూజివీడు, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** ప్రతీ ఒక్కరూ తమ తల్లితండ్రుల పేరుమీద రెండు మొక్కలు నాటాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి పిలుపునిచ్చారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా నూజివీడు మండలం బత్తులవారిగూడెంలోని నగరవనంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు తో కలిసి మంత్రి మొక్కలు నాటారు. అనంతరం జరిగిన వనమహోత్సవ కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి పార్థసారథి ముఖ్యఅతిధిగా పాల్గొంటూ తల్లితండ్రులు మనకి జన్మనిస్తే చెట్లు మనం బ్రతికేందుకు ప్రాణవాయువును ఇస్తున్నాయని, ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ తల్లితండ్రుల పేరుమీద రెండు మొక్కలను నాటడంతో పాటు మన తల్లితండ్రులను ఎంత ఆదరణగా చూసి సంరక్షించుకుంటామో అదేవిధంగా నాటిన మొక్కలను వృక్షాలు అయ్యేవరకు పరిరక్షించాలన్నారు. భారతదేశం ఒక పుణ్య భూమి అని, కొండలు, అడవులు, నదులతో పాటు దేశంలో ఎన్నో సహజ వనరులు ఉన్నాయన్నారు. దేశంలో అటవీ ప్రాంతాలలో ఔషధ విలువలు కలిగిన వృక్షాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఔషధ విలువలు కలిగిన చెట్ల వేర్లతో భయంకరమైన కేన్సర్ వంటి వ్యాధులను కూడా నయం చేయవచ్చన్నారు. ప్రకృతి నుండి మనకు సహజంగా లభించే పళ్ళు, ఫలాలు వంటి వాటిని సద్వినియోగం చేసుకుంటే అనారోగ్య పరిస్థితులు దరిచేరవన్నారు. అడవుల పెంచడం, పర్యావరణ పరిరక్షణ, సహజవనరులను వినియోగం పై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. నూజివీడు లో మినీ జంతుప్రదర్శన శాల, ఎకో టూరిజం: నూజివీడు లో మినీ జూ (జంతుప్రదర్శనశాల) ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపమని మంత్రి పార్థసారథి చెప్పారు. నూజివీడు నియోజకవర్గంలో అటవీ ప్రాంతం ఎక్కువగా ఉందని, ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుందని, ఈ ప్రాంతంలో చెట్లను మరింత పెంచి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా ఎకో టూరిజం ను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా నగరవనంలో కూడా ప్రజలు పిల్లలతో వచ్చి సరదాగా గడిపే వాతావరణం ఏర్పాటుచేయాలన్నారు. ఇందుకు అవసరమైన నిధులను కార్పొరేట్ సామాజిక బాధ్యత గా పలు పారిశ్రామిక సంస్థలు వారు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని, ఈ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు. నూజివీడు నియోజకవర్గంలోని అటవీ భూములకు సరైన సరిహద్దులు లేని కారణంగా అటవీ శాఖాధికారులకు, రైతులకు తరచూ తగాదాలు ఏర్పడుతున్నాయని, అధికారులు వెంటనే అటవీ ప్రాంతానికి ఖచ్చితమైన సరిహద్దులు నిర్ణయించి కంచెలు వేయాలని మంత్రి సూచించారు. ఆర్ ఐ ఎఫ్ ఆర్ భూములలో సంబంధిత రైతులు బోర్లు వేసుకునేందుకు అనుమతులు ఇవ్వాలని మంత్రి అధికారులను కోరారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఒక్కరోజే లక్ష మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ప్రస్తుత వర్షాకాలం మొక్కలు నాటేందుకు సరైన సమయమని, కార్తీక మాసంలోగా ప్రకృతి పిలుస్తోంది కార్యక్రమం ద్వారా జిల్లాలో మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పర్యావరణ సమతుల్యత లేని కారణంగా ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణంలో తీవ్ర మార్పులు సంభవిస్తున్నాయని, పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరూ బాధ్యతగా తీసుకుని వారి తల్లి పేరుతో చెట్టును నాటి, అది వృక్షం అయ్యేవరకు పరిరక్షించాలన్నారు ఉంగుటూరు శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మహాయజ్ఞమని, దీనిలో ప్రతీ ఒక్కరూ పాలుపంచుకుని భవిష్యత్తు తరాలకు మంచి పర్యావరణాన్ని అందిద్దామన్నారు. గత ప్రభుత్వం చెట్లు నరకడమే పనిగా పెట్టుకున్నారని, కానీ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులు వన మహోత్సవం పేరుతో ఊరూరా వనాలు పెంచుతున్నారన్నారు. జిల్లా అటవీ శాఖాధికారి రవీంద్ర దామా మాట్లాడుతూ జిల్లాలో 1. 40 హెక్టార్లలో అటవీ ప్రాంతం ఉందన్నారు. జిల్లాలో ఈ సంవత్సరం 10 లక్షల మొక్కల పెంపకాన్ని లక్ష్యంగా నిర్ణయించామన్నారు. శుక్రవారం ఒక్కరోజే లక్ష మొక్కలు నాటుతున్నామన్నారు. జిల్లాలో 3 పులులు గుర్తించామని, పాపికొండలులో "పులుల అభయారణ్యం" ఏర్పాటుచేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. జిల్లాలో నూజివీడు, ఉంగుటూరుమండలం ప్రకాశరావుపాలెం, చింతలపూడి లలో నగర వనాలు ఉన్నాయని డీఎఫ్ ఓ చెప్పారు. ఈ సందర్భంగా వన మహోత్సవంపై ముద్రించిన గోడ పత్రికను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా అధికారులకు, ప్రజలకు, విద్యార్థులకు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం మంత్రికి, ముఖ్యఅతిదులకు కొల్లేరు పక్షులతో ముద్రించిన జ్ఞాపికలను బహూకరించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని, మొక్కలను నాటి సంరక్షిస్తామని సభికులచే మంత్రి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు ఆర్డీఓ వై. భవానీశంకరి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాష, ఉద్యానవనాలు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రామ్మోహన్, డీపీవో తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, డ్వామా పీడీ పి . రాము, సర్పంచ్ లక్ష్మీకాంతమ్మ, స్థానిక నాయకులు బర్మా ఫణి బాబు, ప్రభృతులు పాల్గొన్నారు.

## మానవ జాతికి మొక్కలే ఆధారం





**కలిదిండి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** మానవ జాతికి మొక్కలే ఆధారమని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావితరాల మనుగడును కాపాడుదామని వెంకటా పురం సర్పంచ్ గూడవల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలిదిండి మండలం వెంకటాపురం మండల పరిషత్ పాఠశాల ఆవరణలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సర్పంచ్ శ్రీనివాసరావు మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఖాళీ స్థలాలలో మొక్కలు నాటి పెంచే విధంగా బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సూర్యప్రకాష్, ప్రధానోపాధ్యాయురాలు శౌరీలు, సచివాలయం సోషల్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఈశ్వర్, ఉపాధ్యాయుడు బాలాజీ, మహిళ పోలీస్ కానిస్టేబుల్ జి. భారతి, ప్రముఖులు మారగాని శ్రీనివాసరావు, కరేటి హరీష్, ఆళ్ల సాయి బాబుపాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదనాన్ని పరిరక్షించి

# భావితరాలను సంరక్షించాలి

### రాష్ట్ర గనులు, మైనింగ్, జియాలజీ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర

**మచిలీపట్నం, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి, పచ్చదనం పెంపొందించాలని, భావితరాలను కాపాడాలని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర అన్నారు. జిల్లా అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక హైనీ హైస్కూల్ ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మొక్కలు నాటి, మొక్కలు పంపిణీ చేశారు. ఆకుపచ్చని ఆశయాలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తోడ్పడతానని సభికులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మానవాళికి ప్రాణవాయువు అందించే మొక్కల పరిరక్షణ బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఆధునిక ప్రపంచంలో చెట్లు నరకడం, అడవులు తగ్గిపోవడం కారణంగా తుఫాన్లు, వరదలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ఎంతో నష్టం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో 26% గా ఉన్న పచ్చదనం 50% కు పెంచాలని ముఖ్యమంత్రి సంకల్పం అన్నారు. కృష్ణాజిల్లాలో 9.8% అడవుల విస్తీర్ణం ఉందన్నారు. దీనిని మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ప్రభుత్వ ఖాళీ స్థలాలు ఇతర ఖాళీ స్థలాల్లో విరివిగా మొక్కలు నాటాలని ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకం కింద పచ్చదనం పెంపునకు సహకారం అందిస్తున్నదని అన్నారు. అదేవిధంగా అర్బన్ ఫారెస్ట్రీ అభివృద్ధికి పట్టణాల్లో పార్కులు, ఖాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటి గ్రీన్ టాప్ పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కేరళలో వరదలు సంభవించాయని, అడవులు తగ్గిపోవడం కారణాలుగా విశ్లేషించారని తెలిపారు. సముద్ర తీరం వెంబడి మడ అడవులు భూమి కోత అరికడతాయని, కావున వాటిని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. చెట్ల గొప్పతనం తెలుసుకొని ప్రతి ఒక్కరు తమ ఇళ్లల్లో మొక్కలు నాటాలని ఈ విషయం విద్యార్థులకు అవగాహన కల్పించాలని, భావితరాలను కాపాడాలని సూచించారు. 20 ఏళ్ళ క్రితమే ఎంతో దూరదృష్టితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పచ్చదనం- పరిశుభ్రం వంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టిన విషయం మంత్రి గుర్తు చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా నియోజకవర్గంలో 40 వేల మొక్కలు నాటాలని బండి రామకృష్ణ కృషి చేస్తున్నారని అన్నారు. తొలుత జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బందరు ఆర్డిఓ ఎం. వాణి, నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, స్థానిక నాయకులు బండి రామకృష్ణ, గొర్రిపాటి గోపీచంద్, బాబా ప్రసాద్, కుంచె దుర్గాప్రసాద్, లంకె నారాయణ ప్రసాద్, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, ఇలియాస్ పాషా, ఎంఈఓ ఎం.దుర్గాప్రసాద్, తాసిల్దార్ శ్రీనివాస్, హైని స్కూల్ యాజమాన్య ప్రతినిధులు జాషువా ప్రసన్నకుమార్, ఎల్. మోజస్, వైటి గ్లోరీ తదితరులు పాల్గొన్నారు.





### మొక్కలను నాటుదాం

# ఆరోగ్యంగా జీవిద్దాం..

### కాగిత కృష్ణ ప్రసాద్..



**పెడన, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** పెడన నియోజకవర్గంలో శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పెడన నియోజకవర్గ శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కల్ని నాటుదాం... పర్యావరణానికి ఊపిరి పోద్దాం... కాలుష్యాన్ని తరిమికొడదాం...ఆరోగ్యంగా జీవిద్దాం - అని ప్రజలకు పిలుపునిచ్చారు. కాలుష్య నివారణకు మహాకూటమి ప్రభుత్వం 'వన మహోత్సవం' కార్యక్రమం చేపట్టిందన్నారు. ఈ మహత్తర కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రతి పాఠశాలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, రోడ్లకు ఇరువైపులా మొక్కల్ని నాటాలని.. వాటిని నాటి వదిలేయకుండా వాటిని పెంచే బాధ్యత కూడా ప్రతి ఒక్కరు తీసుకోవాలన్నారు. పచ్చదనం పెరిగితే రాష్ట్రం ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. కాలుష్య కోరల్లో నుంచి బయటపడొచ్చన్నారు. వృక్షో...రక్షితి రక్షితః అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మహాకూటమి నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### మొక్కలతోనే పర్యావరణ

# కాలుష్య నివారణ



**నూజివీడు, ఆగస్టు 30, (ఆంధ్రపత్రిక) ;** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు వనమహోత్సవంలో పాల్గొనాలనే సంకల్పంతో వనం- మనం ఈనెల 30న నిర్వహించడం జరిగిందని నూజివీడు విభాగ సహకార శాఖ అధికారి మరీదు రవికుమార్ గారు అన్నారు . స్థానిక నూజివీడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ రక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. స్థానిక నూజివీడు పి.ఎ.సి.ఎస్. లో వనం- మనం సందర్భంగా ఈరోజు వన మహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటారు .ఈ కార్యక్రమంలో సీఈఓ నీలం నాగేశ్వరరావు, సంఘసిబ్బంది పాల్గొన్నారు.

## రమణక్కపేటలో వనం మనం కార్యక్రమం



**నూజివీడు, ఆగస్టు 30, (ఆంధ్రపత్రిక) :** వనం మనం కార్యక్రమంలో భాగంగా ముసునూరు మండలంలో రమణక్కపేట పంచాయతి కార్యాలయంలో, స్కూల్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగినది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కమిటి సభ్యులు పాశం నాగబాబు,తెలుగుదేశం పార్టీ మండల నాయకులు రంగు శ్రీనివాసరావు ,టీడీపి జిల్లా నాయకులు అముదాల ఇస్సాకు ,గ్రామ పంచాయితీ కార్యదర్శి ప్రసాద్, సచివాలయం , ఉపాధి హామీ సిబ్బంది పాల్గొనడం జరిగినది

### రామవరం ప్రాధమికొన్నత పాఠశాలలో

## వన మహోత్సవం కార్యక్రమం



**కైకలూరు, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా కైకలూరు మండలం రామవరం ప్రాధమికొన్నత పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఛైర్మన్ శ్రీమతి గూట్ల మణి, తెలుగుదేశం పార్టీ నాయకులు తాళ్లూరి రాజేష్. అనంతరం ఛైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావితరాల మనుగడకు ఉపయోగపడాలి అని, మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. నేడు ఆక్సిజన్ కొనుక్కునే పరిస్థితి ఏర్పడింది, దాన్ని అధిగమించేందుకు మొక్కలు ఉపయోడతాయి అందుకే వృక్షో రక్షితి రక్షితః అని పెద్దలు చెబుతారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ భాస్కరరావు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రపత్రిక
జిల్లాలకు విలేఖరులు కావలెను
స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన
ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914
గుంటూరు, బాపట్ల, ఒంగోలు జిల్లాలోని
నియోజకవర్గాలకు
మరియు మండలాల వారిగా
విలేఖర్లు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9849998069, 8639287624

# తెలుగు భాషోద్యమవేత్త వెంకయ్య నాయుడు

- కలమళ్ల గ్రామాన్ని ఆయన సందర్శించడం మహాభాగ్యం
- ఆ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి
- తెలుగు భాషా పండితులు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు





**విజయవాడ, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాషకు స్ఫూర్తిదాయకమైన వైఎస్సార్ కడప జిల్లా ఎర్రగుండ్ల మండలం కలమళ్ల గ్రామాన్ని తెలుగు భాషోద్యమవేత్త, మాజీ ఉప రాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు సందర్శించడంతో మహా ప్రాచుర్యంలోకి వచ్చినట్లయిందని తెలుగు భాషా పండితులు, సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు అన్నారు. క్రీ.శ.575లోనే రేనాటి చోళరాజ వంశానికి చెందిన ఎరికల్ ముత్తురాజు ధనుంజయుడు తెలుగు శాసనాన్ని వేయించటమే కాకుండా తెలుగును అధికార భాషగా అమలు చేశారని ఆయన గుర్తుచేశారు. విద్యార్థి దశ నుంచే వెంకయ్య నాయుడు మాతృభాష తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూ, తెలుగు అధ్యయన కేంద్రాన్ని మైసూరు నుంచి నెల్లూరు స్వర్ణ భారతి ట్రస్ట్ కు తరలింపజేశారని నిమ్మరాజు ప్రస్తుతించారు.

ప్రాచీన శాసన ఆధారాలతో "తెలుగు భాషకు ఆద్యులు – తెనుగోళ్ళు" పేరిట తొలి తెలుగు శాసనం ఏర్పాటు పూర్వాపరాలపై "తొలి తెలుగు దివ్వె" సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పి.వి.ఎల్.ఎన్.రాజు (అబ్బు), అధ్యక్షురాలు శ్రీమతి పిల్లి లక్ష్మీతులసి రాసిన గ్రంథాన్ని ఏడాది క్రితం వెంకయ్య నాయుడును కలిసి అందజేసి, ఆ గ్రామ ప్రాశస్త్యాన్ని వివరించడం జరిగిందన్నారు.

శ్రీ గోరంట్ల వెంకన్న సంస్కృత కళాశాలలో ఐదేళ్ల పాటు భాషా ప్రవీణ, ఆపై పండిట్ శిక్షణ పొందిన తనకు తెలుగు భాష పట్ల అపార గౌరవం వుందని నిమ్మరాజు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సాధారణంగా నేడు తెలుగు భాష అంటే రాజరాజ నరేంద్రుడు, ఆదికవి నన్నయ్య (11వ శతాబ్ది), నన్నెచోడుడు (12వ శతాబ్ది), శ్రీనాథుడు (13వ శతాబ్ది), శ్రీకృష్ణదేవరాయలు (16వ శతాబ్ది), గిడుగు రామమూర్తి పంతులు (20వ శతాబ్ది) గుర్తుకు వస్తారని నిమ్మరాజు వివరించారు. తొట్టతొలి తెలుగు శాసనాన్ని గుర్తించిన భారత పురాతత్వ సర్వేక్షణ (ఎపిగ్రాఫి) శాఖ వారికి, పరిశోధకులకు, చరిత్రకారులకు, సంరక్షణ చేపట్టిన కలమల్ల కాపురస్తులకు అక్కడే తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించాలని గౌరవనీయ కడప జిల్లా కలెక్టర్ గారు సంకల్పించడం, మాజీ ఉప రాష్ట్రపతి గారిని ఆహ్వానించడం, వైభవంగా, వేడుకగా కలమల్ల తెలుగు శాసనం ప్రాచీనతను, ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటటడం నిజంగా అబ్బురమైనదన్నారు. నభూతో నభవిష్యతి అయినది కలెక్టర్ గారికే సుసాధ్యమైనదని పేర్కొన్నారు. కలెక్టర్ గారికి కలమల్ల సాక్షిగా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు, నమస్సుమాంజలులు తెలిపారు. ఎందరో మహానుభావులు ఈ తెలుగు భాషా యజ్ఞంలో పాల్గొన్నారనీ, వారందరికీ హృదయపూర్వక శుభాభినందనలు, నీరాజనాలు తెలుపుతూ, ఇందుకు సహకరించిన ఇంటాక్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ప్రకటించారు.

# ఆడపిల్లలను ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించం

## – ఎంపీ బాలశౌరి

***గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో జరుగుతున్న విద్యార్థినుల నిరసనపై స్పందించిన ఎంపీ బాలశౌరి***

***విద్యార్థినులు అధైర్యపడవద్దు, ధైర్యంగా ఉండాలి - ఎంపీ బాలశౌరి***

***విద్యార్థినులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం - ఎంపీ బాలశౌరి***



**విజయవాడ, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** ఆడపిల్లలను ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించేది లేదని మచిలీపట్నం ఎంపీ బాలశౌరి స్పష్టం చేశారు. గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థినులు చేస్తున్న నిరసన కార్యక్రమంపై ఎంపీ బాలశౌరి స్పందించారు. ఆడబిడ్డలపై అకృత్యాలకు పాల్పడే ఎవరినైనా సరే ఎట్టి పరిస్థితుల్లోనూ శిక్షపడేలా చర్యలు తీసుకుంటామని ఎంపీ బాలశౌరి తెలిపారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా, చట్టపరంగా తగిన చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఈ సంఘటనలో వాస్తవాలు వెలికితీసి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తున్నారని ఎంపీ అన్నారు. కళాశాల విద్యార్థినుల పూర్తి సంరక్షణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని, ఎవరూ అధైర్యపడవద్దని ధైర్యంగా ఉండాలని ఎంపీ భరోసా కల్పించారు.

# త్రిబుల్ ఐటీని సందర్శించిన జేసీ పి.ధాత్రిరెడ్డి



**నూజివీడు ఆగష్టు, 30, (ఆంధ్రపత్రిక) :** జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి శుక్రవారం సాయంత్రం నూజివీడులో త్రిబుల్ ఐటీ ని సందర్శించారు. ఫుడ్ కోర్ట్, మెస్, కిచెన్, ఆహార తయారీకి వినియోగించే పదార్థాలు, వంట పాత్రలు, డైనింగ్ హాల్స్, విస్తృతంగా తనిఖీ చేశారు. ఆహార పదార్థాలు నాణ్యతను పరిశీలించారు. కిచెన్, డైనింగ్ లలో పరిశుభ్రత లేకపోవడంతో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కిచెన్, డైనింగ్ ప్రదేశాలు తప్పనిసరిగా పరిశుభ్రంగా ఉండాలని, వండిన ఆహార పదార్థాలపై తప్పనిసరిగా మూతలు ఉండాలన్నారు. నిర్దేశించిన మెనూ ప్రకారం పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం, భోజనం అందించాలని వంట సిబ్బందిని ఆదేశించారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలను ఎట్టిపరిస్థితులలోనూ విద్యార్థులకు వడ్డించవద్దన్నారు. విద్యార్థినీ, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను జేసీ అడిగి తెలుసుకున్నారు. తమకు మెస్ నుండి అందే భోజనం తినడానికి అనువుగా లేదని విద్యార్థులు జేసీ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పరిపాలన భవనంలో కాలేజీ ఫుడ్ కమిటీ మెంబెర్స్ తో సమావేశమై మెస్ లో భోజనం వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెస్ కాంట్రాక్టర్ నాణ్యమైన భోజనం పెట్టడంలేదని కమిటీ సభ్యులు జేసీ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కాలేజీ లోని ఆసుపత్రికి చేరుకొని చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. త్రిబుల్ ఐటీ పై పలు దినపత్రికలు, న్యూస్ చానెల్స్ లో వచ్చిన ప్రతికూల వార్తలపై పరిశీలించేందుకు త్రిబుల్ ఐటీ కి వచ్చానని, ఇక్కడ పరిశీలించిన అంశాలపై ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తానని జేసీ ధాత్రిరెడ్డి తెలియజేసారు.జేసీ వెంట ఆర్డీఓ వై. భవానీశంకరి, వైద్యాధికారి నరేంద్రకృష్ణ, కాలేజీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఎక్సైజ్ కార్యాలయంలో వన మహోత్సవ కార్యక్రమం

నూజివీడు, ఆగష్టు 30, (ఆంధ్రపత్రిక) : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం –అటవీ శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా నూజివీడు ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ పి. వెంకట రమణ ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణలో సిబ్బందితో కలిసి మొక్కలను నాటారు.. ఈ సందర్భంగా సిఐ రమణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మొక్కలు నాటడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించుకొని ప్రతి ఒక్కరూ వాతావరణ కాలుష్యం పెరగకుండా అనారోగ్యాల బారిన పడకుండా ఉంటామని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, పట్టణ టిడిపి అధ్యక్షులు మల్లిశెట్టిజగదీష్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పసుపులేటి జగన్ తదితరులు పాల్గొన్నారు..

# ముగిసిన క్రెడాయ్ సౌత్ కాన్ 2024

**విజయవాడ, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** కాన్ఫెడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా (క్రెడాయ్) తమ అంతర్గత సౌత్ కాన్ 2024 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమంలో మొత్తం ఐదు దక్షిణాది రాష్ట్రాలు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ నుండి అగ్రశ్రేణి బిల్డర్లు పాల్గొనటంతో పాటుగా రియల్ ఎస్టేట్ అభివృద్ధి యొక్క భవిష్యత్తు గురించి మేధోమథనం చేశారు. ఈ కార్యక్రమంలో చర్చించిన ప్రధాన అంశాలలో ఒకటిగా అధునాతన, హరిత సాంకేతికతతో భవిష్యత్ నగరాలను నిర్మించేటప్పుడు సస్టైనబిలిటీ ఆవశ్యకత నిలిచింది. ఈ కార్యక్రమంలో క్రెడాయ్ నేషనల్ ప్రెసిడెంట్ బోమన్ ఇరానీ, హైడ్రోమో సీఈఓ పరమ్ కె, హైడ్రోమో మేనేజింగ్ డైరెక్టర్ ప్రణీత ఠాకూర్, హైడ్రోమో గ్రోత్ అండ్ స్ట్రాటజీ డైరెక్టర్ నందిత కన్వర్, ఆపరేషన్స్ సీనియర్ మేనేజర్ వి భవానీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దిశ పోలీస్ స్టేషన్ పేరును మహిళా పోలీస్ స్టేషన్‌గా నామకరణం చేయడం

# శుభ పరిణామం

## కోగంటి రామారావు




**విజయవాడ, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కోగంటి రామారావు మాట్లాడుతూ మహిళా పోలీస్ స్టేషన్ గా నామకరణం చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.1985 లోనే భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గారు మహిళల కోసం మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. మహిళా పోలీస్ స్టేషన్ నందమూరి తారక రామారావు గారి మానస పుత్రిక అన్నారు.గత జగన్ రెడ్డి ప్రభుత్వంలో దిశా పోలీస్ స్టేషన్ గా పేరు మార్చి, కనీసం చట్టబద్ధత కూడా లేకుండా దశ దిశ లేని పోలీస్ స్టేషన్లుగా తయారు చేశాడు అన్నారు.గత జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో ఎక్కువ శాతం మహిళలు హత్యలు, హత్యాచారాలకు గురి అయ్యారని, దిశా పోలీస్ స్టేషన్ లు ఉండి కూడా ఉపయోగం లేకుండా పోయిందన్నారు.ఇప్పుడు చంద్రబాబు గారి పాలనలో మహిళా పోలీస్ స్టేషన్ లుగా నామకరణం చేశారని, రాష్ట్రంలోని మహిళలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా కఠిన చర్యలు ఉంటాయని, రాష్ట్రంలోని మహిళలకు పూర్తి భద్రత, భరోసా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## టైమ్స్ ఆఫ్ ఇండియా బిజినెస్ అవార్డ్స్ అందుకున్న నూజివీడుకు చెందిన

# ప్రముఖ బిల్డర్ బండి పవన్







**నూజివీడు, ఆగష్టు 30, (ఆంధ్రపత్రిక) :** నూజివీడు పట్టణానికి చెందిన ప్రముఖ బిల్డర్ బండి పవన్ మేనేజింగ్ పార్ట్నర్ గా ఉంటున్న గ్రూప్స్ మరియు టౌన్ షిప్స్ టైమ్స్ ఆఫ్ ఇండియా బిజినెస్ అవార్డ్స్ లో అవార్డులను కైవసం చేసుకున్నాయి.. టైమ్స్ ఆఫ్ ఇండియా బెస్ట్ లేఔట్స్ కు గాను పివిఆర్ టౌన్ షిప్ కు, బెస్ట్ మెగా గ్రేటెడ్ కమ్యూనిటీస్ కి పివిఆర్ గ్రూప్స్ కు అవార్డులు దక్కాయి.. ఈ సందర్భంగా టైమ్స్ ఆఫ్ ఇండియా బిజినెస్ అవార్డులను పివిఆర్ టౌన్ షిప్స్ నుండి బండి పవన్, బండి రాజేష్ అందుకోగ పివిఆర్ గ్రూప్స్ నుండి దాసరి రాంబాబు, తుమ్మల వంశి మినిస్టర్ టీజీ భరత్, ప్రముఖ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా అందుకున్నారు.. ఈ సందర్భంగా నూజివీడు పట్టణానికి చెందిన బండి పవన్ ను ప్రముఖులు, సామాజికవేత్తలు అభినందిస్తూ వారు చేస్తున్న వృత్తిలో మరింత ముందుకు వెళ్ళి నూజివీడు కీర్తి ప్రతిష్టలను దేశవ్యాప్తంగా తెలిసేలా ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలియజేశారు..

# దోమల నివారణకు ఫ్రైడే - డ్రై డే

## విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర





**విజయవాడ, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** వర్షాకాలంలో వర్షపు నీటి నిలువల వల్ల పెరుగుతున్న దోమల లార్వాలను అరికట్టేందుకు విజయవాడ నగరపాలక సంస్థ ప్రజలకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమమే ఫ్రైడే –డ్రై డే అని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.విజ యవాడ నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న 64 డివిజన్లోనూ ప్రజలకు దోమల వల్ల కలుగు మలేరియా, చికెన్ గునియా, డెంగ్యూ జ్వరాల బారిన పడకుండా శుక్రవారం ఉదయం ఫ్రైడే– డ్రైడే కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారని కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం జరిగిన ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగర పరిధిలో ఉన్న 64 డివిజన్లలో హెల్త్ సెక్రటరీలు ప్రతి ఇంటికి వెళ్లి నిల్వ ఉన్న నీళ్ల వల్ల కలిగే ప్రమాదాల గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పడమే కాకుండా వాటిని పాడవేసి వాటి వల్ల కలుగు వ్యాధుల గురించి చెప్పి ప్రజలకు అవగాహన కల్పించి పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అన్ని ప్రాంతాలలో ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ మైకు ద్వారా అనౌన్స్మెంట్లు ఇచ్చుకుంటూ ప్రతి శుక్రవారం ప్రతి ఇంటిలో ఉన్న నీటి నిల్వలు ఉండే అవకాశం ఉన్న కొబ్బరి బోండాలు, రుబ్బురోలు, కూలర్లు, పూల కుండీలు, తొట్టులు ఇలాంటివి ప్రతి శుక్రవారం శుభ్రపరచుకోవాలని, అలా చేయడం వలన దోమలు లార్వా పెట్టే అవకాశం ఉండదని, తద్వారా వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండవచ్చుని అవగాహన కల్పించారు. ఇలా ఫ్రైడే– డ్రై డే నిర్వహించడమే కాకుండా ప్రతి డివిజన్లో యాంటీ లార్వే ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని కలవట్లలో, వీధుల్లో ఫాగింగ్లు చేసుకుంటూ కాలువలో, మేజర్ అవుట్ఫాల్ డ్రైన్ లలో డ్రోన్ ద్వారా ఎంఎల్ ఆయిల్స్ స్ప్రే చేస్తున్నామని, దోమల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ ధ్యాన చంద్ర అన్నారు.

# హరితాంధ్ర కోసం అడుగేద్దాం పచ్చని భవితకు బాట వేద్దాం

- అమ్మ కోసం మొక్క (ఏక్ పెడ్ మా కే నామ్) నినాదంతో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి...
- జిల్లా కలెక్టర్ డా.జి. సృజన



**విజయవాడ, ఆగస్టు 30 (ఆంధ్ర పత్రిక) :** పర్యావరణ పరిరక్షణ పదానికి కార్యరూపందాల్చేలా ఒక్కరు హరితాంధ్ర కోసం అడుగులు వేసి భవితకు పచ్చతోరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షణ బాధ్యతలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.జి. సృజన పిలుపునిచ్చారు.వన మహోత్సవం 2024 కార్యక్రమంలో భాగంగా జిల్లాలో అటవీ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బిషప్ అజరయ్య బాలికల కళాశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.జి. సృజన, శాసన సభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు హాజరై విద్యార్థినులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూపర్యావరణంలో సమతుల్యం లోపించడం







కారణంగా అనేక విపత్కర పరిస్థితులను ఎదుర్కుంటున్నామన్నారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పుల కారణంగా అనేక సమస్యలను ఎదురుకోవలసి వస్తుందన్నారు. ముఖ్యంగా తుఫాన్, ఉప్పెన, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాలతో పాటు జీవన విధానంలో వైవిధ్యమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నామన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో మానవుని మనుగడ మరింత జఠిలమయ్యే అవకాశం ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణకు పచ్చదనమే మార్గమని గుర్తించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలను నాటి రాష్ట్రాన్ని హరితాంధ్ర ప్రదేశ్ గా తీర్చి దిద్దాలన్నా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి వర్యులు అటవీ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల ఆశయ సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వన మహోత్సవం ద్వారా అటవీ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో 30 వేలకు పైగా మొక్కలను నాటాలని లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. తద్వారా అటవీ విస్తీర్ణన్నీ 33 శాతానికి పెంచనున్నట్లు కలెక్టర్ తెలిపారు. తల్లిపై ఉన్న ప్రేమ గౌరవానికి గుర్తుగా ఏక్ పెడ్ మా కే నామ్ నినాదంతో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించడం ద్వారా కాలుష్య రహిత భవిష్యత్తుకు దోహదపడినవారమవుతామన్నారు. పర్యావరణ పరిరక్షణ వాతావరణ సమతుల్యానికి మొక్కలు నాటడమే ప్రధాన కర్తవ్యమన్నారు. 2025 మార్చి నాటికీ దేశ వ్యాప్తంగా 140 కోట్ల మొక్కలను నాటాలనే లక్ష్యంతో దేశ ప్రధానమంత్రి సూచనల మేరకు కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ వారి తల్లిపై ఉన్న ప్రేమ ఆప్యాయత అనురాగానికి గుర్తుగా ఒక మొక్కను నాటడం ద్వారా తల్లిని గౌరవించుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు చెరువు గట్లు, కాలువ గట్లు ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటి సంరక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమం ద్వారా జిల్లా వ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థులతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. శాసన సభ్యులు బొండా ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ పచ్చని చెట్లు ప్రగతికి సోపానమని వాతావరణ సమతుల్యానికి దోహదపడే చెట్లను విరివిగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి దశ నుండే మొక్కల పెంపకంపై ప్రతి ఒక్కరు ఆసక్తిని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటంలో మొక్కల ఆవశ్యకత ప్రయోజనాలను గురించి ప్రజలను చైతన్యవంతులను చేసేందుకు వన మహోత్సవాన్ని నిర్వహించి పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొక్కలు పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడటంతో పాటు జీవాలు, పక్షుల జీవనానికి మనుగడకు దోహదపడతాయన్నారు. ఆకర్షణీయమైన ప్రకృతి దృశ్యాలకు మూలమైన చెట్ల పెంపకంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ ఎవిఎస్ఆర్ కె అప్పన్న మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు రానున్న కార్తీక మాసం వరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 27 వేల 446 చదరపు కిలోమీటర్ల అటవీ విస్తీర్ణం ఉందని ఇందులో ప్రస్తుతం 20 శాతం ఉన్న పచ్చదనాన్ని 30 శాతానికి పైగా పెంచాలనే లక్ష్యంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. జీవన వైవిధ్యానికి మానవ ఆరోగ్యానికి కాలుష్య నియంత్రణకు మొక్కల పెంపకం ఎంతో అవసరమన్నారు. ఒక చెట్టు పది ఎయిర్ కండిషన్ యూనిట్లతో సమానమన్నారు. చెట్లు నుండి వెలువడే సహజమైన గాలి చల్లదనానికి మించింది మరొకటి లేదన్నారు. వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై రాబోయే తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించాలన్నారు. అనంతరం విద్యార్థినులతో "ఆకుపచ్చని ఆశయాలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తోడ్పడతానని పచ్చని చెట్టే ప్రగతికి సోపాన మార్గమని గుర్తెరిగి ప్రకృతిలోని సమతుల స్థితి అవసరాన్ని గుర్తిస్తే ప్రతి నీటి బొట్టును సద్వినియోగపరుస్తానని చెట్ల ఆవశ్యకత పట్ల అవగాహన పెంచుతూ వనాలను నరకనని, నరకనివ్వనని విరివిగా మొక్కలు నాటుతానని మన ఊరూరా వాడవాడ ఇంటా బయటా అన్ని చోట్లా మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించి ఆంధ్రప్రదేశ్ పచ్చని తోరణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని" ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొఖ్వాల్, నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ డా. ఎ. మహేష్, అటవీ శాఖ అధికారులు ఫారెస్ట్ ఆఫీసర్ కె. శ్రీనివాస రెడ్డి, ఎం. సోమరాజు, ఎన్. భానుప్రకాష్, జి. దుర్గారావు, బి. సాయి శివకుమార్, ఎన్. నరసింహారావు, బిషప్ అజరయ్య కళాశాల కరస్పాండెంట్ టి. రవి కుమార్, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో టొయోటా కిర్లోస్కర్ మోటర్ భాగస్వామ్యం



**విజయవాడ, ఆగస్టు 30 (ఆంధ్ర పత్రిక) :** వినియోగదారులకు సమగ్రమైన వాహన ఫైనాన్సింగ్ పరిష్కారాలను అందించటం కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో టొయోటా కిర్లోస్కర్ మోటర్ (టికెఎం) భాగస్వామ్యం చేసుకుంది. కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలను తీర్చడం, టొయోటా వాహనాలను గతంలో కంటే మరింత మెరుగ్గా అందుబాటులోకి తీసుకురావడానికి ఆకర్షణీయమైన పరిష్కారాలను అందించడం ఈ భాగస్వామ్యం లక్ష్యం.

దీనిలో భాగంగా వ్యక్తిగత వినియోగం కోసం కొనుగోలు చేసిన ఏదైనా టొయోటా వాహనాల ఆన్-రోడ్ ధరపై 90 శాతం వరకు ఫైనాన్సింగ్‌ను అందించనున్నారు. అలాగే యూనియన్ వెహికల్ స్కీమ్ కింద సంవత్సరానికి 8.80 శాతం నుండి ప్రారంభమయ్యే ప్రస్తుత వడ్డీ రేట్లతో 84 నెలల వరకు సౌకర్యవంతమైన ఈఎంఐ సదుపాయాలను వినియోగించుకోవచ్చు. వీటితో పాటుగా యూనియన్ పరివాహన్ పథకం కింద వాణిజ్య వాహనాల కోసం 60 నెలల వరకు ఫైనాన్సింగ్ అవకాశాలు అందిస్తారు.

## ఫియోనా రిఫైన్డ్ అయిల్‌ను మార్కెట్‌లో విడుదల చేసిన లావణ్య త్రిపాఠి

**విజయవాడ, 30 ఆగస్ట్, (ఆంధ్రపత్రిక) :** 2004 ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బంగే ఇండియా), ఫియోనా రిఫైన్డ్ సన్ వర్ ఆయిల్ బ్రాండ్, ఫీయోనాను సినీ నటీ లావణ్యా త్రిఫాఠి విజయవాడలో ప్రారంభించారు.రిఫైన్డ్ స్కివర్ అయిల్లో పాష్టికాహారానికి కీలకమైనవవిటమిన్ ఎడిఇలు ఉన్నాయి. అయినప్పటికీ, పాత ప్రక్రియలో ఈ విటమిన్లు గణనీయమైన మొత్తంలో నాశనమువుతాయని, సరైన మొత్తంలో ఆహారాన్ని చేరుకోలేనిని చాలామందికి తెలియదు. దీనిని గుర్తించిన బంగే ఇండియా, కొత్త ఓప్రటియో పార్ములాతో సియోనాను వంటచేయడానికి ఒక అత్యుత్తమ ఎంపికగా ప్రారంభించింది. మార్కెట్లో అందుబాటులో ఉన్న ఇతర సన్ ఫ్లవర్ ఆయిల్స్ లో వంటచేయడం ద్వారా ఆహారంలోకి చేరుకునే విటమిన్లలో పోలిస్తే, ఫీయోనా యొక్క ప్రత్యేకమైన కాన్సెప్ట్ ద్వారా విటమిన్లు 50% ఆధికారికంగా మీ ఆహారానికి చేరుతాయి. ఈ సంవత్సరం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు మార్కెట్లలో పోషకమైన వంట నూనెను ప్రారంభించడంతో బ్రాండ్ తన పరిధిని మరింత విస్తరించింది.ఫీయోనా రిఫైన్డ్ అయిలను ఆంధ్రప్రదేశ్ కు తీసుకురావడం పట్ల తన హర్షం వ్యక్తం చేస్తూ, మిస్టరీ వినయ్ శ్రీవాస్తవ- వైస్ ప్రెసిడెంట్ బీజెనెస్ హెడ్,బిబిసి, బంగే ఇండియా ఇలా అన్నాడు. "బంగి ఇండియాలో, "శిష్టత భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అత్యుత్తమ నాణ్యత ఉత్పత్తులను అందించాలనే మా నిబద్ధత దృఢంగా ఉంది. ఇది





వంట నూనెల్లో అత్యుత్తమ ఎంపికగా ఫియోనా రిసైన్ట్ సన్ ఫ్లవర్ ఆయిల్ ను ప్రారంభించడం ద్వారా నిరూపించబడింది. "ఆంధ్రప్రదేశ్ తెలంగాణాలు సన్ వర్ అయిలేకు కిందు పెద్ద మార్కెట్లు అయినపదుని వినియోగదారుల డిమాండ్ లలో స్థిరమైన పెరుగుదలను చూస్తున్నాయి. ఈ రెండు ముఖ్యమైన మార్కెట్లలో పియోనాను విస్తరించాలనే మా నిర్ణయం వెనుక ఇది ప్రధాన కారణం. పియోనా రిఫైన్డ్ సన్నునర్ అయిల్ యొక్క ఏ కిష్టమైన ప్రయోజనాలను ఆంధ్రప్రదేశ్ అందించడం మాకు చాలా సంతోషంగా ఉంది.పెరుగుతున్న ఈ మార్కెట్లో దీనికి నుంచి ఆదరణ లభిస్తుందని విశ్వసిస్తున్నారు.ఈ లాంచ్ గురించి మాట్లాడుతూ, ప్రఖ్యాత తెలుగు నటి లావణ్య త్రిపాఠీ ఇలా అన్నారు. "ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ లాంటిలో భాగమైనందుడు నాడు చాలా ఆనందంగా ఉంది. నాకు, వంట అనేది నా కుటుంబానికి ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారం అందించడం.ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి ఇంట్లో పియోనా ప్రధాన ఎంపికగా మారుతుందని నేను విశ్వసిస్తున్నన్నారు.

## ఎన్ ఐ ఆర్ ఎఫ్ ర్యాంకింగ్ లో జాతీయ స్థాయిలో 22వ ర్యాంకు సాధించిన కెఎల్ యూనివర్సిటీ

- క్యాంపస్ ప్లేసెమెంట్స్‌లో కొనసాగుతున్న విద్యార్థుల ఘన విజయాలు
- 35 లక్షలు, 20 లక్షల రూపాయల వార్షిక జీతాల ప్యాకేజీలకు ఎంపికైన విద్యార్థులు



**విజయవాడ, ఆగస్టు 30 (ఆంధ్ర పత్రిక) :** దేశంలోని అత్యుత్తమ ప్రమాణాలు పాటించే విద్యా సంస్థలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో విజయవాడ, హైదరాబాద్ క్యాంపస్ లు రెండూ జాతీయ స్థాయిలో 22 వ ర్యాంకు సాధించాయని, ఈ అద్భుతమైన విజయం సాధించడం గర్వకారణమని కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఉప కులపతి డాక్టర్ పార్థ సారధి వర్మ హర్షం వ్యక్తం చేశారు. నేషనల్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్‌వర్క్ ర్యాంకింగ్స్ 2024లో అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకుగాను ఈ ర్యాంకును కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించిందని ఆయన చెప్పారు. దేశంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత విద్యా సంస్థలను కలిపి ప్రకటించిన ర్యాంకులలో 22వ ర్యాంక్‌ను దక్కించుకుందని అన్నారు.భారతదేశంలోని విశ్వవిద్యాలయాలు, అకడమిక్ ఎక్సలెన్స్ మరియు ఇన్నోవేషన్ పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించాయన్నారు. అయితే భారతదేశంలోని అన్ని విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కళాశాలలు, ఐఐటిలు, ఎన్ఐటి లు మొత్తం కలిపి 6517 ఉన్నత విద్యా సంస్థలు పోటీ పడగా తమ వర్శిటీకి 22వ ర్యాంకు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ విజయాలు కెఎల్ విశ్వవిద్యాలయం యొక్క సమగ్ర విద్యా విధానాన్ని స్పష్టం చేస్తున్నాయన్నారు.యూనివర్సిటీ ప్లేసెమెంట్స్ డీన్ డాక్టర్ ఎన్ బి వి ప్రసాద్ మాట్లాడుతూ తమ యూనివర్సిటీలో క్యాంపస్ ప్లేసెమెంట్స్ కొనసాగుతూనే ఉన్నాయన్నారు. ఇటీవల జరిగిన క్యాంపస్ ప్లేసెమెంట్స్ లో 35 లక్షల రూపాయల వార్షిక ప్యాకేజీతో నలుగురు పే పాల్ కంపెనీకి నలుగురు విద్యార్థులు, 20 లక్షల రూపాయల వార్షిక ప్యాకేజీతో మంది విద్యార్థులు జే పి మోర్గాన్ కంపెనీకి ఎంపికయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ వైస్ ఛాన్సులర్ డాక్టర్ జి పార్ధ సారధి వర్మ, అడ్మిషన్స్ డైరెక్టర్ డాక్టర్ జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## యానాది తెగ సమగ్ర అభివృద్ధికి నాబార్డ్ "మా తోట నిధి" ద్వారా చేయూత





**విజయవాడ, ఆగస్టు 30 (ఆంధ్ర పత్రిక) :** గిరిజన అభివృద్ధికి పెద్దపీట వేసే నాబార్డ్ (నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్మెంట్) ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం మరో కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. కృష్ణా జిల్లాలోని మడలు ఆధారంగా జీవించే యానాది తెగకు ఆర్థిక వనరులను అందించడం ద్వారా జీవనోపాధి కల్పించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. ఈ ప్రాజెక్టును కోడూరు మరియు నాగాయలంక మండలాల్లోని యానాది తెగలను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ఇవాళ శ్రీ బుడితి రాజశేఖర్, %ఞూ%, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వ్యవసాయ మరియు సహకార శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేతుల మీదుగా ప్రారంభించారు. కృష్ణా నది తీరంలో పచ్చని ప్రకృతి సుందర సేద్యభూముల మధ్య ఉన్న నాగాయలంక గ్రామంలో ఈ ప్రాజెక్టు ప్రారంభమైంది. ఈ ప్రాజెక్టును మచిలీపట్నంకి చెందిన ప్రజా ప్రగతి సేవా సంగం నాబార్డ్ సహకారంతో అమలు చేస్తున్నారు.ఈ సందర్భంగా నాబార్డు ఆంధ్రప్రదేశ్ చీఫ్ జనరల్ మేనేజర్ శ్రీ ఎంఆర్ గోపాల్ గారు మాట్లాడుతూ ప్రాజెక్టు యొక్క అనేక దశలను వివరించారు. ఈ ప్రాజెక్టు ద్వారా కోడూరు మరియు నాగాయలంక మండలాల్లో 400 యానాది తెగ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులో 30 పడవలను, నెట్లు మరియు ఐస్ బాక్సులు సహా 150 మంది లబ్ధిదారులకు (ప్రతి 5 కుటుంబాలకు ఒక పడవను) అందించనున్నారు. అలాగే 30 కేజ్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు, వాటివలన 180 కుటుంబాలు లబ్ది పొందతాయి. అదనంగా, 30 కుటుంబాలకు మత్స్యకార పూడ్లు అభివృద్ధి చేయబడతాయి, 10 కుటుంబాలకు ఒక కేజ్ యూనిట్ ఏర్పాటు చేయబడుతుంది. ఈ ప్రాజెక్టులో అక్వాకల్చర్ కోసం ఒక ఫీడ్ యూనిట్ నిర్మాణం, 20 నర్సరీలు మరియు 5 కమ్యూనిటీ నీటి ట్యాంకులను నిర్మించనున్నారు, వీటివల్ల పల్లెల్లోని ప్రజలకు మంచినీటి సదుపాయం కలుగుతుంది. లబ్ధిదారులకు విస్తృతమైన నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందించబడుతుంది. ఈ అవకాశం ద్వారా తమ పూర్తి సామర్థ్యాన్ని వెలికి తీసుకోవాలని ఆయన యానాది తెగ ప్రజలకు సూచించారు.శ్రీ బుడితి రాజశేఖర్, ప్రాజెక్ట్ యొక్క వినూత్నతను ప్రశంసిస్తూ, ఈ ప్రాజెక్ట్ సాధారణంగా నిర్వహించే "మా తోట" ప్రాజెక్టుల మాదిరిగా కాకుండా, మత్స్యకార మరియు అక్వాకల్చర్ కార్యకలాపాలపై దృష్టి కేంద్రీకరిస్తుందని, దీని వల్ల యానాది తెగకి చెందిన ప్రజలకి ఎంతో మేలు జరుగుతుందని వివరించారు. ఈ ప్రాజెక్టును వేదికగా తీసుకొని వారు సాధికారంగా ఎదగాలని ఆయన సూచించారు. పిల్లలను గిరిజన పాఠశాలలు మరియు కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలలో చేరుస్తూ, ఈ ప్రాజెక్టు ద్వారా పెరుగుతున్న ఆదాయంతో వారి భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్, ఇతర బ్యాంకులు మరియు లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులతో కలిసి మొదటి దశలో 55 లబ్ధిదారులకు పడవలు, నెట్లు, ఐస్ బాక్సులు, గమ్ బూట్లు మరియు గ్లౌవ్స్ పంపిణీ చేయబడ్డాయి.ఈ సందర్భంగా, నాబార్డ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం తయారు చేసిన రైతు ఉత్పత్తిదారుల కంపెనీలు విజయగాథలను చూపించే కాఫీ టేబుల్ పుస్తకాన్ని మరియు %భ్రూూ% రూపొందించిన ప్రాజెక్ట్ బ్రోచర్‌ను ముఖ్య అతిథి మరియు ఇతర ప్రముఖులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ ఎం.డి. డాక్టర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీమతి శారద మూర్తి, కెనరా బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీమతి వెన్నెల, మరియు కృష్ణ డీసీసీబీ సీఈఓ శ్రీ ఎ. శ్యామ్ మనోహర్ పాల్గొన్నారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, మరియు ఇతర లైన్ డిపార్ట్మెంట్స్ లోని మత్స్యకార మరియు గిరిజన సంక్షేమ అధికారుల ప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు వారి పూర్తి మద్దతును ప్రకటించారు. ప్రియాంక, అసిస్టెంట్ డైరెక్టర్, ఫిషరీస్ డిపార్ట్‌మెంట్, అవనిగడ్డ, మరియు శ్రీ కె. ప్రకాష్ రావు, జిల్లా గిరిజన సంక్షేమాధికారి, కృష్ణా జిల్లా కూడా ఈ కార్యక్రమానికి హాజరై, ఈ మార్గదర్శక ప్రాజెక్ట్ విజయానికి తమ మద్ధతు వ్యక్తం చేశారు.కోడూరు మరియు నాగాయలంక మండలాల నుండి వచ్చిన లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరిగిన వనం మనం



**విజయవాడ, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :**రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవ న్ కళ్యాణ్ పి లుపుమేరకు విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో మార్వాడి జైన్ దేవాలయం వద్ద మొక్కలు నాటుతు న్న తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్య క్షులు సోలంకి రాజేంద్ర కుమార్ జైన్. రాష్ట్ర నగరాల సాధికారిక కమిటీ అధ్యక్షులు మారుపిల్ల తిరుమలేష్. తెలుగు దేశం పార్టీరాష్ట్రకారప్రతినిధిఎస్సీ సెల్‌దళితరత్న పరిశపోగు రాజేష్.

# చెట్లను కాపాడాలి

## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



**బాపట్ల, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** ప్రాణవాయువునిచ్చే చెట్లను కాపాడితే భావితరాల కొరకు పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వన మహోత్సవం అటవీశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సూర్యలంక ముత్తాయపాలెం గ్రామం నగర వనంలో జరిగింది. జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, డిఆర్ఓ సి హెచ్ సత్తిబాబు, ఆర్డీవో జి రవీందర్, జిల్లా అధికారులు మొక్కలు నాటారు. అనంతరం ఔషధ మొక్కలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. అటవీ సంపద పెరిగితేనే ప్రజలకు మేలు జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. అడవులను నరికితే ప్రజలకు ఎంతో నష్టం వాటిల్లుతుందని, పర్యావరణానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. భూభాగంలో కనీసం 33 శాతం అటవీ సంపద ఉండాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నప్పటికీ అభివృద్ధి పేరుతో చెట్లను నరికి వేయడం మంచిది కాదన్నారు. ప్రస్తుతం 20 శాతమే చెట్లు ఉన్నాయన్నారు.

ప్రజల మనుగడకు చెట్లు ఎంతో ఉపయుక్తమని వివరించారు. ప్రతి ఒక్కరు ఒక మొక్క తప్పనిసరిగా నాటాలని సూచించారు. పర్యావరణాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సీఎం ఆదేశాలతో జిల్లాలో 20 లక్షల మొక్కలు నాటుతా మన్నారు. నవంబర్ లో కార్తీక సమారాధన వరకు మొక్కలు నాటే ప్రక్రియ కొనసాగించాలన్నారు. లక్ష్యం మేరకు రహదారులు, కాలువల వెంట, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ స్థలాలలో మొక్కలు నాటాలన్నారు. ఇప్పటికైనా అందుబాటులో ఉన్న చెట్లు, వనరులను కాపాడి, పర్యావరణాన్ని పరిరక్షిస్తే భావితరాలు మనుగడ సాగించగలరన్నారు. మొక్కలు పెంచడంపై ప్రజలలో చైతన్యం తీసుకురావాలన్నారు. హైదరాబాదులో రెండు వేల అడుగుల లోతుగా బోర్ వేసిన నీరు అందే పరిస్థితి లేదన్నారు. బెంగళూరులో ప్రజలు ఎదుర్కొంటున్న పరిస్థితి ఇక్కడ రాకూడదని, రానున్న ఐదేళ్లలో మొక్కలు విరివిగా నాటాలని చెప్పారు. భావితరాలకు మంచి వాతావరణం ఉండాలంటే మొక్కలు తప్పనిసరిగా నాటాలని జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు చెప్పారు. అభివృద్ధి అంటూ చెట్లను నరకడం మంచి పద్ధతి కాదన్నారు. చెట్లు లేకపోతే భావితరాలకు వర్షం, నీరు, స్వచ్ఛమైన గాలి ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు.మొక్కలు నాటడంతో కరవు నివారించగలమని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు అన్నారు. ప్రాణమిచ్చే చెట్లను ప్రతి ఒక్కరు కాపాడాలి, నాటాలని సూచించారు. ప్రాణమిచ్చే చెట్లను సొంత తల్లిగా భావించాలని జి రవీందర్ తెలిపారు.

తల్లి పేరుతో ఒక మొక్క నాటి మంచి వాతావరణం ఏర్పాటులో భాగస్వాములు కావాలన్నారు. భవిష్యత్తులో మనుషులు భూమిపై మనుగడ సాగించాలంటే చెట్లు ఉండాలన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో అనివార్యంగా మొక్కలు నాటాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ రేంజ్ అధికారి బి.వి.రమణారావు, డిప్యూటీ రేంజ్ అధికారి వై బాలకృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు సకాలంలో అందిస్తాం

### శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్



**గూడూరు ,ఆగస్టు30( ఆంధ్రపత్రిక):** చిన్న ఆకులమన్నాడు గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమం లో పాల్గున్న పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్. చిన్న ఆకుల మన్నాడు గ్రామంలో రైతులు మరి యు గ్రామస్తులు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు వారి సమస్యల పై తక్షణ మే చర్యలు చేపడతామని అదే విధంగా రైతులకు సకాలంలో సాగునీరు అందిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ . ఈ కార్యక్రమంలో పోతన స్వామి, గోపి నాగబాబు, సర్పంచ్ మహమ్మ ద్ రఫీ, దాసరి ఉమా సాయిరాం, ఎన్ ఏ బేగ్, ఎజ్జు శివాజీ, పుప్పాల రాంబాబు, బొర్రా శ్రీను, కట్రెడ్డి నాగ మురళి, ఎమ్మార్వో రాజ్యలక్ష్మి, ఎంపీడీవో, ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వనం మనం





**ఆగిరిపల్లి ,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుక్రవారం మనం-వనం కార్యక్రమంలో భాగంగా డాక్టర్ జగన్మోహన్రావు మొక్కలు నాటి మొక్కల పెంపకం ఆవశ్యకతను వివరించారు.వృక్ష సంపదతో ఆహ్లాదకర వాతావరణం ఉంటుందన్నారు. హాయినిచ్చే నీడతో పాటు, అందమైన పూలు, ఫలసాయంతో మానవ జాతి మనుగడకు వృక్షాలు ఎంతో మేలు చేస్తాయన్నారు. కాలుష్యానికి విరుగుడుతో పాటు ఆరోగ్యానికి తోడు వృక్షాలేనన్నారు. గత కొన్నేళ్లుగా చెట్లను వివిధ రకాల అవసరాల పేరుతో విచ్చలవిడిగా కొట్టేయడంతో వాయుకాలుష్యం పెరిగిందన్నారు. కాలుష్య రక్కసి కారణంగా అనారోగ్య సమస్యలూ వెంటాడుతున్నాయన్నాయని వృక్షో..రక్షితి రక్షితః అన్నారు. మండలంలోని ఈదర వైద్యాధికారి డాక్టర్ జోత్స్న , డాక్టర్ గంగాధర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటి హాస్పటల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేశారు, సగూరు ప్రాథమిక వైద్యశాలలో డాక్టర్ సంధ్యా ప్రియ ఆధ్వర్యంలో మొక్కలు నాటి హాస్పిటల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల కళాశాలను

### సందర్శించిన తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్



**ఎ. కొండూరు, ఆగస్టు 30 ( ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానం వారి ఆదేశానుసారం తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె. మోతిలాల్ ఎ. కొండూరు మండలం కృష్ణారావు పాలెం లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను శుక్రవారం సందర్శించి అక్కడ సౌకర్యాలును పరిశీలించి విద్యార్థులను వారికి అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరువూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకధాని లక్ష్మీనారాయణ, సీనియర్ న్యాయవాదులు సంక్రాంతి జనార్దన్ రావు మేకల నాగేంద్రప్రసాద్, చిలకా. హేమంత్, అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ మాలావత్ రాము తదితరులు పాల్గొన్నారు.

## నేడే పెన్షన్ల పంపిణీ....

### 31న ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ

### ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



**జగ్గయ్య పేట , ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక): ఒకరోజు** ముందుగానే ఈనెల 31న శనివారం లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీ చేయనున్నట్టు జగ్గయ్య పేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తెలిపారు.సెప్టెంబర్ 1న ఆదివారం కావడంతో ఆ రోజు ప్రభుత్వం ఉద్యోగులకు సెలవు కావడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి ఆదేశాల మేరకు పెన్షన్ దారులకు ఇబ్బంది కలుగకుండా ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీకి నిర్ణయం తీసుకున్నట్టు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య చెప్పారు. లబ్ధిదారులు ఈ నెల 31న పెన్షన్ తీసుకోవాలని ఒకవేళ ఆరోజు తీసుకొని వారు ఉంటే వారికి 2 వ తేదీన ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయాన్ని పెన్షన్ దారులు గమనించాలని తాతయ్య సూచించారు. భవిష్యత్తులో కూడా ఎప్పుడైనా ఒకటో తేదీన ఆదివారం వస్తే 31వ తేదీనే పెన్షన్లు ఇచ్చే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుందని వివరించారు.

## మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఫోక్సో చట్టం గురించి అవగాహన సదస్సు



**బంటుమిల్లి,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** బంటుమిల్లి మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖాధికారులు త్రిపుర సుందరి దేవి మరియు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో" పోక్సో చట్టం మరియు గుడ్ మరియు బ్యాడ్ టచ్ గురించి అవగాహన సదస్సు బంటుమిల్లి లోని గవర్నమెంటు జూనియర్ కళాశాల సెమినార్ హాల్ నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలం లోని అన్ని పాఠశాలల నుండి ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన సముద్ర వేణి ( సి పి డి ఓ ) విద్యార్థినులకు గుడ్ మరియు బ్యాడ్ టచ్ గురించి నేర్పుట అనే అంశం కు అందరూ ప్రాధాన్యం ఇవ్వాలని ఫోన్ ను అవసరమైన విషయాలకు అవసరమైన మేరకు ఉపయోగించట అనేది చాలా ముఖ్యమని వివరించారు. బంటుమిల్లి ఎస్ఐ గణేష్ కుమార్ మాట్లాడుతూ పోక్సో చట్టం అనేది లైంగిక నేరాల నుంచి చిన్నారులను రక్షణ కల్పించే భారతీయ చట్టం అని, బాల బాలికలపై లైంగిక వేధింపులకు సంబంధించి లైంగిక నేరాల నుంచి పిల్లలకు రక్షణ కల్పించే చట్టం అని వివరించారు. పోక్సో చట్టం లోని శిక్షల గురించి, విద్యార్థినుల భద్రత కు అందరం కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ హెచ్ఎం రామచంద్రరావు , వెంకట్రావు , ధర్మారావు మాట్లాడుతూ గౌరవనీయమైన వృత్తికి మరింత గౌరవం పెంచేవిధంగా ప్రవర్తించాలని ప్రసంగించారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

### పేటలో యుటిఎఫ్ డిమాండ్



**జగ్గయ్యపేట, ఆగస్టు 30 ( ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ఆధ్వర్యంలో జగ్గయ్యపేట తాలూకా స్థాయిలో తహశీల్దార్ కార్యాలయం ముందు ... కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన ఏకీకృత పెన్షన్ విధానాన్ని (యుపిఎస్) రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరుతూ నిరసన కార్యక్రమం నిర్వహించి , అనంతరం తహశీల్దార్ కార్యాలయానికి మెమోరాండం అందజే యడం జరిగింది.ఈ సందర్భంగా యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు ఎం కృష్ణయ్య మాట్లాడుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న పెన్షన్ ఉద్యోగుల హక్కని, బిక్ష కాదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సైతం ఖాతరు చేయకుండా సిపిఎస్ విధానాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని, గత 20 సంవత్సరాలుగా ఉద్యోగ, ఉపాధ్యాయులు చేసిన పోరాటం ఫలితంగా కొన్ని రాష్ట్రాల్లో పాత పెన్షన్ అమలు చేస్తూ చేస్తూ ఉత్తర్వులు ఇవ్వటం జరిగిందని చెప్పడం జరిగింది. పాత పెన్షన్ విధానం తప్ప మరే ఇతర విధానాన్ని ఒప్పు కునేది లేదని డిమాండ్ చేయటం జరిగింది.జిల్లా కార్యదర్శి సుధానంద్ మాట్లాడుతూ పాత పెన్షన్ కు ఎక్కడా పొంతన లేని , ఉద్యోగ ఉపాధ్యాయులకు లాభంలేని , కార్పొరేట్లకు, షేర్ మార్కెట్లకు మాత్రమే లాభాన్ని చేకూర్చే యుపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి సుధానంద్ ,జగ్గయ్యపేట మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పల్లవి , ముక్తేశ్వర రావు వత్సవాయి మండల శాఖ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు , పెనుగంచిప్రోలు యూటీఎఫ్ నాయకులు మనిమాల రమణ , ఫైమర్ సాహెబ్, లింగయ్య, ప్రసాద్, సిహెచ్ఎస్ఎన్ మూర్తి , రత్న ప్రసాద్ , నెహెమ్యా, పరమేశ్వరరావు, రషీద, సుబ్బారావు , కె.వి.బి చారి, హనుమంతరావు , ప్రసాద్ బాబు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన రెవిన్యూ డివిజనల్ అధికారి కె మాధవి



**తిరువూరు, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**తిరువూరు నగర పంచాయతీ పరిధిలో ప్రభుత్వం చేపట్టిన "వనం మనం- ప్రకృతి పిలుస్తోంది" కార్యక్రమంలో భాగంగా ఆర్డీవో కార్యాలయంలో మరియు శ్రీ పొట్టి శ్రీరాములు పార్క్ లో శుక్రవారం మొక్కలు నాటిన రెవిన్యూ డివిజనల్ అధికారి కె .మాధవి, మున్సిపల్ చైర్ పర్సన్ గత్తం కస్తూరి బాయి, మున్సిపల్ కమిషనర్ జి లోవరాజు, మున్సిపల్ వైస్ చైర్పర్సన్ వెలుగోటి విజయలక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలిశెట్టిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం



**ఎ. కొండూరు ఆగస్టు 30 (ఆంధ్ర పత్రిక):** ఎ.కొండూరు మండలంలోని పొలిశెట్టిపాడుగ్రామ పంచా యతీ లో ప్రభుత్వ ఆదేశాల మేరకు వనం మనం కార్యక్రమం శుక్రవారం వన మహో త్సవంలో భాగంగా పచ్చ దనాన్ని పెంచే విధంగా మొక్కలు నాటే కార్యక్రమం పొలిశెట్టిపాడు జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాలలో చేపట్టడం జరిగి ంది .ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బొల్లె పోగు చిట్టిబాబు మాజీ ఎంపీపీవాసం మునియ్య వి.రత్న కుమారి ఎఫ్.బి.ఓ.ఫారెస్ట్ ఆఫీసర్. ఆచంట రవికుమార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ముక్తేశ్వర స్వామి ఆలయంలో సామూహిక కుంకుమ పూజ వరలక్ష్మీ వ్రతం





**ఆగిరిపల్లి ,ఆగస్టు 30 ( ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండలం లోని అన్ని గ్రామాల ప్రజలు శ్రావణ మాసంలో ఆఖరి శుక్రవారం కావడంతో అమ్మవారి పూజలు ఘనంగా జరుపుకున్నారు. ఆగిరిపల్లి వరాహ పుష్కరిణి సమీపంలో శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత ముక్తేశ్వర స్వామి ఆలయంలో ఈరోజు ఉదయమే విగ్నేశ్వర పూజ, బాలా త్రిపుర సుందరి అమ్మవారికి విశేష పంచామృత ఫల అభిషేకము, బాలాభిషేకము, విశేష అలంకరణ, సామూహికముగా కుంకుమ పూజ, వరలక్ష్మీ వ్రతములు అనంతరం స్థానాచార్యులు లోకా కార్తికేయ శర్మచే తీర్థ ప్రసాదం వినియోగం జరిగింది. వరాహ పుష్కరిణి సమీపంలోని వెలసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా స్థానాచార్యులైన దేవునిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు. భక్తులు అధిక సంఖ్యలో హాజరైనారు.

## ఆటో బోల్తా - ఒకరికి గాయాలు



**పెనుగంచిప్రోలు,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** తవ్వకాలలో ఆటో బోల్తా పడింది.వివాహ వేడుకలో పాల్గొని తిరిగి వెళుతుండగా జరిగిన ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వల్లాపురం గ్రామానికి చెందిన వడ్లమూడి ముత్తయ్యకు తీవ్ర గాయాలు కాగా మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆస్పత్రికి తరలించారు,సంఘటనా స్థలాన్ని వత్సవాయి ఎస్ఐ ఉమామహేశ్వరరావు పరిశీలించారు.

## దేవస్థానంలో గది నిర్మాణమునకు విరాళము





**ఆగిరిపల్లి,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలోని వెలసియున్న శ్రీ దుగ్గిరాల బాల రావమ్మ అమ్మవారి దేవస్థానంలో భక్తులు ఉపయోగ అర్థం ఒక గది నిర్మాణమునకు గుంటూరు జిల్లా వాసి పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామ వాస్తవ్యులు ఈగ మాధవరావు వారి సతీమణి రమాదేవి 1, లక్ష 5 వేల రూపాయలు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సురేష్ బాబుకు విరాళముగా అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ మాధవరావు కుటుంబమును బాల రావమ్మ తల్లి ఎల్లవేళలా కాపాడుతుందని, మాధవరావును స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వనమహోత్సవ కార్యక్రమం



**అద్దంకి,ఆగస్టు 30 ( ఆంధ్రపత్రిక):** అటవీ శాఖ బాపట్ల అద్దంకి పట్టణఅభివృద్ధి కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త వనమహోత్సవం కార్యక్రమం లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిమ్మాయిపాలెంనందు కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంనకు పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు అధ్యక్షత వహించినారు.కార్యక్రమం ఉద్దేశించి అద్దంకి మండలం ఎంపీడీవో ఆర్ దేవసేన కుమారి మాట్లాడుతూ మొక్కలు మన నేస్తాలని మనం వేసే మొక్కలను సంరక్షించే బాధ్యత పూర్తిగా వేసిన వారు తీసుకోవాలని అలాంటప్పుడే హరిత ఆంధ్ర ప్రదేశ్ సాధ్యమవుతుందని ఆమె అన్నారు బాపట్ల జిల్లా అటవీశాఖ బీటు ఆఫీసర్ కే రమేష్ మాట్లాడుతూ వృక్ష సంపద దేశ సంపద అని, ప్రతి ఒక్కరూ చిన్నప్పటినుంచే మొక్కలపై అభి రుచి ఏర్పరచుకోవాలని ప్రభుత్వ నర్సరీలో మొక్కలు కావలసిన వారు డిఎఫ్ఓ బాపట్ల జిల్లా పేరు మీద మొక్క ఎనిమిది రూపా యలు లెక్కన మొక్కలు కావలసినవారు డిడి తీసి ఇస్తే మొక్కలు ఎవరికైనా అందజేస్తామని అన్నారు మన్నంత్రిమూర్తులు మాట్లా డుతూ అతివృష్టి అనావృష్టి లనివారణకు వృక్ష సంపద ప్రధాన మని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షిస్తే సకాలంలో వర్షాల తో సాగునీరు త్రాగు నీరు సమృద్ధిగా లభిస్తాయని ఆనందంగా జీవించవచ్చని ఆరోగ్యపరమైన సమాజమునకు మూలమని ఒక వృక్షం 1000 మందికి ప్రాణవాయువు అందిస్తుందని మానవ మనవడే మన సంకల్పం అయితే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఉద్యమించాలని త్రిమూర్తులు పిలుపునిచ్చారు మన పక్కనే ఉన్న జీవనది గుండ్లకమ్మ ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజల మీద అధికారుల మీద ఉన్నదని త్రిమూర్తులు అన్నారు. మానవహారంగా ఏర్పడిన విద్యార్థుల చేత వనమహోత్సవం ప్రతిజ్ఞ పిడి కె సుబ్బారావు చేయించారు. పాఠశాల ఆవరణంలో వంద మొక్కలు నాటి అక్కడికి వచ్చిన పేరెంట్స్ కు ఇతరులకు వంద మొక్కలు పంపిణీ చేయడం అయినది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పెంటల గంగాధర్ విద్యా కమిటీ చైర్మన్ గండు వెంకట రావు అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ అద్దేటి శ్రీనివాసరావు పరిటాల పవన్ పరిటాల రాఘవరావు తోకల శ్రీనివాసరావు రాఘవరావు శ్రీను అల్లమనేని కాశయ్య ఫీల్డ్ అసిస్టెంట్ హరికృష్ణ ఏ శ్రీనివాస రావు ప్రదీప్ కొండలు మొదలగువారు పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారికి గాజుల అలంకరణ



**జగ్గయ్యపేట, ఆగస్టు 30 ( ఆంధ్రపత్రిక):**ఎన్టీఆర్ జిల్లా, జగ్గయ్య పేట పట్టణంలోని శ్రీ కనక దుర్గ అమ్మ వారి దేవాలయంలో శ్రావణ మాసం చివరి శుక్రవారం సామూహిక వర లక్ష్మి వ్రతలు మరియు అమ్మవారికి గాజుల అలం కరణ జరిగింది. తదుపరి భక్తులకు ఆలయ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు అందించారు.

## ప్రతిష్టాత్మకంగా వన మహోత్సవం



**జగ్గయ్యపేట, ఆగస్టు 30 ( ఆంధ్రపత్రిక):** వన మహోత్సవంలో భాగంగా రాంకో సిమెంట్ నందు సుమారు 500 మొక్కలు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం లో భాగంగా రాంకో సిమెంట్స్ జయంతిపురం వారి డ్రైమిక్స్ ప్లాంట్ నందు సుమారు 500 మొక్కలను నాటడం జరిగినది. కార్యక్రమంలో భాగంగా కంపెనీ ప్రెసిడెంట్ ఆశిష్ కుమార్ ,శ్రీ వాత్సవ మాట్లాడుతూ చెట్లను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించిన రోజు ప్రకృతి మనకు సహకరిస్తుందని, కాలుష్యాన్ని నియంత్రించవచ్చని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎస్వీ.ఆర్కే.మూర్తి రావు , జి.ఎం ఎకౌంట్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ ఫరక్ మహమ్మద్ సీనియర్ డీ.జీ.ఎం హెచ్.ఆర్ రామకృష్ణ సాయి మరియు యూనియన్ మెంబర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆడపిల్లలకు భద్రత ఏదీ..?

(మొదటిపేజీ తరువాయి)

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. ఒక ఆడబిడ్డ తల్లిగా ఈ ఘటన నన్ను తీవ్ర భయాందోళనకు గురిచేసిందని తెలిపారు. చదువు, సం స్కారం నేర్పాల్సిన విద్యాసంస్థలు.. పిల్లలకు ఏం నేర్పుతున్నాయోనన్న ఆలోచనలో పడేసిందని అన్నారు. ఉన్నత చదువుల కోసం ఆడపిల్లలను కాలేజీలకు పంపితే వారి మాన ప్రాణాలకు రక్షణ లేదనడానికి ఈ ఘటనే మరో నిదర్శనమని వైఎస్ షర్మిల పేర్కొన్నారు. కాలేజిల్లో పర్యవేక్షణ కొరవడిందనడానికి ఇదే సజీవ సాక్ష్యమని అన్నారు. యాజ మాన్యాల నిర్లక్ష్యానికి నిలువెత్తు దర్పణమని అన్నారు. కాసుల కక్కుర్తి తప్పా.. భద్రత ప్రమాణాలు గాలి కొదిలేశారనే దానికి ఈ ఘటనే ఉదాహరణ అని మండిపడ్డారు. ఈ ఘటనపై సాధారణ విచారణ కాదు. ఫాస్ట్రాక్ విచారణ జరగాలని అభిప్రాయపడ్డారు. తక్షణమే ఉన్నత స్థాయి కమిటీ వేసి సీనియర్ ఐపీఎస్ అధికారులతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బాత్ రూముల్లో కెమెరాలు పెట్టింది ఎవరో వెంటనే తేల్చాలని షర్మిల అన్నారు. రాజకీయ నాయకుడి కొడుకా.. కూతురా కాదు.. కెమెరాలు పెట్టింది ఎవరైనా.. ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి అఘాయిత్యానికి ఒడిగట్టాలంటే భయపడేలా చర్యలు ఉండాల్సిందేనని అన్నారు. బాత్ రూముల్లో రికార్డ్ అయిన ఏ వీడియో కూడా పబ్లిక్ కాకుండా చూడాలని పోలీస్ శాఖకు విజ్ఞప్తి చేశారు. వచ్చేవారం లోపు చర్యలు చేపట్టకపోతే కాలేజీని సందర్శించి.. విద్యార్థినులతో మాట్లాడుతానని తెలిపారు. వారు కోరుకున్నట్లు న్యాయం జరిగే వరకు వారి పక్షాన పోరాటం చేస్తామని కాంగ్రెస్ పార్టీ తరఫున హామీ ఇచ్చారు.

# విచారణ కమిషన్ ముందు నటి జత్వానీ

(మొదటిపేజీ తరువాయి)

స్రవంతిరాయ్ నేతృ త్వంలో ప్రత్యేక బృందం.. జత్వానీ నుంచి వివరాలు తీసుకున్నారు. అత్యాచారం కేసు నుంచి అన్ని పరి ణామాలను ఆమె వివరించారు. వీటీపీఎస్ గెస్ట్‌హౌస్‌లో బంధించిన సమయంలో ఏయే పోలీ సులు ఎలా ఇబ్బంది పెట్టారో చెప్పిన నటి జత్వానీ కన్నీళ్లు పెట్టుకున్నారు. 2023 డిసెంబర్ నుంచి కేసు పెట్టి.. 2024, మార్చి వరకూ జరిగిన ఘటనలు ఆమె వివరించారు. జత్వానీ వివరణను స్టేట్‌మెంట్, వీడియో రూపంలో కేసు విచారణాధికారులు తీసుకున్నారు. సాంకేతిక పరి జ్ఞానం ఉపయోగించి కేసు దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు, ఆమెపై నమోదు చేసిన ఫోర్జరీ కేసు నూ విచారణాధికారి పరిశీలించనున్నారు. ఏపీ పోలీసులు అక్రమ కేసులు పెట్టి తనను అనేక విధాలుగా వేధించారని నటి జెత్వానీ ఆరోపించారు. ఆ అధికారులకు సంబంధించిన అన్ని ఆధా రాలు తన దగ్గర ఉన్నాయని.. వీటన్నింటినీ ఏపీ ప్రభుత్వానికి అందిస్తానని చెప్పారు. తన కుటుంబ సభ్యులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేశారని.. ఇప్పుడు సర్కారు తనకు సపోర్ట్ చేస్తుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో కొందరు తనపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని.. డబ్బుల కోసమే ఇలా మాట్లాడాతున్నానని తన వ్యక్తిత్వాన్ని హననం చేస్తూ మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపి న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వంపై తనకు పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేశారు.

# పట్టా భూముల నుండి ఇసుక సేకరణకు త్వరలో జిఓ..

(మొదటిపేజీ తరువాయి)

అన్నారు. వర్షాకాలం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే, తరువాతి కాలంలో ఇసుక లభ్యత పెరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు ఆదేశాలతో శుక్రవారం జిల్లా కలెక్టర్లతో అమలులో ఉన్న ఉచిత ఇసుక విధానం, 11 తేదీ నుండి రానున్న నూతన విధానంలపై సచివాలయం నుండి వీడియో కాన్సరెన్స్ నిర్వహించారు. గనుల శాఖ సంచాలకులు ప్రవీణ్ కుమర్ ఇబ్రహింపట్నం కమీషనరేట్ నుండి హాజరయ్యారు. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ రాష్ట్ర స్దాయి కమాండ్ కంట్రోల్ సెంటర్ తరహాలోనే జిల్లా స్దాయిలో కూడా జిల్లా స్దాయి కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేయాలని మీనా అదేశించారు. కలెక్టర్లు ఎటువంటి రాజకీయ వత్తిడులకు లోనుకావలసిన అవసరం లేదని ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చాలా స్పష్టంగా చెప్పారని. పట్టా భూముల నుండి ఇసుక సేకరణకు త్వరలోనే జిఓ ఇవ్వనున్నామని, రవాణ చార్జీలు మినహాయించి రాష్ట్ర వ్యాప్తంగా ఏకీకృత ధర అమలులో ఉండేలా ప్రయత్నిస్తున్నామన్నారు. అన్ లైన్ విధానంలో ఇసుక బుకింగ్ ప్రక్రియ ద్వారా ఎవరికి వారు తమ ఇంటి నుండే బుక్ చేసుకుని, జిపిఎస్ విదానంలో తమ వాహనం లోకేషన్ ను కూడా తెలుసుకోవచ్చున్నారు. అన్ లైన్ విధానం పట్ల అవగాహన లేని గ్రామప్రాంతాల వారి కోసం సచివాలయంలో శిక్షణ పొందిన ఉద్యోగి అందుబాటులో ఉంటారన్నారు. జిల్లా స్దాయిలో కలెక్టర్లు ఇసుక లభ్యత, ధరలపై నిత్యం మీడియాకు బులెటిన్ విడుదల చేయాలని మీనా అదేశించారు. జిల్లా స్దాయి వ్యవహారాలకు జాయింట్ కలెక్టర్ ను బాధ్యునిగా చూస్తామన్నారు. గనుల శాఖ సంచాలకులు, ఎపిఎండిసి ఎండి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ త్వరలో అందుబాటులోకి రానున్న శాండ్ పోర్టల్ విభిన్న అంశాలకు మార్గనిర్దేశకత్వం వహిస్తుందన్నారు. సమస్త సమాచారాన్ని దానిలో అందుబాటులో ఉంచుతామన్నారు. రవాణా వాహనాల ఎంపానల్ మెంట్ ను వేగంగా పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి ప్రతి రోజు ఇసుక పరిస్దితిపై సమీక్ష చేస్తున్నారని, సిఎం అకాంక్షల మేరకు పనిచేయవలసి ఉందన్నారు. వంద శాతం వినియోగదారులు ఇసుక రవాణా విషయంలో తమ సంతృప్తిని వ్యక్తం చేయటమే ధ్యేయంగా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ వ్యవస్దలకు భిన్నంగా దర్డ్ పార్టీ ఫీడ్ బ్యాక్ ను తీసుకుంటున్నామన్నారు. వీడియో కాన్సరెన్స్ లో అయా జిల్లాల కలెక్టర్లు, గనుల శాఖ రాష్ట్ర స్దాయి అధికారులు, ఎడిలు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

(మొదటిపేజీ తరువాయి)

వాయుగుండంగా మారే అవ కాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. దీని ప్రభావంతో దక్షిణ ఒడిశాతో పాటు తెలుగు రాష్ట్రాల్లో ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కొన్ని చోట్ల అతి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వెల్లడించింది. దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురవనున్నట్లు అమరావతి వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. సముద్ర తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని.. మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. శుక్ర, శని, ఆదివారాల్లో ఉత్తర కోస్తాలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. అటు, దక్షిణ కోస్తాలోనూ భారీ వర్షాలు, రాయలసీమలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడొచ్చని అంచనా వేస్తున్నారు. ఆదివారం వరకూ సముద్రం అలజడిగా ఉంటుందని గరిష్టంగా గంటకు 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని అధికారులు తెలిపారు. సెప్టెంబర్‌లో ఒకటి లేదా రెండు అల్పపీడనాలు ఏర్పడేందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని అన్నారు. వర్షాల సమయంలో కొన్ని చోట్ల పిడుగులు పడే అవకాశం ఉందని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. అల్పపీడన ప్రభావంతో అటు తెలంగాణలోనూ రాబోయే 3 రోజులు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సెప్టెంబర్ 3 వరకూ రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని వెల్లడించింది. ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. అటు, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు. వర్షాలతో పాటు ఉరుములు, మెరుపులు గంటకు 40 - 50 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొన్నారు.

# నేడు పులివెందులకు జగన్

(మొదటిపేజీ తరువాయి)

ఖరారైంది. నేటి నుంచి మూడురోజుల పాటు సొంత నియోజకవర్గంలో పర్యటించనున్నారు. శనివారం ఉదయం 11 గంటలకి కడప ఎయిర్ పోర్ట్‌కి చేరుకుని అక్కడ పార్టీ కార్యకర్తలు, నాయకులను కలవనున్నారు. పెండ్లిమర్రి మండలం మాచనూరులో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పార్టీ మండల అధ్యక్షుడిని మాచనూరి చంద్రారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించనున్నారు. అక్కడి నుంచి అదే మండలంలోని గొందిపల్లి చేరుకుని ఇటీవల వివాహం చేసుకున్న కడప మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చంద్రహాస్ రెడ్డి కుమార్తె అశారెడ్డి, శివారెడ్డి దంపతులను ఆశీర్వదిస్తారు. అనంతరం పులివెందులలో తన నివాసానికి చేరుకుని కార్యకర్తలకు, నాయకులకు వైఎస్ జగన్ అందుబాటులో ఉంటారు.

# గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గేనా

(మొదటిపేజీ తరువాయి)

ధర రూ.60 నుంచి రూ.70 వరకు తగ్గుతుందని నేషనల్ మీడియా కథనాలు స్పష్టం చేస్తున్నాయి. ఆగస్టులో బిజినెస్-గ్రేడ్ ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ల ధర రూ.8.50 పెరిగింది, జూలైలో రూ.30 తగ్గింది. గతేడాది రాఖీ, ఈ ఏడాది మహిళా దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం డొమెస్టిక్ ఎల్‌పీజీ సిలిండర్ ధరను రూ.300 తగ్గించింది. ఇప్పుడు దాని ధర మరో రూ.50 తగ్గితే.. రూ.760కే అందుబాటులోకి వస్తుంది. పీఎం ఉజ్వల యోజ కింద రాయితీ పొందేవారు రూ.460కే సిలిండర్‌ని ఇంటికి తీసుకెళ్లవచ్చు. గ్యాస్ సిలిండర్ రేట్లతోపాటు పెట్రోల్, డీజిల్ ధరలు కూడా తగ్గనున్నట్లు సమాచారం. పెట్రోల్ లీటర్‌పై రూ.6, డీజిల్ లీటర్‌పై రూ.5 వరకు తగ్గనున్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో పెట్రోల్ ధర లీటర్ రూ.100 దాటగా.. డీజిల్ ధర రూ.90 దాటింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు రేట్లు తక్కువగా ఉండటంవల్లే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# భావితరాల కోసం మొక్కలు నాటాలి



(మొదటిపేజీ తరువాయి)

సాంకేతిక శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరి ఎకో పార్కులో జరిగిన వన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్నారు. కేంద్ర మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. దేశీయ జాతులైన వేప, గానుగ, రావి చెట్లను కలయికగా చేసి నాటారు. మొక్కలను పెంచి, వాటి సంరక్షణ బాధ్యతలను తీసుకుంటామని ప్రతినబూనారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.... "పర్యావరణాన్ని ప్రేమించి, దాన్ని పరిరక్షించడం నా మనసుకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుంది. ఓ మొక్కను నాటి, దాని పరిరక్షణ బాధ్యతలు తీసుకోవడం అదృష్టంగా భావిస్తాను. ప్రతి ఏటా నేను సొంతంగా మొక్కలు నాటి, వాటి పరిరక్షణ చూసేవాడిని. ఇప్పుడు ప్రభుత్వం తరపున రాష్ట్రం మొత్తం మీద కోటి మొక్కలు నాటే మహా క్రతువును ప్రారంభించడం సంతోషంగా ఉంది. వన మహోత్సవ సమయంలో వరుణుడు కూడా కరుణ చూపడం మరింత ఉత్సాహాన్ని ఇస్తోంది. ఒక చెట్టును కూల్చడం తేలిక. కాని అది పెరడగానికి ఏళ్లు పడుతుంది. మూడు కాళ్ల ముదుసలి అని చిన్నప్పుడు పాఠం ఉండేది. ఓ ముదుసలి వ్యక్తి తినేసిన మామిడి టెంకను ఓ దారిలో నాటుతుంటే అటువైపుగా వెళ్తున్న మహారాజు ఆ ముదుసలిని చూసి నవ్వుతాడు. ఈ వయసులో కూడా మామిడి ఫలాలు అనుభవించడానికి చెట్లను నాటుతున్నాడని అవహేళన చేస్తాడు. కాని ముదుసలి తాత నవ్వుతూ నేను మొక్కను నాటుతోంది ఫలాల కోసం కాదు... భావితరాల కోసం అని చెబుతాడు. ఆ మాట సత్యం. ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి ద్వారా వన మహోత్సవ ప్రతిజ్ఞ చేయాలని భావించాము. గౌరవ ముఖ్యమంత్రి గారు పాఠశాల విద్యార్థుల ద్వారా చేయి ద్దాము. భావి తరాలకు పచ్చదనం ప్రాముఖ్యం తెలుస్తుందనే ఆలోచనతో చేశారు. భావి తరాలు ఉన్నతంగా ఉండాలనే ఆలోచన ఉంది. మనం ఎంత జాగ్రత్తగా గత తరాల నుంచి ప్రకృతిని పొందామో.. అంతే జాగ్రత్తగా భావి తరాలకు అందించాలి. గత ప్రభుత్వం ఇష్టారాజ్యంగా చెట్లు నరికేసింది. చెట్టు నరకడం తేలికే. అయితే ఒక చెట్టు పెరగడం ఎంతో కష్టం. ఆ చెట్టు ఇచ్చే ఫలితాలు ఎంతో విలువైనవి. మన రాష్ట్రంలో 29 శాతం పచ్చదనం ఉంది. దీన్ని 50 శాతానికి పెంచాలి. దీన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. నవంబరు నెల కార్తీక వనసమారాధనల వరకు ఈ వన మహోత్సవం సాగుతుంది. అప్పటి వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను పెంచి, అవి పెద్దవి అయ్యేలా సంరక్షణ కూడా తీసుకోవాలి. సమష్టిగా మొక్కలను పెంచడం మేలు. మొక్కలను నాటిన వెంటనే పెద్దవి కావు కానీ... వాటి ఫలాలు వచ్చే తరానికి అందుతాయి. కూటమి ప్రభుత్వంలో మొక్కల పెంపకం మీద ఎక్కువగా దృష్టి పెడతాం.

తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ మొక్కలు నాటేలా చూడాలి. తక్కువ స్థలంలో, అడవులు పెంచే పద్ధతిని అవలంభించాలి. జపాన్ కు కెందిన మియావకీ ఫారెస్ట్ మెథడ్ లో తక్కువ విస్తీర్ణంలో, తక్కువ ఖర్చుతో అడవుల్ని పెంచే పద్ధతి ఉంది. ఈ పద్ధతి వల్ల వేగంగా అడవులు, పచ్చదనం పెరుగుతుంది. రాబోయే అయిదేళ్లలో అడవులను తలపించే వనాలు సిద్ధం అవుతాయి. వీటిపై ప్రతి ఒక్కరం దృష్టిపెడదాం. దీనిపై ఓ విధానాన్ని, సూచనలను ప్రభుత్వం తరపున ఎప్పటికప్పుడు ప్రజలకు చెబుతాం" అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీఏసురత్నం, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రవణ్ కుమార్, అటవీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంత రాము, అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ చిరంజీవి చౌదరి, జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# ఆందోళన కలిగిస్తున్న ఎంపాక్స్

(మొదటిపేజీ తరువాయి)

మంకీ పాక్స్ భయం పుట్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో ఎంపాక్స్ కేసులు పెరుగుతున్నాయి. దీంతో ఆరోగ్య నిపుణులు సైతం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంపాక్స్ విజృంభణ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ రెండోసారి హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించింది. ఆ తర్వాత ఎంపాక్స్ కొత్త స్ట్రెయిన్, క్లాడ్ ఐబీ గుర్తించారు. ఇదే కేసుల పెరుగుదలకు దారితీసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మధ్య, పశ్చిమ ఆఫ్రికా దేశాల్లో జూనోటిక్ వైరల్ కేసులు భారీగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం కాంగో దేశంలో ఎంపాక్స్ కేసులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. వైరస్ సోకిన వారి సంఖ్య ఇటీవల భారీగా పెరిగింది. కాంగో ఆరోగ్యశాఖ మంత్రి రోజర్ కంబా ప్రకటన ప్రకారం.. ఇప్పటి వరకు 18వేల మందికిపైగా కేసులు రికార్డయ్యాయి. ఇందులో కనీసం 610 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ప్రకటించారు. విస్తరిస్తున్న వైరస్ మధ్య ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎంపాక్స్ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించింది. వైరస్ ప్రధానంగా లైంగిక సంబంధాలు, వైరస్ సోకిన వ్యక్తులకు దగ్గరగా ఉండడం, రోగులు వాడిన దుస్తులు వాడడం వల్ల వైరస్ సోకుతుందని నిపుణులు సూచించారు. కాంగోతో సహా అనేక దేశాల్లో కొత్త ఎంపాక్స్ స్ట్రెయిన్‌పై అధ్యయనం చేస్తున్న శాస్త్రవేత్తలు వైరస్ ఊహించినదానికంటే చాలా వేగంగా వ్యాప్తి చెందుతుందని, రూపంలోనూ మార్పులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. అయితే, వైరస్‌ను సరిగ్గా ట్రాక్ చేసేందుకు అనువైన సౌకర్యాలు లేకపోవడం, వైరస్ తీవ్రత, వ్యాప్తి చెందుతున్న మార్గాలు వంటి ఎన్నో తిలయని విషయాలు ఉన్నాయని.. వీటన్నింటిపై అధ్యయనం నిర్వహించాల్సిన అవసరం ఉందని శాస్త్రవేత్తలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# విద్యా ప్రమాణాలు మెరుగుపరచండి

(మొదటిపేజీ తరువాయి)



శాఖల మంత్రి నారా లోకేష్ పాఠశాల ప్రాంగణంలోని సరస్వతి విగ్రహానికి పూలమాలను వేసి నమస్కరించిన రాష్ట్ర విద్యా శాఖ మంత్రి పాఠశాలలోని తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం పాఠశాలలో విద్యా ప్రమాణాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నరు. విద్యా ప్రమాణాలు మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం చేసారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నరు. నాణ్యమైన భోజనం వండి వడ్డించాలని ఆదేశించారు. వడ్డించే ముందు అన్ని తనిఖీ చేయాలని సూచించారు. ఈపర్యటనలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు, పల్లా శ్రీనివాస రావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపికి వరుస షాక్‌లు

(మొదటిపేజీ తరువాయి)

చెబుతున్నారు. తాజాగా ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, బల్లి కల్యాణ్ చక్రవర్తి గుడ్ బై చెప్పారు. వీరిద్దరు ఏ పార్టీలో చేరుతారో అన్నదానిపై ప్రకటన చేయలేదు. వైసీపీతో పాటు ఎమ్మెల్సీ పదవులకు కూడా రాజీనామా చేశారు. బల్లి కల్యాణ చక్రవర్తి నెల్లూరు కు చెందిన వారు. ఆయన మాజీ ఎంపీ బల్లి దుర్గాప్రసాదరావు కుమారుడు. తిరుపతి ఎంపీగా ఉంటూ బల్లి దుర్గా ప్రసాదరావు చనిపోయారు. ఉపఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ దుర్గా ప్రసాదరావు కుటుంబానికి టిక్కెట్ కేటాయించలేదు. సాధారణంగా పదవిలో ఉంటూ ఎవరైనా చనిపోతే ఆ కుటుంబానికి టిక్కెట్ కేటాయిస్తారు. కానీ పాదయాత్రలో తనకు ఫిజియోగా పని చేసిన వైద్యుడు గురుమూర్తికి టిక్కెట్ ఇచ్చారు. బల్లి దుర్గాప్రసాదరావు కుమారుడు కల్యాణ్ చక్రవర్తికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. ఆయన పదవి కాలం ఇంకో మూడేళ్లు ఉంది. మరో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అయ్యారు. ఆమె భర్త నారాయణరావు వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్య దర్శిగా ఉన్నారు. ఆమె బీజేపీ అనుబంధ సంస్థల్లో చురుగ్గా ఉండేవారు. మత్స్యకారుల్లో వాడబలిజ సామాజికవర్గానికి చెందిన ఆమె జాతీయ మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షు రాలిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. ఆమెకు బీజేపీకి చెందిన కొంత మంది కీలక నేతలతో సంబంధాలు ఉన్నాయని భావిస్తున్నారు. అయితే ఆమెకు వైసీపీలో ఎమ్మెల్సీ రావడమే ఆ పార్టీలో ఆశ్చర్యానికి కారణం అయింది. ఇప్పటికీ ఆమెకు మరో ఐదేళ్ల వరకూ పదవి కాలం ఉంది. ఇప్పుడు రాజీనామా చేసి బీజేపీలో చేరే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు. ఇప్పటికే చీరా లకు చెందిన ఎమ్మెల్సీ పోతుల సునీత రాజీనామా చేశారు. అలాగే మరికొంత మంది ఎమ్మెల్సీలు ఇప్పటికే నారా లోకేష్‌ను కలిశారు. శాసనమండలిలో మెజార్టీ వైసీపీకే ఉంది. ప్రతి పక్ష నేతగా ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన బొత్సను నియమించారు. ఇప్పుడు వరుసగా ఎమ్మెల్సీలు అంతా రాజీనామాలు చేస్తూండటంతో ఆయన ప్రతిపక్ష నేత హోదా కూడా పోయే అవకాశాలు ఉన్నా యని భావిస్తున్నారు. ఇప్పుడు ఎవరు రాజీనామా చేసినా ఉపఎన్నికల్లో వైసీపీ గెలిచే అవకాశం లేదు.

# అమ్మాయిల వాష్‌రూమ్‌లో రహస్య కెమెరాలు

(మొదటిపేజీ తరువాయి)

బిజినెస్ మోడల్‌గా చేసుకొని అబ్బాయిలు తమకు నచ్చిన వ్యక్తుల వీడియోలు తెప్పించుకున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రతిష్టాత్మక కాలేజీల్లో ఒకటి గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజ్. ఇలాంటి కాలేజీలోనే ఈ దారుణం వెలుగు చూసింది. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని ఇంజినీరింగ్ కళాశాలలో సీక్రెట్ కెమెరాల కలకలం రేగింది. కళా శాలలో గురువారం అర్ధరాత్రి దాటాక విద్యార్థినులు ఆందోళన చేపట్టారు. బాలికల హాస్టల్ వాష్‌రూమ్‌లో సీక్రెట్ కెమెరాలు పెట్టారని వారు ఆరోపిస్తున్నారు. తెల్లవారు జామున 3.30 గంటల వరకు హైడ్రామా కొనసాగింది. వీడియోలు విక్రయిస్తున్నాడంటూ బీటెక్ విద్యార్థిపై సహచర విద్యార్థులు దాడికి యత్నించారు. విషయం తెలుసుకుని పోలీసులు కళాశాల హాస్టల్‌కు చేరుకున్నారు. పోలీ సులను విద్యార్థులను అదుపు చేశారు. అనంతరం ఫైనల్ ఇయర్ విద్యార్థి విజయ్‌ని ప్రశ్నిం చారు. అతడి ల్యాప్‌ట్యాప్, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. కెమెరా ఏర్పాటులో విజయ్‌కు మరో విద్యార్థిని సహకరిస్తోందంటూ పలువురు ఆరోపిస్తున్నారు. బాలికల హాస్టళ్లలో హిడెన్ కెమెరా గుర్తించా రంటూ 'ఎక్స్' వేదికగా విద్యార్థుల పోస్టులు పెట్టారు. వారం క్రితమే ఘటన వెలుగు చూసినా యాజమాన్యం పట్టించుకోవడంలేదని చెబుతున్నారు. ఇంజినీరింగ్ కళా శాల లో అర్ధరాత్రి విద్యార్థినుల ఆందోళనపై అధికారులను వివరాలు అడిగి తెలుసు కున్నానని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. విద్యార్థినుల హాస్టల్‌లో సీక్రెట్ కెమెరాల ఆరోపణలపై విచారణకు ఆదేశించామన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి ఘటనలు కళాశాలల్లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికా రులను ఆదే శించారు. కళాశాలల్లో ర్యాగింగ్, వేధింపులు లేకుండా యాజమాన్యాలు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అయితే ఇంజినీరింగ్ కాలేజీకి చెందిన అమ్మాయిల హాస్టల్ బాత్రూం లో ఓ కెమెరా ఉండటాన్ని విద్యార్థులు గుర్తించామంటు న్నారు. దీనిపై హాస్టల్ వార్డెన్‌కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇదంతా చేసింది ఓ అమ్మాయే అన్న విషయం తెలిసిన వారంతా ఆశ్చర్యా నికి గురవుతున్నారు.

# నాలుగోసారి విజయం మాదే..!

(మొదటిపేజీ తరువాయి)

వైవిధ్యాన్ని చూసి ఆశ్చర్యపోయేవారు. కానీ, ప్రస్తుతం మాత్రం ఫిన్‌టెక్ పురోగతి చూసి ఆశ్యర్యపడుతున్నారు' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా విపక్షాలపైనా ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. గ్రామాల్లో ఇంటర్నెట్, విద్యుత్ కనెక్షన్లు లేవని, దేశ పురోగతి గురించి అనేక మంది అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని మండిపడ్డారు. అయినప్పటికీ.. గత దశాబ్ది కాలంలో భారత్ గణనీయ పురోగతి సాధించిందని అన్నారు. 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో భాజపా పూర్తి మెజార్టీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కానీ, ఇటీవల ఎన్నికల్లో (2024) మాత్రం మెజార్టీ మార్కును (272 సీట్లు) సాధించలేకపోయింది. దీంతో ఎన్డీఏ భాగస్వామ్యపక్షాలతో కలిసి భాజపా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. వచ్చే లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్-మే 2029లో జరగనున్నాయి.

# శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటన..

## శిరస్సు వంచి క్షమాపణలు కోరిన ప్రధాని మోదీ

**ముంబయి, ఆగస్టు 30 :** మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ భారీ విగ్రహం కూలిన ఘటనపై విపక్షాలు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నాయి. ఈ ఘటనపై తాజాగా ప్రధాని మోదీ క్షమాపణలు తెలియజేశారు. 'నేను ఇక్కడ దిగిన వెంటనే.. విగ్రహం కూలడంపై శివాజీకి క్షమాపణలు చెప్పాను. ఈ ఘటన వల్ల బాధకు గురైన వారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను' అని వెల్లడించారు. 'ఛత్రపతి శివాజీ మహరాజ్‌ను తమ దైవంగా భావించేవారు ఈ ఘటనతో తీవ్ర వేదనకు గురయ్యారు. నా తలవంచి వారికి క్షమాపణలు చెబుతున్నా. మనకు ఈ దైవం కంటే గొప్పది ఏమీ లేదు' అని మోదీ మాట్లాడారు. శుక్రవారం మహారాష్ట్రలోని పాల్ఘర్‌లో పర్యటించిన సందర్భంగా ఆయన ఈ విధంగా స్పందించారు.

# మరింత కఠినంగా చట్టాలు

(మొదటిపేజీ తరువాయి)

యోచన చేస్తోందని అన్నారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టులు పెట్టారు. 'అత్యాచారం వంటి నేరాలకు మరణశిక్ష విధించేలా చట్టాలను సవరించాం. ఆ చట్టాలను కఠినంగా అమలుచేయాలి. దేశంలో మహి ళలపై జరుగు తోన్న అఘాయిత్యాలు, నేరాలు చూస్తుంటే.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందని పిస్తోంది. మహి ళలపై జరుగుతోన్న నేరాలపై కేంద్ర ప్రభుత్వం కఠిన వైఖరిని అవలంబిస్తోంది. ఆ దిశగా కొన్ని రాష్ట్రాలు చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు. ఇటీవల కోల్‌కతాలో జరిగిన ఘటన అమానవీ యమైనది' అని మంత్రి పోస్టు పెట్టారు. అలాగే తిరువనంతపురంలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన రాజ్‌నాథ్.. మహిళల భద్రత అంశాన్ని ప్రస్తావించారు. అభివృద్ధిలో స్త్రీల భాగస్వా మ్యం తమ ప్రభుత్వ హయాంలో భారీగా పెరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా భేటీ బచావో-భేటీ పఢావో కార్యక్రమం గురించి ప్రస్తావించారు. తమ ప్రభుత్వం తీసుకున్న చొరవ వల్ల హరియాణా వంటి రాష్ట్రాల్లో లింగనిష్పత్తిలో మెరుగుదల కనిపించిందని చెప్పారు.

# బైపాస్, రహదారుల నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలి

## సీ.ఆర్.డీ.ఏ కమిషనర్ కాటమనేని, ఎన్ హెచ్ ఏ ఐ పీ.డీ తో పెమ్మసాని



**గుంటూరు ,ఆగస్టు 30 ( ఆంధ్రపత్రిక):** 'కాజా – గొల్లపూడి, చిలకలూరిపేట బైపాస్ నిర్మాణాలు త్వరగా పూర్తి కావాలి. పెదకాకాని వద్ద గుంటూరు ప్రవేశ మార్గం టెండర్ల పని పూర్తి చేయాలి.' అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. సి ఆర్ డి ఏ కమిషనర్ కాటమనేని భాస్కర్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఎన్.హెచ్. ఏ. ఐ గుంటూరు పి.డి పార్వతీశం గుంటూరులోని స్థానిక ఎంపీ కార్యాలయంలో శనివారం విడివిడిగా కలిశారు. ఈ సందర్భంగా పెదకాకాని నుంచి గుంటూరు లోకి ప్రవేశించే మార్గం ఏర్పాటు చేయడం పైన నేషనల్ హైవే అధి కారులతో పెమ్మసాని మాట్లాడారు. గుంటూరులోకి రాకపోకలు సాగించే విధంగా ఆ మార్గాన్ని సుగమం చేయాలని, త్వరలోనే టెండర్లు పూర్తిచేయాలని ఆదేశాలు ఇచ్చారు. అలాగే గుంటూరు పరిసరాల్లో అభివృద్ధి పరుగులు పెట్టాలని, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో గతంలో ప్రారంభమైన, ప్రారంభం కాకుండా ఆగిన పలు నిర్మాణాలన్ని త్వరలో పూర్తి కావాలని పెమ్మ సాని వివరించారు. రాజధాని ప్రాంతాల్లో కేంద్ర ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల నిర్మాణాలు జరుగుతూన్నాయి. వందలాది వాహనాలు నిత్యం రాకపోకలు సాగించే ఈ తరుణంలో ప్రస్తుతం కరకట్ట మార్గం ఒకటే అందుబాటులో ఉంది. ఈ క్రమంలో భవిష్యత్తు రద్దీ దృష్ట్యా రాజధాని ప్రాంతాల్లో రాకపోకలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ రహదారుల నిర్మాణంపై పెమ్మసాని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రహదారుల నిర్మాణం పై కేంద్ర ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటేనే పనులు వేగవం తం అవుతాయని ఈ సందర్భంగా సిఆర్డిఏ కమిషనర్ తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సపోర్ట్ అవసరమైనా తాను సహకరిస్తానని పెమ్మసాని ఈ సందర్భంగా తెలిపారు.

# ప్రతీ వారం కమిటీ రివ్యూ జరగాలి

### బయటి వ్యక్తుల వాహనాలను నియంత్రించండి పేషెంట్ తోపాటు ఒకరు లేదా ఇద్దరే ఉండాలి

### హాస్పిటల్ అడ్వైజరీ కమిటీతో రివ్యూ సమావేశంలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని



**గుంటూరు ,ఆగస్టు 30 ( ఆంధ్రపత్రిక):** గుంటూరు ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కోసం ప్రతి వారం హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ సమావేశం నిర్వహించి పురోగతిపై నివేదిక సిద్ధం చేయాలి. ప్రభుత్వాస్పత్రిలోకి బయట వ్యక్తుల వాహనాలను అనుమతించవద్దు. తద్వారా ఆస్పత్రిలో ట్రాఫిక్ సమస్యను కొంత మేర నియంత్రించవచ్చు.' అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులోని ఎంపీ కార్యాలయంలో హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ హెచ్ఏసీ తో ఆయన రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్ర శేఖర్ మాట్లాడుతూ గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఇన్ఫెక్షన్ రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దీని కోసం పేషెంట్ తోపాటు ఒకరు, ఎమర్జెన్సీ అయితే ఇద్దరిని మాత్రమే అనుమతిస్తే ఇన్ఫెక్షన్స్ ను నియంత్రించే అవకాశం ఉంటుందని చెప్పారు. నర్సింగ్ కాలేజీలోని విద్యార్థులను జీజీహెచ్ లో వలంటీర్లుగా తీసుకొని, వారి సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో దళారులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఏ సమయంలోనైనా రోగులకు మెరుగైన సేవలు అందించాలని, వైద్య సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు.

# ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడదాం

## తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు ,ఆగస్టు 30 ( ఆంధ్రపత్రిక):** పల్లెలు పట్టణాలు బాగుండాలంటే ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి పర్యావరణాన్ని కాపాడదామని ఎమ్మెల్యే నసీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం నల్లచెరువు వాకింగ్ ట్రాక్ లో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మొహమ్మద్ నసీర్ పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఒక ఉద్యమ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలని మీరు నాటిన ఆ ఒక్క మొక్కే మీ భావితరాల భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని సూచించారు. నేడు పట్టణాలలో చెట్లను కొట్టేసి భవనాలు నిర్మిస్తున్నారని చెట్లు తగ్గిపోవడంతో కాలుష్యం పెరిగిపోతుందని కాలుష్యాన్ని నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టుపక్కల ఒక చెట్టు నాటి కాలుష్యాన్ని అరికట్టి ప్రకృతిని కాపాడుదామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమం లో ప్రతి ఒక్కరం భాగస్వాములై మొక్కలు పర్యావరణాన్ని కాపాడుదామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వేముల జ్యోతి,మాజీ కార్పొరేటర్ మాలకొండయ్య,వేముల శీను, ఆంజనేయ ప్రసాద్, చౌదరి శ్రీను,మల్లంపూడి శ్రీనివాస్, వంగర ఏడుకొండలు, మల్లికార్జున్, వేమారెడ్డి,ఈ ఈ కోటేశ్వరరావు, తదితర అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రక్షణ కవచంగా పార్టీ ఫిరాయింపులు

## జన చైతన్య వేదిక



**గుంటూరు ,ఆగస్టు 30 ( ఆంధ్ర పత్రిక):** గతంలో భూకబ్జాలు, ఇసుక, మట్టి, మైనింగ్ దోపిడీలతో అరాచక పాలన చేసి ప్రత్యర్థు లనువిపరీతంగా వేధించిన కొందరు రాజకీయ నేతలకు ఆత్మరక్షణ కోసం రక్షణ కవచాలుగా పార్టీ ఫిరాయింపులు ఉపయోగపడ తాయని అధికార పార్టీల వైపు పాయనించడానికి సిద్ధమవుతున్నారని జనచైతన్య వేదికరాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అధికార పార్టీలుఈ పరిస్థితులను గమనించి నిజాయితీ పరులైన, జనం కోసం కష్టపడిన వారిని మాత్రమే అధికార పార్టీలోకి తీసుకోవాలని కోరారు.ఓటర్లు తిరస్కరించిన వారిని అనేక తప్పులు చేసిన వారిని అధికార పార్టీలోకి ఆహ్వానిస్తే ప్రజాస్వామ్య ప్రక్రియను, ఓటర్ల తీర్పును అపహాస్యం చేసినట్లవు తుందన్నారు. ఎన్నో దుర్మార్గాలను చేసిన వారిని ప్రజలు తిరస్కరిస్తే దొడ్డి దారినమరళా ప్రభుత్వ కార్యక్రమాలలో భాగస్వాములై వారు చేసిన తప్పులకు రక్షణ కవచాలుగా ఫిరాయింపులను ఉపయోగించు కుంటారని ఇలాంటి అవకాశం కల్పించరాదని కోరారు. ఎర్రచం దనం స్మగ్లర్లు, మైనింగ్ మాఫియా, అప్రజాస్వామ్యంకంగా పనిచేసిన వారు వారు ఎదుర్కొనబోయే శిక్షల నుండి రక్షించుకోవడం కోసం మరళా భవిష్యత్తులో మరిన్ని ఘోరాలు చేయడానికి మార్గాలు వెతుక్కుంటున్నారని వివరించారు.

# వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి



**గుంటూరు ,ఆగస్టు 30 ( ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్యము ప్రతిష్ఠాత్మకంగా వన మహోత్స వం కార్యక్రమం చేపట్టిందని, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రజలందరూ భాగస్వాములు అయ్యి మొక్కలు నాటాలని, ఈ ప్రకృతిలో మానవుడి ప్రథమ లక్ష్యం పర్యావరణం పరిరక్షణ అని, ఖాళీ స్థలాల్లో వీరివిగ మొక్కలు పెంచి చెట్లను పరిక్షించుకుందాం అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. శుక్రవారం ఏపీ వన మహోత్సవాన్ని పురస్కరించుకొని గుంటూరు 29వ డివిజన్ ఏటి అగ్రహారం, శ్రీరామ్ నగర్ లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మొక్కలు నాటారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తుందని, ఈ ఏడాది ప్రతి ఇంటిని, ప్రతి ఊరును పచ్చదనంతో ఉండేలా ప్రజలందరూ ఒక్కొక్కరు ఒక మొక్క నాటాలనీ, మనం నాటే ప్రతి మొక్క రేపటి తరాలను మనమిచ్చే విలువైన కానుకగా రాష్ట్రమంతటా వన మహోత్సవంలో ప్రతి ఒక్కరు భాగస్వాములయ్యి, పర్యావరణాన్ని కాపాడుదాం అని గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ టీడీపీ అధ్యక్షుడు సుభాని, పలుపులేటి నరసింహారావు, కురంగి శ్రీను, అమృతరావు,రామ్ ప్రసాద్,మల్లె ఈశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుభాషా కథానాయకుడు గిడుగు రామమూర్తి వాడ్రేవు సుందరరావు



**గుంటూరు ,ఆగస్టు 30 ( ఆంధ్రపత్రిక):** గిడుగు రామమూర్తి చూపిన బాటలోనే విశ్వవిద్యాలయాలు తెలుగు వ్యవహారిక భాషను అమోదించాయని, గిడుగు చూపిన బాటలోనే కావ్యలు, పద్యాలు, నాటకాలు ఆశేషమైన నవలలు రూపాంతరం చెందాయని, గిడుగు వెంకట రామమూర్తి తెలుగు బాషా కథానయకుడని ప్రముఖ రచయిత వాడ్రేవు సుందరావు అన్నారు. తెలుగు వాడుక భాష పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి 162వ జయంతి పురస్కరించుకుని అమరావతి సాంస్కృతిక చైతన్య వేదిక మరియు వివిఐటి సంయుక్త నిర్వహణలో తెలుగు భాషాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు విశిష్ట అతిధిగా ప్రముఖ రచయిత, నటుడు, విమర్శకుడు వాడ్రేవు సుందరరావు, ముఖ్య అతిధిగా వివిఐటి ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, సంస్కృతి గుంటూరు వ్యవస్థాపకులు సర్రాజు బాలచందర్, ఆత్మీయ అతిధిగా అమరావతి సాంస్కృతిక చైతన్య వేదిక గౌరవ అధ్యక్షులు పిడికిటి మల్లిఖార్జునరావు, ప్రజాగాయకుడు పి.వి రమణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వాడరేవు సుందరరావు మాట్లడుతూ ప్రపంచభాషగా అర్హతగల భాష తెలుగుభాష అని ఏదైన ఒక భాష సర్వ లక్షణ సంపూర్ణమైన భాషగా చెప్పవలసి వస్తే అది తెలుగు భాష మాత్రమే అని ఆయన అన్నారు. అమరావతి సాంస్కృతిక చైతన్య వేదిక గౌరవ అధ్యక్షులు పిడికిటి మల్లిఖార్జునరావు మాట్లడుతూ తెలుగు సాహిత్యాన్ని సరళీకరించి, తెలుగు తీయదనాన్ని సామాన్యులకు చేరువ చేసేందుకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. వివిఐటి ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లడుతూ విద్యార్థులు తెలుగు పుస్తకాలను చదవాలనీ, తెలుగు భాష మనసును హత్తుకుంటుందని తెలిపారు.

# సంతమాగులూరులో వనం- మనం



**సంతమాగులూరు, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద వనం- మనం కార్యక్రమం శుక్రవారం ఎంపీడీవో శివరామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపీపీ ఎలమంద ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలను ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు వనం మనం కార్యక్రమం జరపడం చాలా సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలి, మొక్కలను పెంచడం వల్ల పర్యావరణాన్ని కాపాడుకోవచ్చు. మొక్కలను పెంచే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక గ్రామ నాయకులు, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు గురు యాదవ్, సర్పంచ్ విజయబాబు మరియు అధికారులు పాల్గొన్నారు.

# అభ్యుదయ, వామపక్ష భావాల ఉద్యమ నేత ఎన్వి నరసింహారావు

## శాసనమండలి సభ్యులు కే ఎస్ లక్ష్మణరావు.



**గుంటూరు ,ఆగస్టు 30 ( ఆంధ్రపత్రిక):** అధ్యాపక ఉద్యమనేతగా, పౌర హక్కుల సంఘం, నిజమైన వామపక్ష భావజాలాలతో పౌరస హక్కుల సంఘం నేతగా కడదాకా జీవించిన ఎన్వి నరసింహారావు వర్తమాన, భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయమని శాసనమండలి సభ్యులు కేఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. జిల్లా చరిత్ర కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యంలో పౌర సమాజం వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్వి నరసింహారావు సంస్మరణ సభ స్థానిక బ్రాడీపేట మాజేటి గురవయ్య విద్యా సంస్థల సమావేశ మందిరంలో నిర్వహించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ తాను నమ్మిన ఆశయాల సాధన కోసం జీవితకాలం కృషిచేసిన మహనీయుడని నివాళులు అర్పించారు. చరిత్ర కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ సోమశేఖర రావు చరిత్ర కాంగ్రెస్ ఉద్యమ నిర్మాణంలో దశాబ్దాలుగా నరసింహారావు క్రియాశీలకంగా వ్యవహరించారని కొనియాడారు. కార్యక్రమానికి జిల్లా చరిత్ర కాంగ్రెస్ అధ్యక్షులు ప్రొఫెసర్ ఎన్ శామ్యూల్ అధ్యక్షత వహించగా కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వై.ఎస్.సి బోస్, కార్యదర్శి డాక్టర్ మంచాల బోసు బాబు, సి ఎస్ ఆర్ ప్రసాద్, వి లక్ష్మణ రెడ్డి, సీనియర్ న్యాయవాది చెరుకూరి సత్యనారాయణ, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, కుటుంబ సభ్యులు లక్ష్మి, జ్యోతిర్మయి, సుధామయి నరసింహారావు అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# చెట్లు నరకటాన్ని నేరంగా , పాపంగా పరిగణించాలి

### యువత గ్రీన్ హీరోలుగా మారి పచ్చదనాన్ని పెంచాలి- వనం - మనం కార్యక్రమంలో

### భాగంగా మొక్కలు నాటిన గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి



**గుంటూరు ,ఆగస్టు 30 ( ఆంధ్రపత్రిక):** చెట్లను అడవులను విచక్షణారహితంగా, బాధ్యతారాహిత్యంగా నరకటం వల్లే పర్యావరణంలో ప్రమాదకర మార్పులు చోటు చేసుకుంటున్నాయని, చెట్లు నరకటాన్ని నేరంగా, పాపంగా పరిగణించాలని జిలా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. పరిస్థితులు ఇలాగే కొనసాగితే భవిష్యత్ తరాలవారికి అనారోగ్య సమాజాన్ని అందించిన పాపం మనకు తగులుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వనం – మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీనివాసరావు తోటలోని అర్బన్ హెల్త్ సెంటర్ వద్ద మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ ఏ దేశానికైనా వెన్నుముక యువతేనని, అడవులు, చెట్ల నరికివేతతో పర్యవరణంలో ఏర్పడ్డ సమతుల్యతను కాపాడుకుందుకు యువత నడుం బిగించాలన్నారు. యువత గ్రీన్ హీరోలుగా మారి రాష్ట్రంలో పచ్చదనం పెంపుకై కృషి చేయాలని ఆయన కోరారు.

రాష్ట్రంలో 29 శాతం మాత్రమే ఉన్న పచ్చదనాన్ని 50 శాతం పెంచేందుకు విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు కృషి చేయాలన్నారు. నాటే చెట్లలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కోనో కార్పస్ వంటి ప్రకృతికి , నేలకూ, మనిషి ఆరోగ్యానికి హాని చేసేవాటిని నాటొద్దన్నారు. ఉసిరి, తులసి, వేప, నేరేడు, రావి వంటి దేవతా వృక్షాలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. చెట్లు నాటడం తోనే తమ బాధ్యత అయిపోయిందని భావించకుండా వాటిని సంరక్షిస్తూ భావితరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందిద్దామని ఆళ్ళ హరి అభిలాషించారు. బండారు రవీంద్ర , సోమి ఉదయ్ కుమార్ , రామిశెట్టి ధరణి , చింతకాయల వెంకట సాయి వద్దె సుబ్బా రావు , రఫీ , నరసింహ , స్టూడియో బాలాజీ , హేమంత్ కుమార్ ,చలువాది బాలస్వామి , సాయి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై అవగాహన కలిగి వుండాలి



**బాపట్ల ,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** విద్యార్థులు ప్రభుత్వ పథకాల పై అవగాహన కలిగి ఉండాలని జాతీయ కార్మిక విద్యాభివృద్ధి సమస్త ప్రాంతీయ సంచాలకులు అర్.రవి శంకర్ అన్నారు.భారత ప్రభుత్వ కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ నందలి విభాగమైన దత్తోపత్ ఠేంగడి జాతీయ కార్మిక విద్యాభివృద్ధి సంస్థ– విజయవాడ ప్రాంతీయ కార్యాలయం సౌజన్యంతో, ఇంటిగ్రేటెడ్ పీపుల్స్ డెవలప్మెంట్ సొసైటీ, చీరాల ఆధ్వర్యంలో ఈపూరుపాలెం ఐటిఐ కళాశాల నందు నిర్వహించిన ప్రభుత్వ పథకాల అవగాహన నమోదు ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు. నేషనల్ కెరీర్ సర్వీసెస్ పోర్టల్ నందు విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకొనుట ద్వారా లబ్ధి పొందవచ్చునని తెలిపారు. నేషనల్ కెరీర్ సర్వీసెస్ అనేది భారత ప్రభుత్వ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి అని ,కావున విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకోవడం ద్వారా లబ్ధి పొందవచ్చునని తెలియజేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల పై అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఇంటిగ్రేటెడ్ పీపుల్స్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షుడు యస్.డి.మతీన్ అధ్యక్షత వహించగా యస్.కె.బి. యన్.యమ్.ఐటిఐ ప్రిన్సిపాల్ యస్.ఎ.సత్తార్ , ఇంఛార్జి కే.వి.పి. శేషయ్య విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# వనమహోత్సవంలో ప్రజలు భాగస్వామ్యాలు కావాలి

## కమిషనర్ ఎం సత్యనారాయణ



**అద్దంకి,ఆగస్టు 30 ( ఆంధ్రపత్రిక):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని దర్శి రోడ్ డివైడర్ నందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మొక్కలను నాటినారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఎం సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవములో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలని కోరినారు చెట్టును పెంచితే మనకు మనుగడ ఉంటుందని లేని యెడల భవిష్యత్తులో అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వృక్షము మనకు ఎన్నో రకాలుగా ఉపయోగపడు తుందని చెడు వాయువుని పీల్చి మనకు ప్రాణవా యువు ఆక్సిజన్ అందిస్తుందని ఎదిగేకొద్దీ ఒదిగి ఉండమని కూడా చెట్టు మనకు నేర్పుతుందని తెలి పారు చెట్లుని మనము రక్షిస్తే మనల్ని చెట్లు రక్షిస్తా యని పర్యావరణంలో మొక్కలు ఎంతో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.

మున్సిపల్ ఏఈ మరియదాసు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్క లు నాటే అభిరుచిని ఏర్పరుచుకోవాలని అవసరం ఉన్నా లేకున్నా అభివృద్ధి పేరిట వృక్ష సంపద తరిగిపోతుందని ఈ లోటును కేవలం మొక్కల నాటడం ద్వారానే భర్తీ చేయుటకు వీలుందని పర్యావరణాన్ని పరిరక్షించడానికి ప్రతి ఒక్కరు విధిగా ఒక మొక్క అయినా నాటాలి అన్నారు నేటి సమాజంలో మొక్కలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని ఎందుకంటే రాబోయే రోజుల్లో చెట్టు కింద ఉండాలి అన్నా అద్దె కట్టే పరిస్థితులు ఏర్పడతాయి అన్నారు స్వచ్ఛమైన గాలిని ప్రకృతిలో మనకు మొక్కలు అందిస్తాయి అని తెలిపారు ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 15వ తేది నంద్యాలలో ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం

**గుంటూరు ,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ యొక్క సర్వసభ్య సమావేశం 15.09.2024 ఆదివారం ఉదయం 11 గంటలకు నంద్యాలలో జరుగును. ఈ సమావేశము లో రాష్ట్రంలోని అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొని ఎరువులు, పురుగుమందులు మరియు విత్తన వ్యాపారంలో ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించ బడును. ముఖ్యంగా డిఏపి మరియు యూరియా కొరత కంపెనీ వారు పెడుతున్న లింకు ప్రోడక్ట్ మరియు అధిక రవాణా ఖర్చుల వలన ఎదుర్కొనుచున్న ఇబ్బందులు మరియు అసోసియేషన్ బైలాలో మార్పులు గురించి చర్చించి నిర్ణయాలు తీసుకొనబడును అని అధ్యక్షులు వజ్రాల వెంకట నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# వన మహోత్సవ సందర్భంగా మొక్కలు నాటిన జడ్పిటిసి, ఎంపీపీ అధికారులు



**కొరిశపాడు, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతి గ్రామంలోనూ ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోనూ మొక్కలు నాటే కార్యక్రమం మొదలుపెట్టామని ఎంపీడీవో సురేష్ బాబు తెలిపారు. శుక్రవారం కొరిశపాడు ఎంపీడీవో కార్యాలయంలో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి తుళ్ళూరి వెంకటరమణ ఎంపీపీ సాదినేని ప్రసన్నకుమారి హాజరయ్యారు. ఈ కార్యక్రమం లో కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు.

కార్యక్రమం ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా ప్రతి గ్రామంలోనూ అవెన్యూ ప్లాంటేషన్ నర్సరీ నుండి ఇండెంట్ ప్రకారం మొక్కలు తెప్పించి ప్రజా ప్రతినిధుల సహకారంతో . స్కూల్స్ ప్రభుత్వ కార్యాలయాల వద్ద వర్షాలు తగ్గిన తర్వాత ఇరివిగా మొక్కలు నాటడం జరుగు తుందని సురేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎంపీపీ అధికారులు పాల్గొన్నారు.

# బిజెపిని మరింతగా బలోపేతం చేస్తాం

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి




**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 30, (ఆంధ్రపత్రిక):** బిజెపిని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఒబిసి మోర్చా ఆధ్వర్యంలో భవానిపురం ఎన్డీయే కార్యాలయంలో శుక్రవారం బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పురందేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశంలోని పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమ కోసం బిజెపి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక సభలు సమావేశాలను విస్తృతంగా నిర్వహించి పార్టీని బలోపేతం చేయాలన్నారు. సెప్టెంబర్ ఒకటో తారీఖున భాజపా సభ్యత్వాలన్నీ రద్దు అవుతాయని, సెప్టెంబర్ 2న ప్రధాని మోడీ బిజెపి సభ్యత్వాన్ని తీసుకొని కార్యక్రమాన్ని మొదలు పెడతారని తెలియజేశారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రంగుల శ్రీనివాస్ గోపి మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం ఎలాంటి అవినీతి మరకలేకుండా ప్రజాహితంగా తమ పార్టీ పనిచేస్తుందన్నారు. 18 కోట్ల సభ్యత్వాలను నమోదు చేసి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించిందని తెలియజేశారు. కార్యక్రమంలో బిజెపి ఏపీ ఇంచార్జ్ జాతీయ కార్యవర్గ సభ్యులు కొసరాజు, ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, దయాకర్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్,నాయకులు శ్రీనివాస్, మైనార్టీ మోర్చా షేక్ బాజీ, ఓబీసీ మోర్చా మహిళా వైస్ ప్రెసిడెంట్ పద్మావతి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాసేవాతత్పరుడు పవన్‌కల్యాణ్

## జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 30, (ఆంధ్రపత్రిక):** ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన సేవా తత్పరుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని జనసేన సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్ కొనియాడారు. శుక్రవారం పవన్ కళ్యాణ్ జన్మదిన సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్యాధరపురం ప్రాంతంలో నీ ఎస్ కన్వెన్షన్ సెంటర్లో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని బాడిత శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే సితార సెంటర్ వద్ద డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలను నాటారు . ఈ సందర్భంగా బాడిత శంకర్ మాట్లాడుతూ ప్రజలకు చేతనై నంత సేవ చేయాలనే లక్ష్యంతో పవన్ కళ్యాణ్ రాజకీయ రంగం లోకి వచ్చారని చెప్పారు.

పేద ప్రజల కోసం తన సొంత డబ్బును కూడా ఆయన ఖర్చు చేస్తూ వస్తున్నారని కొనియా డారు. పవన్ కళ్యాణ్ తమ దిక్సూచి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన విజయవాడ ప్రధాన కార్యదర్శి లింగం శివప్రసాద్ మాట్లాడుతూ సుపరిపాలనే ధ్యేయంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిపాలన చేస్తున్నారని కొనియాడారు.

రాష్ట్ర ప్రజలంతా పవన్ కళ్యాణ్ నాయకత్వం పట్ల ఎంతో ఆదరాభిమానాలు కనబరుస్తున్నారని ఆయన అన్నారు.

ఈ కార్యక్ర మంలో జనసేన నాయకులు మర్రి శివకృష్ణ, సిరిపురం జోషి కిరణ్, మంగం రాం బాబు ,పిడుగు రమణ, మంతాపురం రాజేష్, అనిల్ కుమార్ , పి. జగదీష్ , పి. సతీష్, కోలాటం శ్రీను పాల్గొన్నారు.

# రాజ్యాంగబద్ధంగా పాలకులు పరిపాలించాలి

## గాంధీజీ సురాజ్యం కోసం కళ్లకు గంతలతో గాంధీనాగరాజన్ నిరాహారదీక్ష



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 30, (ఆంధ్రపత్రిక):** రాజకీయ కక్షలకు అతీతంగా పాలకులు రాజ్యాంగబద్ధంగా పరిపాలన చేయాలని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు గాంధీ నాగరాజన్ కోరారు. శుక్రవారం ఊర్మిళా నగర్ లోని గాంధీ ట్రస్ట్ కార్యాలయంలో ఆయన కళ్ళకు గంతలతో నిరాహార దీక్ష చేశారు. ఈ సందర్భంగా గాంధీ నాగరాజన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీని గాడ్సే హత్య చేసిన జనవరి 30వ తేదీని జ్ఞాపకం చేస్తూ ప్రతినెలా 30వ తేదిన తాను కళ్ళకు గంతలతో నిరసన తెలియజేస్తూ వస్తున్నానని చెప్పారు. గాంధీజీ ఆశించిన సురాజ్యం దిశగా పాలకులు పరిపాలన చేయాలని కోరారు. నేటి పాలకులు ప్రతిపక్ష పార్టీలను ఇబ్బంది పెట్టేలా చూడడం సరికాదని, రాజ్యాంగ బద్ధంగా చట్టబద్ధంగా ప్రజాస్వామ్యయుతంగా పరి పాలన చేయాలనీ చెప్పారు. అధికారాన్ని కక్ష సాధింపులకు వాడే విధానాన్ని ప్రభుత్వాలు విడనాడాలని గాంధీ నాగరాజన్ విజ్ఞప్తి చేశారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఏ కొండూరు తదితర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాది గ్రస్తులు ఎక్కువగా ఉండటం ఆందోళనకరమని, కిడ్నీ వ్యాధి సమస్యలకు తగిన పరిష్కారం చూపించాలని ప్రభుత్వాన్ని కోరా రు. వీధికొక్క గాంధీ తయారైతేనే గాని భారతదేశం మళ్ళీ ప్రజాస్వామ్య యుతంగా తయారు కాగలదని అభిప్రాయపడ్డారు . ఈ కార్యక్రమంలో ,ఆర్ఎన్.శివరంజని, బంగారు భారతి పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతోనే మానవజాతి మనుగడ

## 44వ డివిజన్ కార్పొరేటర్ రత్నకుమారి



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 30, (ఆంధ్రపత్రిక):** పచ్చని చెట్లతోనే మానవజాతి మనుగడ ముడిపడి ఉందని 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మిషన్ హరితాంధ్రప్రదేశ్‌లో భాగంగా వనం మనం కార్యక్రమాన్ని శుక్రవారం 44వ డివిజన్‌లోని మువ్వల వారి వీధిలో మొక్కలు నాటి కార్పొరేటర్ రత్నకుమారి ప్రారం భించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రత్నకుమారి మాట్లాడుతూ డివిజన్లోని ప్రతి ఇంటిలోనూ మొక్కల పెంపకాన్ని కొనసాగించాలని కార్పొరేటర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, విజయవాడ పశ్చిమ శాసన సభ్యులు వై. సుజనా చౌదరి మార్గదర్శకత్వంలో డివిజన్ అభివృద్ధి కి కృషి చేస్తున్నట్లు ఆమె వివరించారు.

ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు మైలవరపు దుర్గారావు మాట్లాడుతూ విజయ వాడ నగరాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న విజయవాడ ఎంపీ కేశి నేని శివనాద్, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే వై. సుజనా చౌద రి నాయకత్వంలో డివిజన్ అభివృద్ధికి తాము కృషి చేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ .వెంకటేశ్వరరావు , సచివాలయం సెక్రటరీలు కట్టా మారేశ్వర రావు, జీ. రమేష్, బి. అనిల్ కుమార్, శానిటరీ మేస్త్రీలు ధన రాజ్, కుసుమకుమారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవిద్యాంజలి హైస్కూల్‌లో ఘనంగా తెలుగుభాషా దినోత్సవం




**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 30, (ఆంధ్రపత్రిక):** తెలుగు భాషా దినోత్సవం వేడుకలు వన్‌టౌన్ వించిపేటలో గల శ్రీవిద్యాంజలి హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగు భాషా పితా మహులు గిడుగు రామమూర్తి పంతులు జన్మ దినోత్సవం పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ముఖ్య అతిథిగా కె. బి ఎన్. కళాశాల ఆంధ్రోపన్యాసకులు జె. వి.చలపతి రావు పాల్గొని పిల్లలను ఉద్దేశించి తెలుగు భాష ప్రాముఖ్యత గురించి వివరించారు. తెలుగు భాష అమ్మ భాష అని, తెలుగు నేర్చుకుంటే అన్ని భాషలు సులభంగా నేర్చుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా చలపతిరావుని విద్యాంజలి ప్రిన్సిపాల్ పుప్పాల శ్రీనివాసరావు ఘనంగా సత్కరించారు. అలాగే నాగమణి , ప్రసన్న కుమారి,ఉషారాణిలని ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయురాలు కె .జ్యోత్న నిర్వహించి తెలుగు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుధీర్ కుమార్ , ఓభా డివిజన్ ప్రెసిడెంట్ బాబురావు , షాలిని, ఖమర్ జహాన్ ,ప్రసన్న తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# న్యూజనరేషన్ యూనిటీ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 30, (ఆంధ్రపత్రిక):** న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రం నందు ఆత్మీయ చేయూత కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా డాక్టర్ సమరం, అతిధులుగా అన్నసంతర్పణ సేవా సమితి అధ్యక్షుడు గుండు దిలీప్ , జనసేన నాయకురాలు, హైకోర్టు అడ్వకేట్ రజిని, 1098 చైల్డ్ లైన్ అరవ రమేష్ , అడ్వ కేట్ రాధిక , అడ్వకేట్ జీవీ లక్ష్మీ విచ్చేసి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తు లకు, విద్యార్థులకు పౌష్టికాహారం అందించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇటువంటి కార్యక్రమం న్యూ జనరేషన్ సంస్థ అధ్యక్షుడు సాయి వినయ్ కుమార్ సంస్థ ద్వారా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇటువంటి వ్యక్తికి మరింత సహాయాలు అందించాలని ఎందరికో వారి జీవితాల్లో సుస్థిర వెలుగుల్ని నింపుతాడని ప్రశంసించారు.

# గణపవరంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు



**మైలవరం, ఆగస్టు 30: (ఆంధ్రపత్రిక):** మైలవరం మండలం చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న గణపవరం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సునీల్ ఆధ్వర్యంలో గణపవరం ఎం పి యు పి స్కూల్ నందు శుక్రవారం నేషనల్ ప్రోగ్రాం ఫర్ కంట్రోల్ ఆఫ్ బ్లైండ్నెస్ (ఎన్ పి సి బి) కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి తగిన చికిత్సను, కళ్ళజోళ్లను ఇవ్వడం జరిగినది. అదేవిధంగా అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు నేత్రదానంపై అవగాహన కల్పించి వివిధ కారణాలతో చూపు కోల్పోయిన వారికి నేత్రదానంతో దృష్టిని ప్రసాదించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఆప్తమాలజీ విభాగం, ఎమ్మెల్ హెచ్పి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో

# సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



**మైలవరం, ఆగస్టు 30: (ఆంధ్రపత్రిక):** ద్వారకాతిరుమల దేవస్థాన దత్తత దేవాలయమైన మైలవరంలోని శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానమునందు శ్రావణ శుక్రవారమును పురస్కరించుకొని చైర్మన్ ఎస్ వి సుధాకరరావు ఆధ్వర్యములో సామూహిక వరలక్ష్మీ వ్రతములు అత్యంత వైభవముగా జరిగినవి. 120 మంది మహిళలు ఈవ్రతములలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. అంతకుముందు మహిళలందరూ స్థానిక శివాలయము నుండి ఊరేగింపుగా వచ్చి పద్మావతి అమ్మవారికి సారె సమర్పించారు. అనంతరం వంశ పారంపర్య ధర్మకర్తలు నివృతరావు ఆధ్వర్యములో భక్తులందరికీ అన్నసంతర్పణ జరిగినది. ఈ కార్యక్రమములో శ్రీవారి సేవకులు, జాస్తి వెంకటేశ్వరరావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బంటుమిల్లిలో డెంగ్యూ జ్వరంతో యువకుడి మృతి



**బంటుమిల్లి ,ఆగస్టు 30: (ఆంధ్ర పత్రిక):** డెంగ్యూ జ్వరంతో యువకుడు మృతి చెందిన సంఘటన బంటుమిల్లిలో జరిగింది. బంటు మిల్లి గ్రామంలో బిఎన్ఆర్ కాలనీకి చెంది న లంకపల్లి శ్రీనివాస్ ( 26) జ్వరంతో రావడంతో బుధవారం రాత్రి పెడనలో ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేరాడు. గురువారం ఉదయం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమీప బంధువులు తెలిపారు.

# కిడ్నీ వ్యాధిగ్రస్తుల సమగ్ర సర్వే



**ఎ. కొండూరు,ఆగస్టు 30: (ఆంధ్రపత్రిక):** ఎ. కొండూరు మండలం రామచంద్రాపురం గ్రామంలో కిడ్నీ వ్యాధి గ్రస్తుల సమగ్ర సర్వే నిర్వహించినట్లు ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి. స్వాతి డాక్టర్ దివ్య శుక్రవారం తెలియజేసారు.

జిల్లా కలెక్టర్ జి సృజన ఆదేశాల మేరకు మండలం లోని అన్ని గ్రామాల్లో సర్వే నిర్వహించి రక్త నమూనాలు సేకరిస్తున్నట్లు వైద్యాధికారులు తెలియజేశారు .

ఇప్పటికే తండాల్లో సర్వే పూర్తి చేయడం జరిగిందని మిగిలిన గ్రామాల్లో సెప్టెంబర్ 5 వ తేదీ వరకు రక్త నమూనాలు సేకరిం చడం జరుగుతుందని శుక్రవారం రామచంద్రాపురం గ్రామంలో 32 మందికి రక్త నమూనాలు సేకరించడం జరిగిందని తెలియజేసారు ఈ కార్యక్రమంలో ఎం ఎల్.హెచ్. పి. దీప ఏఎన్ఎం అరుణ ఎంపీ హెచ్ ఏ సువర్ణరాజు మరియు ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1న ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు రన్ ఫర్ తిరువూరు



**తిరువూరు, ఆగస్టు 30(ఆంధ్రపత్రిక):** తిరువూరు అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తిరువూరు నియో జవర్గ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సెప్టెంబర్ 1వ తేదీన ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు అయ్యప్ప స్వామి గుడి నుండి అష్టలక్ష్మి గుడి వరకు జరిగే జరిగే రన్ ఫర్ తిరువూరు కార్యక్ర మాన్ని అధిక సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, యువకులు, వ్యాపారస్తులు, మరియు ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అడుగులో అడుగు వేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొలికపూడి టీం శుక్రవారం తెలియజేశారు.

# మహాకూటమి ఆధ్వర్యంలో మొక్కలు నాటిన నేతలు



**మైలవరం, ఆగస్టు 30: (ఆంధ్రపత్రిక):** వనం మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు మైలవరంలో కూటమినేతలు పలు ప్రాంతాలలో మొక్కలు నాటారు. ఇందులో భాగంగా మైలవరం ఎంఈఓ ఆఫీస్ నందు ఎంఈఓ ఎల్ బాలు, మైలవరం గవర్నమెంట్ ఆసుపత్రి చైర్మన్ చారుగుండ్ల ప్రసాద్, మహాకూటమి నేతలు మొక్కలు నాటడం జరిగినది. అనంతరం మైలవరం గర్ల్స్ హైస్కూల్ ప్రాంగణంలో ఎంఈఓ బాలు, గర్ల్స్ హై స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ బాబురావు, గవర్నమెంట్ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చారుగుండ్ల ప్రసాద్ మరియు మహాకూటమి నేతల ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# తిరువూరు పట్టణ ముస్లిం ప్రజలకు శుభవార్త



**తిరువూరు, ఆగస్టు 30 ( ఆంధ్రపత్రిక):** తిరువూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు అడుగుజాడల్లో భాగంగా.తిరువూరు పట్టణంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు చెంది,పెళ్లి కూడా చేయలేని స్థితిలో వున్న నిరు పేద చెల్లెమ్మల వివాహానికి ఎటువంటి ఫంక్షన్ హాల్ ఫీజు లేకుండా షాది ఖానా ఫంక్షన్ హాల్ ఉచితంగా మరియు వివాహానికి హాజరైన 200 మందికి భోజన సదు పాయం కూడా సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని తిరువూరు షాదీ ఖానా చైర్మెన్ మస్తాన్ ఖాన్ శుక్రవారం విలేకరులకు తెలియజేశారు.

# ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విద్యార్థుల వితరణ



**మైలవరం, ఆగస్టు 30: (ఆంధ్రపత్రిక):** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మైలవరంలోని గవర్నమెంట్ వికలాంగుల పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు కళాశాల ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విద్యార్థిని, విద్యార్థుల సహకారంతో పలకా, బల పం, పెన్ను, పుస్తకం మరియు స్నాక్స్ ను, అలాగే ప్రభుత్వ వైద్యశాల లో విష జ్వరాలతో బాధపడుతున్న పేషంట్‌లకు, చంటి పిల్లల తల్లులకు దుప్పట్లు, బ్రెడ్ మరియు ఫ్రూట్స్ ను అందచేశారు. వికలా ంగుల పాఠశాల మరియు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ కళాశాల వారికీ కృతజ్ఞతలు తెలియ చేసారు. ఈ సందర్భంగా కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.శివ హరిప్ర సాద్, మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలలో ముందుండాలని తెలిపారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు ఈ రోజు సహాయ సహకారాలు అందించిన కళాశాల ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ అండ్ డేటా సైన్స్ విద్యార్థిని, విద్యార్థులకు, విభాగాధిపతి డా.ఓ. రమాదేవిని, ఎన్ .ఎస్.ఎస్ ఇన్ ఛార్జ్ వి.చంద్రకుమార్ ని, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.శివ హరిప్రసాద్ ని అభినందించారు.

# మానవ మనుగడకు మొక్కే ఆధారం

## మనుబోలు శ్రీనివాసరావు



**ఎ. కొండూరు, ఆగస్టు30( ఆంధ్రపత్రిక):** రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా చేపట్టిన వనం మనం కార్యక్రమం శుక్రవారం చీమలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు గ్రామ పెద్దల సమక్షంలో విద్యార్థుల చేత వనం మనం ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేయించి దేశీయ వేప మొక్కలను పాఠశాల ఆవరణలో నాటడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన జనసేన పార్టీ తిరువూరు నియోజకవర్గ ఇం చార్జ్ మనుబోలు శ్రీనివాసరావు మాట్లాడుతూ మానవ మను గడకు మొక్కే ఆధారమని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనం మనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు జయప్రదం చేయాలని రాష్ట్రం లో 29% గా ఉన్న పచ్చదనాన్ని 50%గా పెంచే లక్ష్యంతో ప్రతి ఒక్క పౌరుడు దేశీయ మొక్క లైన రావి, వేప తెల్ల మద్ది, నేరేడు, గానుగ ,సీతాఫలం వంటి మొక్కలు నాటాలని, ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చిన నేపథ్యంలో శుక్రవారం చీమలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ప్రతి ఒక్క విద్యార్థి కూడా మొక్కలు నాటాలని నాటిన మొక్కలను సంరక్షించాలని మొక్క జీవితకాలంలో మనకి చాలా విలువైన టువంటి ఆక్సిజన్ ను అందిస్తున్నదని మానవాళి మనుగడకు మొక్కే ఆధారమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రథమ పౌరురాలు సర్పంచ్ శ్రీమతి మోర్ల లక్ష్మీ సాంబశివరావు, ఎస్ఎంసి చైర్మన్ షేక్ నాగుల్ మీరా, తెలుగుదేశం చీమలపాడు గ్రామపార్టీ అధ్యక్షులు బెజవాడ శంకర్, నాయకులు షేక్ ఆదం షరీఫ్,జనసేన గ్రామపార్టీ అధ్యక్షుడు వల్లారపు పూర్ణ, హరి, షేక్ ఖాదర్ బాబు, పంచాయతీ సెక్రెటరీ గోపికృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ జంపాని ఏసురత్నం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణ కుమార్, జయ రామ్ మాస్టారు, సిఆర్పి ప్రసాద్ మరియు కూటమి సభ్యులు, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణ సమతుల్యతను కాపాడుకుందాం





**ఆగిరిపల్లి , ఆగస్టు30( ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండలంలో వన మహోత్సవ కార్యక్రమం మహోత్సవం లాగా సాగింది. వన మహోత్సవ వేడుకల్లో భాగములో ఆగిరిపల్లి మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ లకు 200 మొక్కలు చొప్పున 25 గ్రామ పంచాయతీ లకు 5000 మొక్కలు పంపిణి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డి.సత్యనారాయణరాజు , మండల స్పెషల్ ఆఫీసర్ డి సత్య నారాయణ రాజు , మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి.శంకరరావు ,విస్తరణాధికారి సి.హెచ్. శేఖర్ , పంచాయతీ కార్యదర్సులు , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అన్ని గ్రామ పంచాయతీ ల నందు ప్రజా ప్రతినిధులు మరియు స్దానికుల సమక్షము లో గ్రామం లోని గృహ యజమానులకు మొక్కలు పంపిణీ చేయటమైనది. ఈ సందర్భంగా సత్యనారాయణ రాజు మాట్లాడుతూ చెట్లను నాటుదాం వాతావరణం సమతుల్యతను కాపాడుకుందాం అంటూ ఆగిరిపల్లి మండల రెవెన్యూ ఆఫీస్ ఆవరణలోను, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోను మొక్కలు నాటి అక్కడి వారితో ప్రతిజ్ఞ చేశారు. మండలంలోని పోతవరప్పాడు గ్రామంలోని ఎలిజిబెత్ చిల్డ్రన్స్ హోమ్ లో ను మరియు రహదారి వెంట మొక్కలు నాటి చిల్డ్రన్స్ హోమ్ డైరెక్టర్ కోలేటి పాల్ రమేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, అంగన్వాడీలు ఆరోగ్య కార్యకర్తలు విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు, ఈదర గ్రామంలో. అయ్యంకి సురేష్ బాబు ఆధ్వర్యంలో మొక్కలు నాటి ప్రతిజ్ఞ చేశారు. తోటపల్లి సర్పంచి ఆరేపల్లి పద్మ ఆధ్వర్యంలో అంగన్వాడి స్కూల్ ఆవరణలో, గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలు నాటి స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు , పంచాయతీ సిబ్బంది కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఆగిరిపల్లి మండల లోని ఒట్టిగుడిపాడు గ్రామంలో శాంతినగర్ పాఠశాల యందు మండల విద్యాధికారులు సర్వేశ్వరరావు, ఆనంద్ కుమార్ లు స్కూలును తనిఖీ చేసి, మొక్కలు నాటి, విద్యార్థులు ఉపాధ్యాయుల తో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోను, ఎంపీయుపి పాఠశాలలోనూ వనమహోత్సవం జరిగిందని తెలిపారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో వైభవంగా వరలక్ష్మీ వ్రత వేడుకలు



**గుంటూరు ఆగస్టు 30 ( ఆంధ్రపత్రిక):** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రత పూజా మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన్ యూనివర్సిటీ సిబ్బంది, పలువురు విద్యార్థులు సామూహిక వ్రత పూజలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ వ్రతమంటే నియమబద్ధమైన నడవడిక, క్రమశిక్షణతో కూడిన ఆచరణ, వ్యక్తిగత, వృత్తిగత జీవితాల్లో ప్రాముఖ్యాన్ని తెలియజెప్పడమే వ్రతం ఆంతర్యమన్నారు. వరం అంటే శ్రేష్ఠతని, మనకు దక్కేది ఏదైనా అత్యుత్తమైనదిగా ఉండాలని కోరుకుంటామన్నారు. అలాగే జీవితంలో ఏ బాధ్యతల్ని స్వీకరించినా ఉత్తమంగా నిర్వర్తించాలన్నారు. శ్రద్ధ, ఆసక్తులతో చేస్తేనే సత్ఫలితాలు వస్తాయన్నారు. కాబట్టి చదువైనా, ఇతర పనులైనా మనసుపెట్టి పూర్తి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఆహ్లాదా నికి, ఉత్సాహానికి, ప్రసన్నతకు, చిరునవ్వుకు అమ్మవారు ప్రతీక అని తెలియజేసారు. ప్రసన్నంగా, కారుణ్యంతో సౌమ్యలక్ష్మిగా కనిపించే ఆ తల్లే ఆగ్రహిస్తే వీరలక్ష్మిగా మారుతుందన్నారు. ఆశావహ దృక్పథంతో విజయం సాధిస్తే జయలక్ష్మిని, తలపెట్టిన కార్యానికి కావాల్సిన విజ్ఞానం, సమయస్ఫూర్తి, నిర్ణయ శక్తులను సంపాదించడం ద్వారా విద్యాలక్ష్మిని ఆరాధించవచ్చునన్నారు. మిగిలిన లక్ష్మీ పూజలకంటే వరలక్ష్మీ పూజ శ్రేష్టమని, విశేష ఫలితాలు దక్కుతాయని తెలిపారు. విదేశీయులు సైతం ప్రస్తుతం మన సంప్రదాయాలను ఆచరిస్తున్నారని తెలిపారు. మన పండుగలు, వాటిని జరుపుకునే తీరు చూసి ప్రపంచం అబ్బురపడుతోందన్నారు. ఎప్పటికీ మన సంస్కృతిని యువత మరిచిపోరాదనే ఉద్దేశంతో ఇలా అన్ని పండుగలను వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. తొలుత విఘ్నేశ్వర పూజ అనంతరం వరలక్ష్మీ వ్రతం కొనసాగింది. కళాశాల విద్యార్థినులు ప్రత్యేక పూజల్లో ఆసక్తిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య సతీమణి లావు నిర్మల, యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పండుగల ద్వారా సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ

## ప్రజ్ఞ విద్యాసంస్థల కరస్పాండెంట్ నాయుడు చక్ర నాగ్



**గుంటూరు : ఆగస్ట్ 30 ( ఆంధ్రపత్రిక ):** భారతదేశంలో పండుగల రూపంలో ప్రజలలో ఆరోగ్యం, ఐకమ త్యత, నాగరికత ఇమిడి ఉన్నాయని తద్వారా సంస్కృ తి సాంప్రదాయాలు అనాదిగా పరిఢవిల్లుతున్నాయని ప్రజ్ఞ విద్యాసంస్థల కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ పేర్కొన్నారు. స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ విద్యా సంస్థల్లో శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్భంగా పాఠశా లలో రంగురంగుల సాంప్రదాయ పట్టు పరికిణీలు, పావడాలు ధరించి విద్యార్థిని లు సందడి చేశారు.

సందర్భంగా కరస్పాండెంట్ చక్ర నాగ్ మాట్లాడుతూ శ్రావణమాసం సందర్భంగా ప్రతి ఇంట్లో నిష్టగా వరలక్ష్మి వ్రతాన్ని తప్పనిసరిగా కుటుంబ సమేతంగా జరుపుకుంటూ ధనలక్ష్మి కటాక్ష సిద్ధిని పొందుతారని తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వర రావు, ఉపాధ్యాయినీలు, తదితరులు పాల్గొన్నారు.

# యుపిఎస్ విధానానికి వ్యతిరేకంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన




**అద్దంకి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :**శుక్రవారం మండల తహసిల్దార్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన యుపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జగన్నాథం బాబురావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నటువంటి డివిజన్ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాల్లో భాగంగా అద్దంకి డివిజన్ కేంద్రంలో కూడా నిరసన తెలియజేయడం జరిగింది. ఉద్యోగులకు ఆమోదయోగంగా లేని యుపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునర్దించాలని సిపిఎస్ యుపిఎస్ జిపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునర్దించే వరకు యుటిఎఫ్ పోరాటం చేస్తుందని గత 20 సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే ఉన్నా రకరకాల ప్రభుత్వాలు నిమ్మకు నీరు ఎత్తినట్లుగా ఉంటూ ఉద్యోగులను మోసం చేస్తూ ఉన్నారు ఇకనైనా ఉద్యోగులకు న్యాయం చేసే విధంగా ఓ పి ఎస్ ను పునర్దించాలని డిమాండ్ చేశారు మండల అధ్యక్షులు రామారావు మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన కోరికలను పరిష్కరించాలని సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ ను పునర్దించాలని ఉద్యోగులకు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ప్రకారం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు అద్దంకి మండల ప్రధాన కార్యదర్శి బేతాళ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ పెన్షన్ అనేది ఉద్యోగ హక్కు అని 20,30 సంవత్సరాలు సర్వీస్ చేసి ప్రజలకు ఎన్నో కార్యక్రమాల్లో తోడుగా ఉంటున్నటువంటి ఉద్యోగులకు రిటైర్డ్ అయిన తర్వాత పెన్షన్ ఇవ్వటానికి ఈ ప్రభుత్వాలు అనేక రకాలైన సాకులు చెబుతూ పాత పెన్షన్ స్థానంలో అనేక రకాలైనటువంటి విధానాలను తీసుకొని రావడానికి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని ఎన్డీఏ ప్రభుత్వం తీసుకొని వచ్చినటువంటి ఈ యుపిఎస్ విధానాన్ని కూడా రద్దు చేయాలని 2004 నుంచి ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులు అనేక రకాలుగా పోరాటాలు చేస్తున్న కూడా ప్రభుత్వాలు సిపిఎస్ అని జిపిఎస్ అని యుపిఎస్ అని రకరకాలుగా మోసం చేస్తూ ఉండడాన్ని ఖండిస్తున్నాము ఇప్పటికైనా సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునర్దించాలని డిమాండ్ చేశారు నిరసన కార్యక్రమం అనంతరం మండల తాహసిల్దార్ కార్యాలయ ఆర్ఐ శంకర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ముండ్లమూరు మండల ప్రధాన కార్యదర్శి గోగుల కోటేశ్వరరావు మండల కోశాధికారి దామా రామాంజనేయులు మండలం యుటిఎఫ్ సీనియర్ కార్యకర్త సర్వేశ్వరరావు బి.వి రత్నం సాంబశివరావు జాషువా మస్తాన్ వలి వి వెంకటేశ్వర్లు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జీవన వ్యవస్థ చీడ పీడలు తెగుళ్లు ఉధృతి ఉనికిపై శిక్షణా కార్యక్రమం




**బాపట్ల ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** ఆత్మ సౌజన్యంతో బాపట్ల, చీరాల సబ్ డివిజన్ వ్యవసాయ సహాయకులకు మండల వ్యవసాయ అధికారులకు పంట జీవన వ్యవస్థ, చీడ పీడలు, తెగుళ్లు ఉధృతి ఉనికి పై శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.శిక్షణ కార్యక్రమం బాపట్ల రైస్ మిల్లర్స్ అసోసియేషన్ హాల్లో నిర్వహించడం జరిగింది.రైతులకు శిక్షణ మెరుగైన సలహా సేవలను అందించాలని లక్ష్యంతో పంట దశలు, తెగుళ్లు, వ్యాధులు గుర్తింపు పోషకాహార లోపాలతో కూడిన ప్రాథమిక వ్యవసాయ, ఉద్యాన పంటల సమగ్ర అభివృద్ధి చేయడం పై శిక్షణ అందించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మిషన్ లెర్నింగ్ టెక్నాలజీ ద్వారా లక్ష్యాన్ని సాధించడానికి క్రాప్ లైఫ్ సిస్టం అప్లికేషన్ అభివృద్ధి చేయబడింది. ఈ అప్లికేషన్ రాష్ట్రంలో సాగులో ఉన్న 16 ముఖ్యమైన వ్యవసాయ పంటలకు 20 రకాల పంటలు పంట జీవన వ్యవస్థ చీడ పీడలు తెగుళ్లు ఉధృతి ఉనికి యాప్ నాలుగు వేరు వేరు విభాగాల్లో పైన పేర్కొన్న రకాల పంటలను ఫోటో లు చేయడానికి ఫీల్డ్ ఫంక్షన్ గురించి వివరించారు. పంట పెరుగుదల దశలు, తెగుళ్ల వ్యాధులు, పోషకాహార లోపాలు క్రమబద్ధమైన పంటల్లోని తెగులు వ్యాధులపై నిగా ఉత్పత్తిని ప్రభావితం పంట జీవన వ్యవస్థ చీడ పీడలు తెగుళ్లు ఉధృతి ఉనికి తెగుళ్లు వ్యాధులను గుర్తించడం ట్రాక్ చేయడం నిర్వహించడం కోసం డేటా సేకరణ ద్వారా పంటలపై వాటి ప్రభావాన్ని నిర్వహించడానికి నియంత్రించడానికి తెగులు అంచనా ప్రతి పంటకు వృద్ధి దశలు తెగుళ్ల పేర్లు, వ్యాధి పేర్లు, పోషకాల పేర్లను ఎంచుకొని ఈ యాప్ ద్వారా సర్వైలెన్స్ చేయబడుతుంది. ఆత్మ జిల్లా రిసోర్స్ సెంటర్ సిబ్బంది శిక్షణ అందించారు . ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ విజయనిర్మల, బాపట్ల, చీరాల సబ్ డివిజన్ సంబంధించిన గ్రామ వ్యవసాయ సహాయకులు హాజరవడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి డాట్ సెంటర్ సైంటిస్ట్ ఉషా సెలైన్ వాటర్ సైంటిస్ట్ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్ పంపిణీ

## కార్యక్రమానికి మండల స్థాయి అధికారుల నియామకం

**అద్దంకి, ఆగస్టు30( ఆంధ్రపత్రిక):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం మండలంలో సచివాలయ సిబ్బంది ద్వారా అన్ని గ్రామాలలో ఆదివారం 100% పంపిణీ జరిగేటట్లు పర్యవేక్షణ అధికారులుగా మండల స్థాయి అధికారులను నియమించడం జరిగినది మండల తహసిల్దార్ జి శ్రీ చరణ్ ఎంపీడీవో దేవసేన కుమారి ఎంఈఓ గంగాధర్ రావు విస్తరణ అధికారి డి హనుమంతరావు ఎల్ వెంకటేశ్వర్లు అసిస్టెంట్ ఇంజనీర్ లను జిల్లా కలెక్టర్ నియమించడం జరిగినది.

# వరలక్ష్మి దేవికి విశేష పూజలు





**ప్రత్తిపాడు , ఆగస్టు 30 ( ఆంధ్రపత్రిక ):** ప్రత్తిపాడు కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండల కేంద్రంలోని తోట కాలనీ షిరిడి సాయి బాబా ఆలయంలో వేంచేసి ఉన్న లక్ష్మీదేవి అమ్మవారికి శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సామూహిక వరలక్ష్మి దేవికి విశేష పూజలు జరిపారు ఆలయ అర్చకులు చంద్రం బాబు మహిళలచే ముందుగా విగ్నేశ్వర పూజ జరిపించి లక్ష్మీదేవి అమ్మవారికి వ్రతాలు చేయించారు అనంతరం మహిళలు విష్ణు సహస్రనామం లలితా సహస్రనామం పారాయణ చేశారు శ్రీవల్లి జయమ్మ విజయలక్ష్మి ల సారధ్యంలో జరిగిన ఈ మహాలక్ష్మి అమ్మవారి పూజా కార్యక్రమంలో తోట కాలనీ ప్రత్తిపాడు గ్రామ మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు ఆలయ నిర్వాహకులు భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

# డెంగ్యూ పేషెంట్‌కి జిల్లా వైద్యాధికారి పరామర్శ



**విశాఖపట్నం, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి పి జగదీశ్వరరావు, మౌలాళి పంజా జంక్షన్ బురుజు పేట సచివాలయ పరిదిలో పట్టణ ఆరోగ్య కేంద్రమును సందర్శించి అక్కడ నమోదైన డెంగ్యూ బాదితురాలు అనూషను పరామర్శించారు. ఆమె మాట్లాడి వివరములు అడిగి స్టేబుల్ గా ఉందని తెలుసుకుని అక్కడ హెల్త్ సెక్రెటరి, ఆశా కార్యకర్త, మలేరియా సానిటేషన్ సిబ్బంది కి పలు సూచనలు చేసారు. అదేవిదంగా అక్కడ జరుగుతున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను, ఆక్టివ్ సర్వేలేన్స్ అఫ్ మలేరియా మరియు డెంగ్యూ, అడల్ట్ బి.సి.జి. వాక్సిన్, సెషన్ ప్లానింగ్, లబ్దిదారుల జాబితా తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేసారు. అరోగ్య సిబ్బంది అందరు ఎఫ్ ఆర్ఎస్ హజరు వేయాలని, లీవ్ రిజిస్టరు, మూవ్మెంట్ రిజిస్టర్ మెయింటైన్ చెయ్యాలని అదేశించారు. తదుపరి ఎనిమియా మీద ఏఎన్ఎంలు , ఆశా కార్యకర్తలు, సూపర్ వైజర్స్ ను లబ్దిదారులను గుర్తించి ప్రతీ గర్భిణీ స్త్రీకు ఐరన్ మాత్రలు అందచేయాలని తెలియచేసారు.ఈ సందర్శన లో డా.బి.ఉమావతి , పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు, నాగభూషణం, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కోరుకొండ ఫిలింనగర్‌లో వైద్య శిబిరం

## పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ ప్రజ్ఞ



**కోరుకొండ, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోరుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శుక్రవారం మూడు ప్రదేశాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించినట్లు వైద్యాధికారి డాక్టర్ ప్రజ్ఞ తెలియజేశారు. కోరుకొండ ఫిలింనగర్ లో, పశ్చిమగోనగూడెం కొత్తూరులో ఈశిబిరాలు నిర్వహించి జ్వర బాధితులకు వైద్య సేవలు అందించారు. ఈరోజు సుమారు 30 మంది వైద్య సేవలు పొందినట్లు డాక్టర్ తెలియజేశారు. గురువారం నరసాపురంలో నిర్వహించామని ఆమె వివరించారు. శనివారం వైద్య శిబిరం ఉంటుందని డాక్టర్ తెలియజేశారు. జ్వరం అనారోగ్య పరిస్థితిలు కలిగి ఉన్న ప్రజలు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కోరుకొండ పిహెచ్సి పరిధిలోని వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు 75 మందికి ఉచిత బస్సు పాసులు పంపిణీ

## విద్యార్థులు చదువులో రాణించాలి

## విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు



**గోకవరం, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** విద్యార్థులు చదువులో రాణించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు అన్నారు. రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శుక్రవారం స్థానిక దాసరి చిన్న ధర్మరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఫజిల్లాబాద్, తంటికొండ, వీరలంకపల్లి, రంపఎర్రంపాలెం, కొత్తపల్లి గ్రామాలకు చెందిన 75 మంది విద్యార్థులకు ఉచిత బస్సు పాసులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా రామసేన సభ్యులు ఇనకోటి బాపన్నదొర మాట్లాడుతూ, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేనా అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు గోకవరం గ్రామంలో పుట్టి పెరిగి ఇదే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్నారని తెలిపారు. సమాజ సేవ చేయాలనే ఆశయంతో విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అనే సంస్థ స్థాపించి ఆ సంస్థ ద్వారా అనేక ఆధ్యాత్మిక, ధార్మిక, సేవా కార్యక్రమాలు చేస్తున్నారని వెల్లడించారు. ఆయన చదువుకున్న రోజుల్లో సరైన రవాణా సౌకర్యం లేక పాఠశాలకు వెళ్లి చదువుకోవడం కోసం విద్యార్థులు అనేక ఆర్థిక ఇబ్బందులు పడే వారని, వాటిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులు ఎవరు కూడా అటువంటి ఇబ్బందులు పడకూడదనే సంకల్పంతో గోకవరంతో పాటు చుట్టుపక్కల గ్రామాల విద్యార్థులకు కూడా ఉచిత బస్సు పాసులు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, దేశాన్ని దిశా, దశ మార్చగలిగే శక్తి విద్యార్థులకు ఉందని నమ్మి వారికోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా తమ కష్టాన్ని గుర్తించి బస్సు పాస్ సౌకర్యం కలిపిస్తున్న రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావును పలువురు పాఠశాల విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. మరిన్ని సేవా కార్యక్రమాలు ఆయన నిర్వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, తామర్ల రాంబాబు, పాఠశాల ఉపాధ్యాయులు రెడ్డి, ఆర్ టి సి సిబ్బంది ఎమ్ ఎమ్ ఎస్ నారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తంటికొండ కొండపై సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

## దేవస్థానం ఉచితంగా రవిక లక్ష్మీదేవి ప్రతిమ పూజా సామాగ్రి





**గోకవరం, ఆగస్టు 30 (ఆంధ్ర పత్రిక) :** గోకవరం మండలం తంటికొండ గ్రామంలో స్వయంభుగా వేంచేసి ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో నాల్గవ శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతుల ఆశీస్సులతో తంటికొండ దేవస్థానం మాజీ చైర్మన్ బదిరెడ్డి అచ్చ న్నదొర సువర్ణ తులసి దంపతుల ఆధ్వర్యంలో ఉదయం శ్రీస్వామి వారికి అమ్మవారికి పంచామృత అభిషేకం నిర్వహించి, అమ్మవారికి విశేష కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 9 గంట లకు శ్రీస్వామివారి సన్నిధిలో 500 మంది మహిళలతో ఉచితంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. హాజరైన దేవస్థానం నుంచి జాకెట్టు ముక్కలు, రూపులు, పూజా ద్రవ్యాలు ఉచితంగా అందజేశారు. అనంతరం విశేష అన్నదాన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# నిండుకుండలా సాగర్ జలాశయం

## 26 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల



**నాగార్జునసాగర్,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక) :** నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు వరద కొనసాగుతున్నది. దీంతో సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టానికి చేరువయ్యింది. ఎగువ నుంచి 3,12,093 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. దీంతో అధికారులు వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు మొత్తం 26 క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని వదులుతున్నారు. సాగర్ పూర్తిస్థాయి నీటినిల్వ 312 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 309 టీఎంసీలు ఉన్నాయి. గరిష్ట నీటిమట్టం 590 అడుగులకుగాను 589.20 అడుగుల వద్ద నీటిమట్టం ఉన్నది. ప్రాజెక్టులోని 26 గేట్లలో ఎనిమిది గేట్లను పది అడుగుల మేర, మరో 18 గేట్లను 5 అడుగుల మేర ఎత్తివేశారు. దీంతో స్పిల్‌వే ద్వారా 2,63,168 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తుండగా, ఎడమ కాలవుకు 8280 క్యూసెక్కులు, కుడి కాలవుకు 9500 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. విద్యుదుత్పత్తి ద్వారా 28,785 క్యూసెక్కుల నీరు విడుదల.

# ‘వృక్షో రక్షిత రక్షితః”

పర్యావరణ పరిరక్షణకు ప్రాణవాయునందించే చెట్లను సంరక్షించుకుందాం

రాష్ట్రంలో వనమహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం

సెప్టెంబరు 2న నదుల పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి

మంత్రి కందుల దుర్గేష్...

కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం ఆగస్టు 30(ఆంధ్రపత్రిక):**పర్యావరణ పరిరక్షణకు, మానవుని మనుగడకు ప్రాణవాయువునందించే చెట్లను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆ దిశగా ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటి సంరక్షించాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ఆవరణలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి కందుల దుర్గేష్ పాల్గొన్నారు. తొలుత వనమహోత్సవ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంత్రి, కలెక్టరు, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ‘వృక్షో రక్షిత రక్షితః” అనే సంకల్ప దీక్షతో చెట్లను సంరక్షించడం వలన అవి మానవ మనుగడకు ప్రధానమైన ఆక్సిజన్ అందిస్తాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వన మహోత్సవం కార్యక్రమాన్ని ఒక పండుగ వాతావరణంలో రాష్ట్రంలో పెద్ద ఎత్తున నిర్వహించేందుకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వనమహోత్సవ కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లాలో వనమహోత్సవ కార్యక్రమాన్ని 60 రోజులు పాటు నిర్వహించుకునే విధంగా కార్యాచరణను సిద్ధం చేశామన్నారు. ఈ రోజుల్లో వీలున్న అన్ని ప్రదేశాలు మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామన్నారు. నాటిన ప్రతీ మొక్కల్ని బ్రతికించడానికి అవసరమైన ట్రీ గార్డ్, నీటి సౌకర్యం వంటి జాగ్రత్తలను తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో ఒక్క కొత్తగూడెంలో మాత్రమే 45 డిగ్రీల టెంపరేచర్ నమోదు చూసేవారమని, నేడు ఆ టెంపరేచర్ రాజమండ్రి వంటి ప్రాంతాల్లో కూడా మనం చూస్తున్నామన్నారు. దీనికి కారణం చెట్లు లేకపోవడమే అని మనం గుర్తించాలన్నారు. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, వనం మనంను మాటలు కాదు చేతల్లో చూపించాల్సి అవసరం ఉందన్నారు. ప్రభుత్వ విధానాలకు ప్రజల భాగస్వామ్యంతో ఏ కార్యక్రమం అయినా విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. నేడు మొక్కలు నరికివెయ్యడం పర్యావరణ సమతుల్యత దెబ్బతినడంకు ప్రధాన కారణం అన్నారు. మన బాధ్యతగా ఇంటికో మొక్క నాటడంలో అందరం సమిష్టిగా అడుగులు వేయడం ముఖ్యం అన్నారు. రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, వన మహోత్సవం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు. మొక్కలు నాటడం కాదు వాటిని పరిరక్షించడం ముఖ్యం అన్నారు. పవన్ కళ్యాణ్ పిలుపుతో ప్రతీ ఒక్కరూ మొక్కని నాటి అభిమానాన్ని చాటుకోవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అటవీ అధికారి బి. నాగరాజు, ఊరంతా వనం ఉంటే మనం ఆరోగ్యంగా ఉంటాం అనే ముఖ్యమంత్రి పిలుపు మేరకు నేడూ వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ ఏడాది 15 లక్షలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగిందన్నారు. 230 ఎకరాల్లో నగర వనం ఏర్పాటు చేశామని, ప్రతి ఒక్కరూ తప్పకుండా సందర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అటవీ శాఖ జిల్లా అధికారి బి నాగరాజు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ దాస్. కె.రామచంద్రరావు, ప్రజా ప్రతినిధులు బత్తుల వెంకట లక్ష్మీ, ఆర్డీఓ కే ఎల్ శివ జ్యోతి, ఐకాన్ రోటరీ క్లబ్ ప్రతినిధి తీగల రాజా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరికి రెండేసి మొక్కల ను అందచేసి వాటి పరిరక్షణ కోసం పిలుపునిచ్చారు.

## మానవాళికి ఉపయోగపడే మహాశక్తి మొక్క

నాటడమే కాదు.. అందరిపైనా సంరక్షించే బాధ్యత

భూపతిపాలెంలో ఘనంగా వనమహోత్సవం

మొక్కలు నాటిన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**గోకవరం, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**మానవాళికి ఎంతో ఉపయోగపడే మహాశక్తి మొక్క అని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటటమే కాకుండా వాటిని సంరక్షించుకోవలసిన బాధ్యత తీసుకోవాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పిలుపునిచ్చారు. గోకవరం మండలం భూపతిపాలెం గురుకుల పాఠశాల ఆవరణలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ గళ్ళా రామచంద్రరావు (రాము) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమానికి హాజరై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మొక్కలు నాటారు. ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమాన్ని గోకవరం మండలంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ నిర్వహించారు. ముందుగా విద్యార్థులతో, నాయకులతో వనమహోత్సవం ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం గురుకుల పాఠశాలలోని తరగతి గదులు, హాస్టల్, వంటశాలలు ఎమ్మెల్యే పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మంగా తీసుకుని హరితాంధ్రప్రదేశ్ స్థాపనే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. భూపతిపాలెం గురుకుల పాఠశాలలో 150 కొబ్బరి మొక్కలు, 50 రకాల వివిధ రకాల పండ్ల మొక్కలు నాటడం జరుగుతుందని దీనిపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకొని, బాధ్యత వహించి సంరక్షణకు కృషి చేయాలన్నారు. భూపతిపాలెం గురుకుల పాఠశాల రామరాజుపేట గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నందున అక్కడినుండి ఉపాధి హామీ కూలీలను కనీసం ఐదు నెలలపాటు మొక్కలు సంరక్షించేందుకు ఏపీవో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ప్రభుత్వం ప్రతి ఏటా మొక్కలు నాటుతోందని, కేవలం ప్రచార ఆర్భాటం కోసం కాకుండా నాటిన ప్రతి మొక్క వచ్చే ఏడాది ఇదే సమయానికి ఈమొక్కలు ఎదిగేలా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రతి నాయకుడు, తమ ఇళ్ల వద్ద మొక్కలు నాటి ఆ మొక్క సెల్ఫీ తీసి తనకు పంపించాలని సూచించారు. అంతే కాకుండా ఆ మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఏఒక్కరూ ప్రకృతి సంపదను నాశనం చేయొద్దని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ గళ్ళా రామచంద్రరావు (రాము), తహసిల్దార్ వై సరస్వతి, ఎంపీడీవో పద్మజ్యోతి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఎస్ వి ఎస్ అప్పలరాజు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంగరౌతు రామకృష్ణ (రాము), సీనియర్ నాయకులు అడపా భరత్ బాబు, గాజింగం సత్తిబాబు, దాసరి రమేష్, దాసరి తమ్మన్న దొర, స్కూల్ పేరెంట్స్ కమిటీ వైస్ చైర్మన్ రాజీవ్, రామరాజుపేట సర్పంచ్ అడపా వెంకట్రావు, ఇడుదల అర్జునరావు, సత్యం రాజా, పిల్లా చంటిబాబు, మండిగ గంగాధర్, మండల విద్యాశాఖ అధికారి బి.గౌరమ్మ, ఏపీవో అప్పలరాజు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రవి, గురుకుల పాఠశాల విద్యా కమిటీ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

## గుడ్లవల్లేరు ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

రహస్య కెమెరాలతో విద్యార్థినుల జీవితాలతో ఆటలా?

బాధ్యులపై చర్యలకు జక్కంపూడి రాజా డిమాండ్



**కోరుకొండ/రాజానగరం, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ వాష్ రూమ్‌లో రహస్య కెమెరా ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయి విచారణ జరపాలని వైస్సార్ సిపి రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు, రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కొన్ని రోజుల క్రితమే గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీ వాష్ రూముల్లో కెమెరాలు పెట్టినట్టు విద్యార్థినులు గుర్తించి ఫిర్యాదు చేసినా కాలేజీ యాజమాన్యం సకాలంలో స్పందించ కపోవడం పట్ల అనేక అనుమానాలకు తావిస్తోందన్నారు. ఈఘటనపై పోలీసులు వెంటనే స్పందించకపోవడాన్ని ప్రభుత్వ ఘోర వైఫల్యంగా ఆయన ఆరోపించారు. ఈసంఘటన విషయంలో మా మీద రివర్స్ కేసులు ఎందుకు పెడతారు? మేమేం చేశాం, న్యాయం కోరడమే నేరమా?’ అని విద్యార్థి సంఘాల నేతలు ఆవేదన చెందడం చూస్తుంటే అసలు ఈప్రభుత్వ ధోరణి ఏమిటో అర్థం కావడం లేదని ఆయన వాపోయారు. తక్షణమే ఈ ఘటనపై విచారణ జరిపించి, విద్యార్థుల మాన, ప్రాణాలను కాపాడాలని, ఈఘటనకి బాధ్యులు అయిన వారిపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటివి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని జక్కంపూడి రాజా డిమాండ్ చేసారు.

## వాతావరణ కాలుష్య ముప్పునకు వృక్షాలే విరుగుడు

**కె.కోటపాడు, ఆగస్ట్ 30 (ఆంధ్రపత్రిక):**పెరుగుతున్న వాతావరణ కాలుష్యం ముప్పునకు విరుగుడు వృక్షాలేనని అలాంటి వృక్షాల కోసం మనం మొక్కలను విరివిగా నాటి పెంచాలని మండల విద్యా శాఖ అధికారి-1 కూనిరెడ్డి సత్యనారాయణ అన్నారు. వనమహోత్సవం,వనం మనం కార్యక్రమంలో ఇక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ నాటిన మొక్కలు పెరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక మాజీ సర్పంచ్, తెలుగుదేశం పార్టీ నాయకులు డోకల లక్ష్మీ నరసింహమూర్తి మాట్లాడుతూ కాలుష్య కారక వస్తువుల వినియోగాన్ని మనం తగ్గించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఎస్.వి.పద్మావతి, ఉపాధ్యాయులు బోకం ఎర్రునాయుడు, స్థానికులు రాజు, సంతోష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## నేత్రదానంపై అవగాహన కల్పించాలి

- కలెక్టర్ షాన్ మోహన్



**కాకినాడ, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సంధర్భంగా జిల్లా అంధత్వ నివారణా సంస్థ, బాదం బాలకృష్ణ ‘ఐ’ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రచురించిన నేత్రదాన అవగాహనా బోర్డులు, పోస్టర్లు, ప్రతిజ్ఞా పత్రాలను కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని వేల మంది కార్నియల్ అంధులు కంటిచూపు లేక చీకటిలోనే ఉండిపోతున్నారని వారందరికీ వెలుగులు ప్రసాదించాలంటే మరణానంతరం ప్రతి ఒక్కరూ నేత్రదానం చేసి, తద్వారా మన జిల్లాను అంధత్వ రహిత జిల్లాగా మార్పు చేసేందుకు ఈ విషయంపై అవగాహన కలిగించుకొనేందుకు అవగాహన బోర్డులు పత్రాలు ఎంతగానో ఉపకరిస్తున్నాయని అన్నారు. ‘ఐ’ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ దామెర విజయలక్ష్మి మాట్లాడుతూ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ఆగష్టు 25 నుండి సెప్టెంబరు 8 వరకు విద్యాలయాలను, పలు ముఖ్య ప్రదేశాలలో నేత్రదాన అవగాహన శిబిరాలు ద్వారా లఘు చిత్రాలు ప్రదర్శించి నేత్రదాన అవగాహన పత్రాలు అందజేస్తామని, తద్వారా ప్రజలంతా అపోహలు వీడి నేత్రదానానికి ముందుకు రావాలనన్నారు. ఇప్పటి వరకు ఈ ‘ఐ’ బ్యాంక్ ద్వారా 7076 కార్నియాలు సేకరించి ఉపయోగించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పివి ప్రసాద్, ‘ఐ’ బ్యాంక్ సెక్రటరీ డాక్టర్ బాదం బాలకృష్ణ, కోశాధికారి దాసరి సాయికృష్ణ, ట్రస్టీ పైడా సోమేశ్వరరావు, ‘ఐ’ బ్యాంక్ సిబ్బంది నానాజీ,రవి,నాని,రామ్ కుమార్, వీరేంద్ర, జిల్లా అంధత్వ నివారణా సంస్థ సిబ్బంది చంద్రశేఖర్, యోగేశ్వరి, వనజ తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగరంలో నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలి



**దుంబ్రిగుడ,ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**కోర్రాయి పంచాయితీ పరిధి గల శాంతి నగరం గ్రామంలో ప్రభుత్వం తక్షణమే నూతన పాఠశాల భవనం మంజూరు చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.సూర్యనారాయణ విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో ఒకటవ తరగతి రెండవ తరగతి విద్య అభ్యసించే విద్యార్థిని విద్యార్థులు ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న కిలోగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నడుచుకుంటూ వెళ్లి విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని అన్నారు. ప్రధానంగా ఒరిస్సా అంతరాష్ట్ర రోడ్డు రహదారి వెంబడి విద్యార్థిని విద్యార్థులు నిత్యం బుడిబుడి నడకలతో రాకపోకలు సాగిస్తున్నారని పేర్కొన్నారు. వాహనాలు రద్దీగా తిరిగే ఈ రోడ్డులో ఏ క్షణం ఏం జరుగుతుందోనని పిల్లల తల్లితండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వాపోయారు. తక్షణమే కూటమి ప్రభుత్వం స్పందించి గ్రామంలో పాఠశాల భవనంతో పాటు ఉపాధ్యాయుని కూడా నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. సదానందం, కే. రాము, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముత్యాలపల్లిలో ఘనంగా చండీ హోమం



**మొగల్తూరు, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో చండీ హెూమం నిర్వాహకులు బ్రహ్మశ్రీ కాళ్ళకూరి అచ్యుత రామారావు శర్మ శ్రావణ మాసం శుక్రవారం చండీ హెూమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి దెందుకూరి రామకృష్ణంరాజు-నాగలక్ష్మి, మరియు పెదసింగు దుర్గారావు-దుర్గా దంపతులు చండీ హెూమం లో కూర్చుని ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు.

## బండి ముత్యాలమ్మ ఆలయంలో ఘనంగా సామూహిక వ్రత కుంకుమ పూజలు

**మొగల్తూరు, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో శ్రీ శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో శ్రావణ శుక్రవారం సామూహిక వ్రత పూజలు కుంకుమపూజలు 207 మంది మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వరలక్ష్మి దేవి చిత్రపటం ఏర్పరిచి మహిళలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమం జరిపారు. దేవదయ ధర్మదాయ శాఖ ఈవో రామకృష్ణంరాజు ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముత్యాలపల్లి మోడీ గ్రామానికి చెందిన అమ్మవారి భక్తులు తోట మణిబాబు, సాధనాల రామకృష్ణ (రాము), సాధనాల రాధాకృష్ణ,వెంప సురేష్ రాజుల ఆర్థిక సహకారంతో భక్తులకు భోజన సౌకర్యం ఏర్పరిచారు. కృష్ణాజిల్లా కోరుకల్లు గ్రామానికి చెందిన కోరుకల్లు శ్రీను-అరుణ కుమారి వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి 80 కేజీలు కుంకుమ 75 కేజీలు పసుపు రెండు ఎడ్ల బండిపై డబ్బులు వాయిద్యంతో కాలినడకతో ఊరేగిస్తూ అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు రాధాకృష్ణతో ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం శుక్రవారం కావడంతో అమ్మవారి ఆలయ ప్రాంగణమంతా వేలాదిమంది భక్తులతో కిటికీటలాడుతూ కనిపించింది.



## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత:ఎంపీడీఓ



**కె.కోటపాడు, ఆగస్ట్ 30 (ఆంధ్రపత్రిక):**మనవాళికి మేలుచేసే పర్యావరణం పరిరక్షణ మనందరి బాధ్యత అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్. అప్పలరాజు అన్నారు. మిషన్ హరిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా వనం మనం నినాదంతో శుక్రవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం, సచివాలయం తదితర ప్రభుత్వ కార్యాలయాల వద్ద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీఓ ప్రకృతి విపత్తులనుంచి గుణపాఠాలను స్వచ్ఛమైన వాతావరణం కోసం పచ్చనైన మొక్కలను నాటి పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, మండల పరిషత్ కార్యాలయం, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## అన్న సమారాధనతో ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు



**మొగల్తూరు ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):** పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామం పెద్ద పల్లవ పాలెంలో శ్రీ కృష్ణాష్టమి మహెూత్సవములు (17వ వార్షికోత్సవం) ఘనంగా శుక్రవారంతో ముగిసాయి. శ్రీ కృష్ణాష్టమి వేడుకలలో శ్రీకృష్ణ యువజన సంఘం మరియు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉట్టి కొట్టు కార్యక్రమంలో మొదటి బహుమతి గెలిచిన మోకా గౌతం మనోబి రామ్‌కు ఆరు 6 తులాల వెండి బహుమతిగా కమిటీ సభ్యులు అందజేసి అభినందించారు. శుక్రవారం కృష్ణాష్టమి వేడుకలు ముగింపు సందర్భముగా భారీ అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. సుమారుగా 2 వేల మంది భక్తులు పాల్గొని ప్రసాదమును స్వీకరించారు. శ్రీకృష్ణ యువజన సంఘం కమిటీ సభ్యులు పట్టా దొరబాబు, తిరుమనీ వెంకటేశ్వర్లు, మోకా పవన్ కుమార్, వాటాల కనకరాజు, వాటాల పెద్ద చిట్టిబాబు, తిరుమనీ ఏసుబాబులు భక్తులకు అసౌకర్యం కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నతంగా ఎదగాలి

**కె.కోటపాడు,ఆగస్ట్ 30 (ఆంధ్రపత్రిక):** క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ముత్తూట్ మినీ ఫైనాన్సియర్స్ ఏపీ స్టేట్ హెడ్ కె.కన్నబాబు అన్నారు. ఇక్కడి జిల్లా పరిషత్ పాఠశాలలోప్రధాన ఉపాధ్యాయురాలు ఎస్.వి.పద్మావతి ఆధ్వర్యంలో ఇక్కడి ముత్తూట్ మిని బ్రాంచ్ వారు 3 నుండి 5 తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు నోట్ పుస్తకాలు, బ్యాగులు, గొడుగులు మండల విద్యాశాఖ అధికారి-1 కూనిరెడ్డి సత్యనారాయణ, గ్రామ మాజీ సర్పంచ్ డోకల లక్ష్మీనరసింహమూర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ విద్యార్థులు చదువులో ప్రతిభ కనబర్చాలన్నారు. ఎంఈఓ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి పాఠశాలలో మరిన్ని సౌకర్యాల కల్పనకు కృషి చేయాలని కోరారు. అలాగే ఈ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థిని ఎస్.కె. ఫాతిమాను ముత్తూట్ మినీ ఫైనాన్షియర్ సంస్థ వారి ఆర్థిక సహాయంతో ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించాలని ఉపాధ్యాయులు కోరారు. స్పందించిన ముత్తూట్ బ్రాంచ్ స్టేట్ హెడ్ కన్నబాబు మా బ్రాంచ్ ప్రధాన కార్యాలయం అధికారులతో మాట్లాడి తప్ప కుండా సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముత్తూట్ మినీ ఫైనాన్సియర్స్ ఏరియా మేనేజర్ వి.కృష్ణారావు, రీజనల్ మేనేజర్ పి.సత్యం, మార్కెటింగ్ మేనేజర్ సిహెచ్. లోకవంశీ, బ్రాంచి మేనేజర్ బి.మంగపతి, ఉపాధ్యా యులు మండల మురళీ కృష్ణ, బోకం ఎర్రునాయుడు, మల్లాది కామేశ్వరరావు, సుజాత, స్థానికులు సంతోష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## నరసాపురంలో ఘనంగా సుబ్బారాయుడు తనయుడు పుట్టినరోజు వేడుకలు



**మొగల్తూరు, ఆగస్టు 30(ఆంధ్రపత్రిక):**పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు తనయుడు నరసాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ కొత్తపల్లి భుజంగ రాయుడు (నాని) పుట్టినరోజు వేడుకలు సందర్భంగా శుక్రవారం నరసాపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును నాని కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. కొత్తపల్లి నానికి మొగల్తూరు గ్రామానికి చెందిన అభిమానులు డాక్టర్ మెండే రాజేష్ కుమార్, లక్కు బాలాజీ, దేశంశెట్టి శ్రీనివాస్, కొత్తపల్లి బాబి, మైల బత్తుల రాంబాబు, పులపర్తి నాయుడు, కడలి జగన్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.




## విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ నుంచివరద నీటిని విడుదల చేసిన ఇరిగేషన్ అధికారులు..

ఆంధ్రపత్రిక ఫోటోలు: సిహెచ్.విజయభాస్కర్

- హిడెన్ కెమెరాలు ఉన్నాయనే అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ ఎస్పీ హుటాహుటిన ఇంజనీరింగ్ కళాశాల సందర్శన.
- విద్యార్థినుల ఆందోళనపై వాస్తవ పరిస్థితులు క్షుణ్ణంగా విచారణ.
- కొల్లు రవీంద్ర హామీ మేరకు ఎట్టకేలకు ఆందోళన విరమణ.

# హిడెన్ కెమెరా..





డా:పొంగూరు నారాయణ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిగా పదవీ భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనను కలిసి అభినందలు తెలియచేసిన డా: జి.విశ్వనాథన్ (ఫౌండర్ ఛాన్సలర్–విఐటి), శంకర్ విశ్వనాథన్ (వైస్ ప్రెసిడెంట్–విఐటి). ఈ సందర్భంగా రాష్ట్రంలో నాణ్యమైన ఉన్నత విద్యను అందించేందుకు విఐటి తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో డా:ఎస్.వి.కోటా రెడ్డి (వైస్ ఛాన్సలర్), డా:జగదీష్ చంద్ర ముదిగంటి (రిజిస్ట్రార్) కూడా పాల్గొన్నారు.



**గుడ్లవల్లేరు, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**శుక్రవారం కృష్ణాజిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. విద్యార్థినుల హాస్టల్‌లో రహస్య కెమెరాలు దాగి ఉన్నాయని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినిలు ఆందోళన చేపట్టారు. దోషుల్ని వెంటనే కఠినంగా శిక్షించాలని హిడెన్ కెమెరాలు కనిపెట్టాలని విద్యార్థినులు ఆందోళన బాటపట్టారు. పరిస్థితి తీవ్ర ఉద్రిక్తక రంగా మారిన నేపథ్యంలో రాష్ట్ర గనులు భూగర్భ ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావులు ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్లి వెంటనే విచారణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రి రవీంద్ర, జిల్లా కలెక్టర్, ఎస్పీలు కళాశాలకు వెళ్లి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి రవీంద్ర మాట్లాడుతూ గుడ్లవల్లేరు శేషాద్రి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన సంఘటనపై జిల్లా కలెక్టర్, ఎస్పీలు ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఇందులో అందరూ మహిళా పోలీస్ అధికారులు మాత్రమే ఉన్నారన్నారు. గుడివాడ క్రైమ్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈ.రమణమ్మను ప్రత్యేక అధికారినిగా నియమించడం జరిగిందన్నారు. ఆమెతోపాటు సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఐటీ కోర్ ఎస్ఐ మాధురి, నలుగురు కమ్యూనికేషన్ పోలీస్ సిబ్బందిని, ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారన్నారు. ఈ విచారణ శాస్త్రీయ బద్దంగా, పారదర్శకంగా జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ విషయాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తు న్నారని బాధ్యులైన వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టేది లేదని రవీంద్ర స్పష్టం చేశారు.కళాశాల విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి సంరక్షణ కల్పిస్తామని దానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని అన్నారు. ఈ సంఘటనలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వసతి గృహం వార్డెన్ పై,కళాశాల యాజమాన్యంపై, తప్పుని సరిగా లోతుగా అధ్యయనం చేసి క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని మంత్రి రవీంద్ర స్పష్టం చేశారు.

ఆడబిడ్డలపై అకృత్యాలకు పాల్పడే ఎవరినైనా సరే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని మరల ఇటు వంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా, దోషులు భయపడే విధంగా చట్టపరంగా తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి రవీంద్ర ఈ సందర్భంగా విద్యార్థులకు హామీ ఇచ్చారు. మంత్రి రవీంద్ర, కలెక్టర్ బాలాజీ, ఎస్పీ గంగాధర్ రావుల హామీ మేరకు, విద్యార్థులు చేపట్టిన ఆందోళనను విరమించడం జరిగింది. విచారణ పూర్తి అయ్యేవరకు హాస్టల్లో విద్యార్థినులకు రక్షణగా మహిళా పోలీస్ టీమ్ ను నియమించడం జరిగిందన్నారు. మంత్రి రవీంద్రతో బాటు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపీ కొనకళ్ళ నారాయణరావులు, గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాలలోని బాలికల వసతి గృహాల వద్ద జరుగుతున్న వాస్తవ పరిస్థితులను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.

## లక్ష కుంకుమార్చన



**తిరుమల,ఆగస్టు 31 (ఆంధ్రపత్రిక):**తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శ్రావణమాసంలో చివరి శుక్రవారం శ్రీ కామాక్షి అమ్మవారికి శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయంలోని మండపంలో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు, శ్రీ సరస్వతి అమ్మవారు, శ్రీ కామాక్షి అమ్మవార్లను కొలువుదీర్చి కుంకుమార్చన నిర్వహించారు. ముందుగా కలశస్థాపన, గణపతి పూజ, పుణ్యాహవచనం, కలశారాధన చేశారు. ఈ సందర్భంగా కుంకుమతో అమ్మవారికి అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, ఇతర అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో విలువలు ముఖ్యం

### వైసీపీ ఎంపి అయోధ్య



**అమరావతి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**పదిమంది రాజ్యసభ సభ్యులు బయటకి వెళ్లిపోతున్నారనే ప్రచారం అవాస్తవమని వైసీపీ ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డి తెలిపారు. ఒకరిద్దరు బయటకి వెళ్లినా మాకు నష్టం లేదన్నారు. మిగిలిన వాళ్లం పార్టీ కోసం, ప్రజల కోసం కష్టపడి పని చేస్తామన్నారు. మా గురించి మేము ఇలా చెప్పుకోవాల్సి రావడం దురదృష్టకరమన్నారు. పదవి అంటే బాధ్యత, త్యాగంతో కూడుకున్నదని ఎంపీ తెలిపారు. రాజకీయాన్ని, పదవులను స్వార్థం కోసం వాడుకుంటే నష్టపోతారని వెల్లడించారు.

## ఏడుగురు ఎంఎస్పీలకు నాన్ కేడర్ ఎస్పీలుగా ప్రమోషన్లు

**అమరావతి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**ఏపీలో పలువురికి నాన్ కేడర్ ఎస్పీలుగా పదోన్నతులు రాగా.. వారికి పోస్టింగులు కూడా కేటాయించారు. ఏఎస్పీలుగా ఉన్న ఏడుగురికి నాన్ కేడర్ ఎస్పీలుగా ప్రమోషన్లు లభించాయి. ఎం.కృష్ణమూర్తి నాయుడు, శోభా మంజరి, బి.ప్రసాదరావు, వర్మ, సోమశేఖర్ రావు, కేవీఆర్కే ప్రసాద్, రాజశేఖర్ రావుకు పదోన్నతులు లభించాయి. ఎన్టీఆర్ జిల్లా కమిషనరేట్ ట్రాఫిక్ డీసీపీగా ఎం.కృష్ణమూర్తి నాయుడికి పదోన్నతి లభించింది. ఆర్టీసీ ఎస్పీగా శోభా మంజరి, విజిలెన్స్ ఎస్పీగా ప్రసాద రావు, మెరైన్ ఎస్పీగా వర్మ, కాకినాడ మూడో బెటాలియన్ కమాండెంట్‌గా సోమశేఖర్ రావు, ఏపీ ట్రాన్స్‌కో విశాఖ ఎస్పీగా కేవీఆర్కే ప్రసాద్, ఏసీబీ ఎస్పీగా,రాజశేఖర్‌రావు, సీఐడీ ఎస్పీగా చక్రవర్తి పదోన్నతులు పొందారు.



వనమహోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు..





## గుడ్లవల్లేరు ఘటనపై సిఎం సీరియస్

### తక్షణ విచారణకు అధికారులకు ఆదేశాలు

**అమరావతి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని ఇంజినీరింగ్ కళాశాలలో సీక్రెట్ కెమెరాలు ఉన్నాయనే ఆరోపణల అంశంపై సీఎం చంద్రబాబు విచారణకు ఆదేశించారు. హాస్టల్‌లో రహస్య కెమెరాలు ఉన్నాయనే విద్యార్థినుల ఆందోళనపై విచారణ జరపాలని ఆదేశించారు. ఈ మేరకు తెదేపా తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేసింది. కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులోని ఇంజినీరింగ్ కళాశాలలో సీక్రెట్ కెమెరాల కలకలం రేగింది. దీనిపై స్పందిస్తూ ఎప్పటికప్పుడు ప్రతి మూడు గంటలకు రిపోర్ట్ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.విద్యార్థులు అధైర్యపడొద్దని అన్నారు. తల్లీదండ్రులు ఎటువంటి కంగారు పడొద్దని అన్నారు. తక్షణమే విచారణ జరిపి నిందుతులపై కఠిన చర్యలు తీసుకుంటామన సీఎం చంద్రబాబు అన్నారు.

## సీఎం చంద్రబాబు నవ్యాంధ్ర నిర్మాత

### మంత్రి టిజి భరత్ ప్రశంసలు



**అమరావతి, ఆగస్టు 30 (ఆంధ్రపత్రిక):**పోరాట యోధుడు, నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు అని మంత్రి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం కోసం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. చంద్రబాబు మొదటిసారి సీఎంగా ప్రమాణం స్వీకారం చేసి 30 ఏళ్లు అవుతోందని తెలిపారు. చంద్రబాబు ఐడియాలజీతో ఆయనను సీఈఓ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పిలిచేవాళ్లన్నారు. చంద్రబాబు విధానాలను అనేక రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని తెలిపారు. కొత్త విధానాలను అమలు కావాలంటే బాబు నిర్ణయంతోనే అవుతుందన్నారు. చంద్రబాబు నేటి తరానికి దార్శనీయులని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

## శ్రీవారి సేవ సదన్‌ను తనిఖీ చేసిన టీటీడీ ఇఓ, అదనపు ఇఓ



**తిరుమల,ఆగస్టు 31 (ఆంధ్రపత్రిక):**తిరుమలలోని శ్రీవారి సేవాసదన్ 1, 2 భవనాలను శుక్రవారం సాయంత్రం టీటీడీ ఇఓ జె.శ్యామలరావు, అదనపు ఇఓ సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇఓ, అదనపు ఇఓ రెండు భవనాలను క్షుణ్ణంగా పరిశీలించి, తిరుమలలో వివిధ విభాగాల్లో సేవలందిస్తున్న శ్రీవారి సేవకుల నమోదు, లాకర్లు, స్కార్ఫ్‌లు, బెడ్‌లు మరియు డ్యూటీల కేటాయింపు, ఆలయ విధులకు సంబంధించిన ఎలక్ట్రానిక్ డిప్ సిస్టమ్, సత్సంగం, ధ్యానం మరియు భజన కార్యక్రమాలను పరిశీలించారు. అనంతరం శ్రీవారి సేవాసదన్–2 లోని జీడిపప్పు వలుచు హాల్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. తరువాత సేవా సదన్ లలో పరిశుభ్రత, శ్రీవారి సేవకుల వసతి, అన్నప్రసాదం, దర్శనం తదితర సౌకర్యాలను ఇఓ, అదనపు ఇఓ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం శ్రీవారి సేవకులతో టిటిడి అందిస్తున్న సౌకర్యాలపై వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. శ్రీవారి సేవకులు తమకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఎనలేని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఈ –2 సత్యనారాయణ, పిఆర్ఓ (ఎఫ్ఏసి) కుమారి నీలిమ, ఏవీఎస్ఓ సాయి గిరిధర్, శ్రీవారి సేవ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com